
భవిష్యత్ ప్రజాపాలన
మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం
bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in
తెలుగు దినపత్రిక
ASN NEWS
ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి  తెలంగాణ - రంగారెడ్డి  సంపుటి : 01  సంచిక : 31  సోమవారం , మార్చి 02 , 2026 ,  పేజీలు - 8 + 8  వెల : 1 /-



# ఇరాన్ సుప్రీం ఖమేనీ హత్య

## ●ఇరాన్‌లో ఖమేనీ మృతి.. లక్నోలో నిరసనలకు పిలుపునిచ్చిన ముస్లిం సంఘాలు

- ●అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం
- ●మొత్తం 201 మంది మృతి
- ●'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ట్రంప్
- ●ఫోటోలు విడుదల చేసిన వైట్‌హౌస్
- ●మధ్యప్రాచ్యంలో భయం..భయం
- ●దాడుల్ని ఖండించిన రష్యా, చైనా

**టెహ్రాన్, మార్చి 01:** ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. ఈ దాడులను, ఖమేనీ మృతిని నిరసిస్తూ నిరసనలకు పిలుపునిచ్చాయి ఇండియాలోని పలు ముస్లిం సంఘాలు. ఈ మేరకు అన్ని ముస్లిం సంఘాలు ఖమేనీ మృతికి సంతాపం తెలపాలని, మతపరమైన కార్యక్రమాలు నిర్వహిం చాలని లక్నోలోని మౌలానా జవ్వాద్ పిలుపునిచ్చాడు. మరోవైపు ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డ్ (ఏఐఎంపీఎల్‌బీ) జనరల్ సెక్రెటరీ మౌలానా యాసూబ్ అబ్బాస్ కూడా దీనిపై స్పందించాడు. ఆదివారం సాయంత్రం లక్నోలోని చోటా ఇమాంబారా దగ్గర భారీ నిరసనలు, సంతాప సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించాడు. అంతేకాదు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని మిగతా2లో...




# సెమీస్‌కు భారత్

## ●విండీస్‌పై 5 వికెట్లతో ఘన విజయం ●ఛేదనలో దంచికొట్టిన సంజు శాంసన్ ●వెస్టిండీస్195/4భారత్ 199/5

**న్యూఢిల్లీ, మార్చి 01:**ఉత్కంఠకు తెరపడింది. కరీబియన్లతో నాకౌట్ ఫైట్‌లో ఆతిథ్య భారత్ పైచేయి సాధించింది. ఈడెన్‌గార్డెన్స్‌లో విండీస్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమ్ ఇండియా టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఛేదనలో సంజు శాంసన్ (97 నాటౌట్) అర్ధ సెంచరీతో చెలరేగగా, తిలక్ వర్మ (27) రాణించాడు. టీ20 ప్రపంచకప్ తొలి సెమీస్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా తలపడనుండగా.. రెండో సెమీస్‌లో భారత్‌తో ఇంగ్లాండ్ ఢీకొట్టనుంది.కోల్‌కతా , కోల్‌కతా ఉత్కంఠరేపిన సూపర్8 పోరులో వెస్టిండీస్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓపెనర్ సంజు శాంసన్ (97 నాటౌట్, 50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ ఇన్నింగ్స్‌తో చెలరేగటంతో 196 పరుగుల లక్ష్యాన్ని భారత్ మరో 4 బంతులు ఉండగానే ఛేదించింది. తిలక్ వర్మ (27, 15 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (18), హార్దిక్ పాండ్య (17) విలువైన ఇన్నింగ్స్‌లు మిగతా2లో...

# వికాస్ సహా 15మంది మావోయిస్టుల లొంగుబాటు

## - ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దులో కీలకంగా వ్యవహరిస్తున్న నేతలు సరెండర్


2లో

# తెలుగు వారందరూ అప్రమత్తంగా ఉండాలి

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 01:** ఇరాన్‌తోపాటు గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు మిగతా2లో...

# మూసీ సుందరీకరణ చేయండి

## ●ఇండ్లను ధ్వంసం చేయొద్దు ●ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వమే అనుమతిచ్చింది : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ●గంధంగూడ నుంచి మధుపార్క్ వరకు మూసీ బాధితులకు అండగా పాదయాత్ర



**హైదరాబాద్, మార్చి 01:**మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను ధ్వంసం చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ సర్కిల్‌లోని హైదర్షాకోట్ గంధం గూడ, కేకే నగర్-2, విగేశ్వర్ నగర్ కాలనీ నుంచి మధు పార్క్ వరకు మిగతా2లో...



# నాగ్‌పూర్‌లో భారీ పేలుడు

## ●18 మంది మృతి ●డెటోనేటర్‌కు వైర్‌ను కలుపుతున్న సమయంలో ఘటన ●కార్మికులను చుట్టుముట్టిన మంటలు

**నాగ్‌పూర్ మార్చి 01:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లాలో ఆదివారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. కటోల్ ప్రాంతంలోని ఒక పేలుడు పదార్థాల తయారీ కర్మాగారంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాద సమయంలో విధుల్లో ఉన్న సుమారు 18 మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ భవనం కొంతమేర కుప్పకూలడంతో మరికొందరు మిగతా2లో...



# భారతదేశ డీఎన్ఎలోనే 'మధ్యవర్తిత్వం' ఉంది !

## - సిజెఐ జస్టిస్ సూర్యకాంత్

**విజయవాడ మార్చి 01:** న్యాయాన్ని అందించడంలో మధ్యవర్తిత్వం అనేది ఒక ముఖ్యమైన సాధనమని, దీన్ని కేవలం ప్రత్యామ్నాయంగా కాకుండా ప్రాధాన్యత కలిగిన పద్ధతిగా చూడాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. విజయవాడ పటమటలోని అంత్రా లక్స్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన స్టేట్ లెవెల్ సింపోసియం ఆన్ మీడియేషన్ డైలాగ్ యాస్ కార్నర్ స్టోన్ ఆఫ్ జస్టిస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యాన ఆదివారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ఒక ముఖ్యమైన ప్రత్యామ్నాయంగా తాను భావిస్తున్నానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి మిగతా2లో...

# 15వ తేదీలోపు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు

దళారుల 'దగా'పై ఉక్కుపాదం బాధితులకు 'సర్కారు' దన్ను

'అండగా నిలుస్తాం.. మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది' : వెలుగుమట్ల నిర్వాసితులకు మంత్రి పొంగులేటి హామీ


2లో

# ఖమేనీ హత్య.. ఖండించిన రష్యా అధ్యక్షుడు పుతిన్..



**హైదరాబాద్, మార్చి 01:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ హత్యను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఖండించారు. ఖమేనీ హత్య నిరంకుశ చర్యగా అభివర్ణించారు. ఈ మేరకు ఆదివారం పుతిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమేనీ హత్య నిరంకుశమైంది. నైతిక విలువలు, మిగతా2లో...

# సెమీస్‌కు భారత్

(మొదటి పేజీ తరువాయి)
నమోదు చేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. రోస్టన్ ఛేజ్ (40, 25 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), జేసన్ హోల్డర్ (37 నాటౌట్, 22 బంతుల్లో 2 ఫోర్లు,3 సిక్స్‌లు), రోవ్‌మాన్ పావెల్ (34 నాటౌట్, 19 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. ఛేదనలో చెలరేగిన సంజు శాంసన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.**చెలరేగిన శాంసన్** భారత్ లక్ష్యం 196 పరుగులు. భీకర ఫామ్‌లో ఉన్న భారత్‌కు పెద్ద కష్టం కాదు. కానీ అభిషేక్ శర్మ (10), ఇషాన్ కిషన్ (10) రెండేసి బౌండరీలు బాదినా వికెట్ నిలుపుకోలేదు. 41/2తో భారత్ కష్టాల్లో కూరుకోగాఁ సంజు శాంసన్‌తో కలిసి సూర్య కుమార్ యాదవ్ (18) విలువైన భాగస్వామ్యం నిర్మించాడు. పవర్‌ప్లే తర్వాత దూకుడుగా ఆడిన సూర్య, సంజు.. విండీస్ బౌలర్లపై ఆధిపత్యం చెలాయించారు. సూర్యకుమార్ యాదవ్ అవుటైనా.. తెలుగు తేజం తిలక్ వర్మ (27)తో కలిసి సంజు శాంసన్ అదరగొట్టాడు. ఈ ఇద్దరు నాల్గో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 26 బంతుల్లో సంజు శాంసన్ అర్థ సెంచరీ పూర్తి చేసుకోగా.. భారత్ మ్యాచ్‌పై పట్టు బిగించింది. పవర్‌ప్లేలో అకీల్ హుసేన్, మిడిల్ ఓవర్లలో షమర్ జోసెఫ్ వికెట్లు పడగొట్టి ఉత్కంఠ పెంచినా.. సంజు శాంసన్ ఓ ఎండ్‌లో బలంగా నిలబడ్డాడు. ఆఖర్లో హార్దిక్ పాండ్య (17) వికెట్ పడినా.. శివం దూబె (8 నాటౌట్)తో కలిసి సంజు శాంసన్ లాంఛనం ముగించాడు.**విండీస్ సమిష్టిగా** టాస్ నెగ్గిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పవర్ హిట్టర్లతో కూడిన విండీస్ బ్యాటింగ్ లైనప్ సమిష్టిగా రాణించింది. ఓపెనర్లు షాయ్ హోప్ (32), రోస్టన్ ఛేజ్ (40) తొలి వికెట్‌కు అదిరే ఆరంభం అందించారు. షిమ్రోన్ హెట్‌మయర్ (27), రూథర్‌ఫోర్డ్ (14) సిక్సర్లతో ఎదురుదాడి చేసినా.. ఎంతోసేపు వికెట్ నిలుపుకోలేదు. రోవ్‌మాన్ పావెల్ (34 నాటౌట్), జేసన్ హోల్డర్ (37 నాటౌట్) ఐదో వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో అందరూ మెరవటంతో విండీస్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా (2/36), వరుణ్ చక్రవర్తి (1/40), హార్దిక్ పాండ్య (1/40) వికెట్లు పడగొట్టారు.

# మూసీ సుందరీకరణ చేయండి

(మొదటి పేజీ తరువాయి)
మూసీ సుందరీకరణలో భాగంగా ఇండ్లను కోల్పోతున్న బాధితు లతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో బాధితులతో మాట్లా డుతూ వారి సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లా డుతూ మూసీ సుందరీకరణ ముఖ్యమే కానీ ఇండ్లను ధ్వంసం చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిం చారు. 20 ఏండ్ల క్రితం నిర్మించుకున్న ఇండ్లను కూల్చి వేయడం తగదన్నారు. ఇండ్ల నిర్మాణాలకు అనుమ తులు ప్రభుత్వమే ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు, నీటి బిల్లు లు చెల్లిస్తు న్నారని తెలిపారు. నిర్మించుకున్న ఇండ్లపైన ఈఐఎంలు, అప్పులు ఉన్నాయ న్నారు. అభివృద్ధి చేయాలే గానీ విధ్వంసం చేయొద్దని తెలిపారు. సుందరీకరణ పేరుతో వేలకోట్ల రూ.లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రూ.16వేల కోట్లతో సుందరీకరణ చేయొచ్చని డీపీఆర్ ప్రజెంటేషన్ చేశామ న్నారు. రేవంత్‌రెడ్డి దగ్గర ఇలాంటి డీపీఆర్ లేదా అని ప్రశ్నించారు. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామ న్నారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్, బీఆర్ఎస్ నియోజవర్గ ఇన్‌చార్జి పి.కార్తీక్‌రెడ్డి, బండ్ల గూడ, నార్సింగి అధ్యక్షులు నాగరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు ప్రేమ్‌గౌడ్, మందా రవీందర్‌రెడ్డి, ముక్తార్ పాషా, విష్ణు వర్ధన్, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. **మా ఇండ్లను కూల్చొద్దని సీఎంకు చెప్పండి : చిన్నారి** మూసీ సుందరీకరణ పేరుతో మా ఇండ్లను కూల్చొద్దని, సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పాలని, కావాలంటే నా కిడ్డీ బ్యాంకు, బొమ్మ తీసుకో వాలని ఓ చిన్నారి ఏడ్చుకుంటూ ఇండ్ల బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన కేటీఆర్‌ను కోరాడు.

# నాగ్‌పూర్‌లో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)
శిథిలాల కింద చిక్కుకున్నట్టు తెలుస్తోంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో కర్మాగారంలో రసాయనాల మిక్సింగ్ ప్రక్రియ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా మంటలు చెలరేగి భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌లోని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్య వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మృతదేహాలు గుర్తుపట్ట లేనంతగా కాలిపోవడంతో మృతుల గుర్తింపు ప్రక్రియ క్లిష్టంగా మారింది. ఈ ఘోర ప్రమాదంపై మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుం బాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం ప్రకటిం చడంతోపాటు, ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. భద్రతా ప్రమాణాల ఉల్లంఘన వల్లే ఈ ప్రమాదం జరిగిందా లేదా ఇతర సాంకేతిక లోపాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కర్మాగార యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభు త్వం హామీ ఇచ్చింది. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# భారతదేశ డిఎన్ఎలోనే 'మధ్యవర్తిత్వం' ఉంది !

(మొదటి పేజీ తరువాయి)
మధ్యవర్తిత్వాన్ని పురాతన కాలం నుంచీ మన దేశంలో వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం అనేది భారతదేశ డిఎన్ఎలోనే ఉందని, వేల ఏళ్ల నాటి చరిత్ర దీనికి ఉందని వివరించారు. శ్రీకృష్ణుడు పాండవులకు, కౌరవులకు మధ్య శాంతి కోసం చేసిన ప్రయత్నాన్ని మొదటి అధికారిక మధ్యవర్తిత్వంగా ఉదహరించారు. మధ్యవర్తిత్వాన్ని కోర్టులు కచ్చితంగా అందరికీ తెలిసేలా చేయాలని, 2023లో వచ్చిన మధ్యవర్తిత్వ చట్టం వల్ల దీనికి ఒక చట్టబద్ధత లభించిందని, దీనిద్వారా జరిగే పరిష్కారాలు కోర్టు డిక్రీతో సమానంగా అమలు చేయబడతాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో మీడియేషన్ విషయంలో ఏపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్యమంత్రితో చేసిన మీడియేషన్ విజయవంతమైందన్నారు. ఏపి ప్రభుత్వం రైతులతో జరిపిన చర్చలు ఫలితమే అమరావతి అని పేర్కొన్నారు. మీడియేషన్‌ను లీగల్, ప్రొఫెషనల్ కల్చర్‌లో భాగస్వామ్యం చేసుకోవాలని సూచించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జడ్జిగా ఉన్న సమయంలో అమెరికాలో సెటిల్ అయిన ఒక వ్యక్తి వారసత్వ ఆస్తి గురించి తనను ఓ న్యాయవాదిగా సంప్రదించారని తెలిపారు. ఎందుకు మీరు మీ సోదరునితో మాట్లాడకూడదని తాను చెప్పానని, ఆరు నెలల తర్వాత ఆయన కనిపించి నా ఫ్యామిలీనీ, నా సోదరుడిని నేను దూరం చేసుకోలేదని చెప్పారని వివరించారు. మీడియేషన్‌కు ఉన్న శక్తి అలాంటిదని అన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జితేంద్రకుమార్ మహేశ్వరి మాట్లాడుతూ మధ్యవర్తిత్వ చట్టం–2023 న్యాయవ్యవస్థపై భారాన్ని తగ్గిస్తుందన్నారు. న్యాయవ్యవస్థలో మధ్యవర్తిత్వం ఒక సంస్కరణగా మారి, తక్కువ ఖర్చుతో త్వరగా న్యాయం అందించే మార్గంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఏపి లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్ రారు మాట్లాడుతూ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా దాదాపు రెండు లక్షల కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పివిఎస్.నరసింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్‌విఎన్. భట్టి, జస్టిస్ జోరుమాల్యా బాగ్చీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.సాయి ప్రసాద్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జిల్లా జడ్జిలు, జ్యుడీషియల్ అధికారులు, న్యాయవాదులు, బెజవాడ బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 15వ తేదీలోపు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు

**ఖమ్మం, మార్చి 01:** 'అప్పులు చేసి నిర్మించుకున్న ఆశల గూడు కూలిపోయిందని ఆవేదన చెందకండి.. ఈ ప్రభుత్వం మీది. మీ కన్నీరు తుడిచే బాధ్యత నాది. అర్హులైన ప్రతీ పేదవాడికి ఈ నెల 15 లోపు ఇండ్ల స్థలాల పట్టాలతో పాటు రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం' అని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెలుగుమట్ల బాధితులకు భరోసానిచ్చారు. ఖమ్మం ఐడీఓసీలో ఆదివారం బాధితులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు.**డబ్బులు వసూలు చేయించి ఇస్తామని హామీ..** వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొన్నేండ్లుగా దళారుల ఉచ్చులో చిక్కి, నిరుపేదలు అనుభవిస్తున్న నరకయాతన మంత్రి ఎదుట వెలుగుచూసింది. తక్కువ ధరకే స్థలం వస్తుందని నమ్మి, రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లోనూ రూ. 30 వేల నుంచి రూ. 8 లక్షల వరకు అప్పులు చేసి దళారులకు చెల్లించామని మంత్రి ఎదుట బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తీరా ఇల్లు కట్టుకున్నాక అధికారులు వచ్చి కూల్చేయడంతో తామంతా దిక్కుతోచని స్థితిలో పడ్డామన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఒక్క పైసా కూడా ఎవరికీ లంచం ఇవ్వాల్సిన పనిలేదని, దళారుల నుంచి డబ్బును రికవరీ చేయిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.**చీకటి బతుకుల నుంచి వెలుగు కాలనీల వైపు..** గత 9 నెలలుగా కరెంటు, నీరు, ఇతర మౌలిక సదుపాయాలు లేక చీకట్లో మగ్గుతు న్నామని బాధితులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి.. కేవలం ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడమే కాకుండా, కొత్తగా నిర్మించే కాలనీల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రయినేజీతో పాటు అంగన్‌వాడీ, పాఠశాలలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. నియో జకవర్గాల వారీగా బాధితులను గుర్తించి, వారి ప్రాంతాల్లోనే పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేశారు.**శవాల మీద చిల్లర ఏరుకోవద్దు..** అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతిపక్ష నేతలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈ పేదలు గుర్తుకు రాలేదా అని నిలదీశారు. అధికారం పోగానే షెడ్ల కింద కూర్చొని డ్రామాలు ఆడుతున్నారని, రాజకీయాల కోసం పేదలను కవచంలా వాడుకోవడం మూర్ఖత్వమని దుయ్య బట్టారు. మీ పార్టీ ఏదైనా సరే.. నిజమైన పేదలైతే ప్రభుత్వం ఇల్లు ఇచ్చి తీరుతుందని, రాజకీయాలకు అతీతంగా పారదర్శకమైన సర్వే ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ప్రకటించారు. **అర్హులకే పట్టా.. మార్చి 15 'డెడ్ లైన్'** గతంలో లబ్ధిపొందిన వారిని ఏరివేసి, కేవలం నిరుపేదలకే న్యాయం జరిగేలా సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ నెల 15న తానే స్వయంగా వచ్చి అర్హులైన కుటుంబాలకు ఇండ్ల స్థలాల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల ఆర్డర్లు అందజేస్తానని భరోసా ఇచ్చారు. అధికారులే నేరుగా బాధితుల వద్దకు వస్తారని, మరోమారు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇరాన్ సుప్రీం ఖమేనీ హత్య

(మొదటి పేజీ తరువాయి)
నెతన్యాహు దిష్టిబొమ్మలు దహనం చేస్తామని కూడా ప్రకటించాడు. ఖమేనీ మృతికి నిరసనగా దేశంలోని షియా వర్గం ముస్లింలు మూడు రోజులు సంతాపం ప్రకటించాడు. ఈ సందర్భంగా అందరూ నల్ల రంగు బ్యాడ్జీలు, దుస్తులు ధరించాలని, ఇంటిపై నల్ల రంగు జెండాలు ఎగరేయాలని, ప్రత్యేక ప్రార్థనలు జరపాలని కూడా అబ్బాస్ పిలుపునిచ్చాడు. ఏఐఎంపీఎల్‌బీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, లక్నో షహర్ ఖాజీ మౌలానా ఖలిద్ రషీద్ మాట్లాడుతూ ఖమేనీని అంతమొందించడాన్ని ఖండించాడు.అంతర్జాతీయ సమాజం ఈ దాడిని ఖండించాలని కోరాడు. సున్నీ ముస్లింలు కూడా మసీదుల్లో ఖమేనీకి ప్రత్యేక ప్రార్థనలు జరపాలని సూచించాడు. మరోవైపు షియాకు చెందిన మౌలానా కల్బే జవ్వాద్ ఖమేనీ హత్యను ఖండించాడు. ఆయనను చంపడం శతాబ్దంలోనే అతిపెద్ద విషాద ఘటనగా అభివర్ణించారు. మరికొందరు ముస్లిం లీడర్లు కూడా ఖమేనీ హత్యను ఖండించారు. ఈ మేరకు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు.

# వికాస్ సహా 15మంది మావోయిస్టుల లొంగుబాటు

**రాయ్‌పూర్ మార్చి 01:** స్పెషల్ జోన్ కమిటీ స్థాయి సభ్యుడు వికాస్ సహా 15మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో తొమ్మిదిమంది మహిళలు కూడా ఉన్నారు. మహాసముంద్ జిల్లాలో భద్రతా సిబ్బంది ఎదుట వారంతా లొంగిపోయారని ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ ఆదివారం తెలిపారు. రాయ్ పూర్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ లొంగిపోయిన వారంతా బలంగిర్- బర్గఢ్- మహాసముంద్ విభాగానికి చెందిన వారని, ఈ విభాగం ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దుల్లో కీలకంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు వికాస్ మావోయిస్టు సంస్థ వెస్ట్ సబ్-జోనల్ విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వారి నుంచి ఎకె-47 రైఫిల్స్, రెండు సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్ఎస్), రెండు ఐఎన్ఎస్ఎస్ రైఫిల్స్, మూడు 303 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత రెండేళ్లలో 532మంది మావోయిస్టులు మరణించగా, 2,700మందికి పైగా లొంగిపోయారు. సుమారు రెండు వేలమందిని అరెస్ట్ చేశారు.

# తెలుగు వారందరూ అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)
ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుందని తెలిపారు.ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని పేర్కొన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఆయా దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్‌తోనూ సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని రేవంత్ ఆకాంక్షించారు.

# ఖమేనీ హత్య.. ఖండించిన రష్యా అధ్యక్షుడు పుతిన్..

(మొదటి పేజీ తరువాయి)
అంతర్జాతీయ చట్టాలు ఉల్లంఘించి హత్య చేశారు. ఖమేనీ కుటుంబానికి, ఆయన సన్నిహితులకు నా ప్రగాఢ సానుభూతి. రష్యా ఎప్పుడూ ఖమేనీని గుర్తుంచుకుంటుంది. ఆయన తన అద్భుతమైన పాలనతో ఇరుదేశాల మధ్య సంబంధాల పెంపునకు కృషి చేశారు" అంటూ పుతిన్ పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌కు పుతిన్ తన సంతాప సందేశాన్ని పంపించారు. ఖమేనీ హత్యను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## సమాచార లోపంతోనే శారదా పీఠం

# భూములపై గందరగోళం

- పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకుంటాం
- మతాన్ని అడ్డుపెట్టుకొని దుష్ప్రచారం తగదు
- పీఠానికి అండగా ఉంటాం : శారదాపీఠం భూముల్ని సందర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, మార్చి 01:** కోకాపేట్‌లోని శారదాపీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ఆదివారం కోకాపేటలోని శారదాపీఠాన్ని ఆయన సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని చెప్పారు. తప్పులు దొర్లితే ఎప్పటికప్పుడు సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామనీ, దానికోసం తమకేం భేషజాలు లేవని అన్నారు. దానిలో భాగంగానే శారదాపీఠం భూముల విషయంలో జరిగిన పొరపాటును వెంటనే సరిదిద్దుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకొని బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన కొందరు నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బాపు ఘాట్ అభివృద్ధి విషయంలో ప్రజాభీష్టం మేరకే ముందుకెళ్తామనీ, స్థానికులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

# రేపు యాదగిరిగుట్ట ఆలయం మూసివేత



**యాదగిరిగుట్ట, మార్చి 01:** ఈ నెల 3న సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయ ఈవో భవానీశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా ప్రధానాలయంతో పాటు ఉపాలయాలు, అనుబంధ దేవాలయాలలో ఉదయం 7 గంటలలోపు సుప్రభాత, నిజాభిషేకం, అర్చనలు ముగించి మూసివేస్తామని వెల్లడించారు. 4వ తేదీన ఉదయం 3 నుంచి 5.30 గంటల వరకు ప్రధానాలయంతో పాటు ఉపాలయాలను తెరిచి గ్రహణ దోష పరిహారార్థం సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం సుప్రభాతం, తిరువారాధన, బాలబోగం, ఆరగింపు, నిజాభిషేకం నిర్వహించి, ఉదయం 8.45 గంటలకు ఉభయ దర్శనాలను ప్రారంభిస్తామని చెప్పారు. చంద్రగ్రహణం సందర్భంగా స్వామివారి సన్నిధిలో రేపు జరిగే హోలికోత్సవాన్ని సోమవారం సాయంత్రం నిర్వహిస్తామని ప్రకటించారు.

# రాజకీయాల్లో భాష మారాలి.. వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు

**ఖమ్మం జిల్లా, మార్చి 1:** దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు జరగటం సంతోషకరమని భారత మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. 'అటల్‌జీకి అక్షర నిరాజనం' కవితా సంకలనం పుస్తకం ఆవిష్కరించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తనకు పితృసామానులైన వాజ్‌పేయికి నివాళులర్పించడం తన బాధ్యత అని తెలిపారు. (ఆదివారం) ఖమ్మం జిల్లాలో వెంకయ్య నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడారు. వాజ్‌పేయి నాయకత్వంలో అఖిల భారత జనతా పార్టీకి అధ్యక్షుడిగా పని చేసే మహాభాగ్యం తనకు దక్కిందని చెప్పుకొచ్చారు. ప్రజా హృదయ సామ్రాట్‌గా అటల్‌జీని పిలుచుకుంటారని వివరించారు.వాజ్‌పేయి జీవితాన్ని అధ్యయనం చేయాలి..వాజ్‌పేయి ఎందరో నాయకులను తయారు చేశారని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. నేటి యువత ఆయన జీవితాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. యువత వాజ్‌పేయి లాంటి నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు. వ్యక్తిగత విమర్శలు చేయడం, అభ్యంతరకరంగా మాట్లాడటం నేడు గొప్పతనంగా భావిస్తున్నారని.. అలా మాట్లాడటం గొప్పతనం కాదనే విషయాన్ని యువత తెలుసుకోవాలని మార్గనిర్దేశం



చేశారు. తాను పదవి విరమణ చేశానే కానీ పెదవి విరమణ చేయలేదని ఒక మిత్రుడికి చెప్పానని తెలిపారు. పత్రికల్లో, టీవీల్లో తాను పెద్దగా కనిపించడం లేదని ఆ మిత్రుడు అమెరికాలో అడిగారని ప్రస్తావించారు. పత్రికల్లో, టీవీల్లో అనుచితంగా మాట్లాడే వాళ్లని చూపిస్తున్నారని.. వ్యక్తిగత విమర్శలు చేసే వాళ్లని చూపిస్తున్నారని.. ఆ విధంగా మాట్లాడటం తనకు రాదని.. అలాంటి విమర్శలు తనకు చేతకాదని ఆ మిత్రుడికి చెప్పానని గుర్తుచేశారు. వాజ్‌పేయి వంటి మహానేత జీవితాలు ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఆదర్శవంతమైన రాజకీయ నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు.యువత రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు..నేటి రాజకీయ నాయకుల ప్రవర్తన, వాళ్ల మాటలు చూసి యువత రాజకీయాల్లోకి రావాలంటేనే ఆలోచిస్తున్నారని, ఉత్సాహంగా ముందుకు రాలేకపోతున్నారని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. విలువలతో కూడిన రాజకీయం ప్రమాణాలు సిద్ధాంతాలతో కూడిన రాజకీయం మళ్లీ రావాలని ఆకాంక్షించారు. నేడు సిద్ధాంతాలు లేవని.. అంతా రాద్ధాంతమేనని తెలిపారు. పదవుల కోసం పార్టీలు మారే రాజకీయాలు మంచిది కాదని హితవు పలికారు. పదవుల కోసం ఏ ఎండకు ఆ గొడుగు పట్టినట్లుగా నేతలు పార్టీలు మారుతున్నారని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. ఒకప్పుడు కశ్మీర్‌కి వెళ్లాలంటే అక్కడి ప్రభుత్వం అనుమతి తీసుకుని వెళ్లాలని, శ్యాం ప్రసాద్ ముఖర్జీ అందుకు ఒప్పుకోలేదని ప్రస్తావించారు. తన దేశంలోకి వెళ్లటానికి తనకు అనుమతి ఎందుకంటూ ఆయన కశ్మీర్‌లో ప్రవేశించారని గుర్తుచేశారు. అక్కడ శ్యాంప్రసాద్ ముఖర్జీని అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. అలాంటి రాజకీయ నేతలు మనందరికీ ఆదర్శం కావాలని సూచించారు. ఈ దేశం కోసం ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడిన ఎందరో మహనీయులు యువతకు ఆదర్శం కావాలని వెంకయ్య నాయుడు దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన.. పూర్తి షెడ్యూల్ ఇదే

**హైదరాబాద్, మార్చి 1:** తెలంగాణ కాంగ్రెస్‌లో నూతనోత్సాహం నింపేందుకు ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ (సోమవారం) రాష్ట్రానికి రానున్నారు. వికారాబాద్‌లో జరిగే డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఉదయం 9:20 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఉదయం 10:20 గంటలకు శంషాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా వికారాబాద్‌కు బయలుదేరుతారు. ఉదయం 10:30 గంటలకు వికారాబాద్ చేరుకుని, అక్కడి హరిత హోటల్‌లో జరిగే శిక్షణ తరగతులకు హాజరవుతారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు రోజంతా డీసీసీ అధ్యక్షులు, పార్టీ కీలక నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 5:00 గంటలకు తిరిగి శంషాబాద్ చేరుకుని, అక్కడి నుంచి ఢిల్లీకి ప్రయాణమవుతారు.కీలక చర్చలు..రాహుల్ గాంధీ పర్యటనలో కేవలం శిక్షణ తరగతులకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీ



యాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కొన్ని అంశాలపై కూడా దృష్టి సారించనున్నారు. తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై రాహుల్ గాంధీ ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సామాజిక సమీకరణాలు, పార్టీ విధేయత ప్రాతిపదికన పేర్లను ఖరారు చేసే ఛాన్స్ ఉంది.మాజీ మావోయిస్ట్ నేతలతో భేటీ..రాహుల్ గాంధీ పర్యటనలో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. మావోయిస్ట్ మాజీ అగ్రనేతలను కలవనున్నారు. ప్రజా సమస్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై వారితో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. వికారాబాద్‌లో భారీ ఏర్పాట్లు..రాహుల్ గాంధీ పర్యటన దృష్ట్యా వికారాబాద్ హరిత హోటల్ పరిసరాల్లో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. పార్టీ నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. డీసీసీ అధ్యక్షులకు పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై రాహుల్ గాంధీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని సమాచారం. రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌లో కొత్త ఉత్సాహం రానుంది. ముఖ్యంగా రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది.

# నెలలుగా రేషన్ తీసుకోవట్లేదా మీ కార్డు కట్ అవుతుంది! లెక్కలు తీస్తున్న అధికారులు

**హైదరాబాద్, మార్చి 1:** ప్రతి నెలా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే సన్న బియ్యాన్ని కొందరు లబ్ధిదారులు తీసుకోకపోవడం పలు ు దారి తీస్తుంది. ఆయా కార్డుల వివరాలపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టారు. అసలు ఎందుకిలా జరుగుతుందనే అంశంపై ఆరా తీస్తున్నారు. ఒకవేళ అనర్హులను గుర్తిస్తే వారి రేషన్? కార్డు రద్దు చేయనున్నారు. ఒకవేళ అర్హులకే సమస్యలుంటే నేరుగా పరిష్కరిస్తారు.రేషన్ లబ్ధిదారుల్లో వరుసగా గత ఆరు నెలలుగా ఎవరెవరు బియ్యం తీసుకోవడం లేదో, ఆ వివరాలను పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి మండల తహసీల్దార్ ఆఫీస్? లాగిన్‌కు సిబ్బంది పంపించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఎంక్వైరీ చేయనున్నారు. కార్డుదారులు స్థానికంగా ఉన్నారా? లేదా ఇతర ప్రాంతానికి వలస వెళ్లారా? ఒకవేళ అనర్హులుగా ఉన్నారా అనేటువంటి వివరాలు సేకరించనున్నట్లు సమాచారం.ఎందుకు తీసుకోవడం లేదని ఆరా : ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి రేషన్ కార్డును అధికారులు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షల కొత్త కార్డులను మంజూరు చేసింది. పాత రేషన్? కార్డుల్లోనూ పేర్ల నమోదుకు అవకాశం కల్పించారు. దీంతో లక్షల సంఖ్యలో రేషన్? కార్డులను కొత్తగా పొందారు. అయితే వీరిలో చాలామంది సన్న బియ్యం తీసుకునేందుకు రావట్లేదు. దీనికి అసలు కారణాలేమిటో



గుర్తించాలని అధికారులను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. వరుసగా ఆరు నెలలుగా రేషన్ బియ్యం తీసుకోకుంటే, ఎందుకో ఆరా తీయాలని అధికారులకు సూచించింది. అర్హులకు సమస్యలున్నా పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.విచారణ చేయకుండానే మంజూరు చేశారు : గతంలో పలు దరఖాస్తులపై ఆర్ఐలతో క్షేత్రస్థాయిలో విచారణ చేయించలేదనే విమర్శలు పెద్ద ఎత్తున ఉన్నాయి. కొన్ని మండలాల్లో ఒక్కో కార్డుకు రూ.2 వేల వరకు అధికారులు వసూలు చేశారనే ఆరోపణలు అప్పట్లో వినిపిచాయి. దీంతో పలువురు అనర్హులు రేషన్ కార్డులను పొందినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో విచారణ చేస్తే అనర్హుల లెక్క మొత్తం తేలనుంది. పూర్తిస్థాయి మార్గదర్శకాలు రావాల్సి ఉందని పౌర సరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యం తెచ్చుకోవడం. వాటిని 10 రూపాయలకో, 20 రూపాయలకో అమ్ముకోవడం, ఆ తర్వాత దుకాణానికి వెళ్లి సన్నబియ్యం కొనుగోలు చేయడం. చాలా మంది లబ్ధిదారులు చేస్తున్న పని సాధారణంగా ఇదే జరుగుతుంది. అయితే, ఈ చర్యలవల్ల జనం చెబుతున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యంలో అద్భుతమైన పోషకాలు ఉన్నాయని, ఈ విషయం తెలియక వాటిని ఇలా దుకాణాల్లో అమ్ముతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పోషకాలు నిండిన ఫోర్టిఫైడ్ రైస్ వదులుకొని, మార్కెట్లో దొరికే సాధారణ బియ్యం తెచ్చుకొని తింటున్నారని చెబుతున్నారు. ఇంతకీ ఈ ఫోర్టిఫైడ్ బియ్యం అంటే ఏంటి? వీటిని పండిస్తారా? తయారు చేస్తారా? ఇందులో ఏమేం పోషకాలు ఉంటాయి? సాధారణ బియ్యానికి, వీటికి తేడా ఏంటి? వంటి వివరాలు తెలుసా.మీ ఇంట్లో పోషకాహార లోపం : దేశాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల్లో పోషకాహార లోపం ఒకటి. పిల్లల నుంచి పెద్దల వరకు దీనిబారిన పడుతున్నారు. వయసుకు తగిన బరువు లేకపోవడం కొందరి సమస్యకాగా తగినంత ఎత్తులేకపోవడం ఇంకా కొందరి సమస్య. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలోని ఐదేళ్లలోపు పిల్లల్లో 32 శాతం మంది వయసుకు తగ్గ బరువు ఉండటం లేదు. 35 శాతం మంది వయసుకు తగిన ఎత్తులేరు.

# పదో తరగతిలో మంచి మార్కులొస్తే ఐప్యాడ్ గిఫ్ట్ ఇస్తా.

**సిద్దిపేట జిల్లా :** మంచి మార్కులు సాధిస్తే ఐప్యాడ్ గిఫ్ట్‌గా ఇస్తానని పదో తరగతి విద్యార్థులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విజయీభవ ప్రేరణ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ స్థితిని, గతిని మార్చేదే పదో తరగతి అని విద్యార్థులతో అన్నారు. పదో తరగతి మంచి మార్కులతో పాసైతేనే మీ రాత మారుతుందని స్పష్టం చేశారు.మీ మైండ్‌లో మ్యాటర్ ఉంటే చాలదని.. మీ హ్యాండ్‌లో పవర్ ఉండాలని పదో తరగతి విద్యార్థులకు హరీశ్‌రావు తెలిపారు. చేతి రాత బాగుండాలని.. అప్పుడే మీ తల రాత బాగుంటుందని పేర్కొన్నారు. మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాష్ట్రమంతా వస్తున్న బాసర ట్రిపుల్ ఐటీ



సీట్లు ఒక ఎత్తు.. మన సిద్దిపేట స్టూడెంట్స్ కు వస్తున్న సీట్లు ఒకెత్తు అని వ్యాఖ్యానించారు. సిద్దిపేట అన్నింట్లో ఆదర్శంగా ఉంది.. పది ఫలితాల్లో ఫస్ట్ రావాలన్నదే నా తపన అని చెప్పారు. ఈ ఏడాది పది ఫలితాలలో సిద్దిపేటకు మొదటి స్థానం తెచ్చి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు.ఏకాగ్రతతో చదివితే లక్ష్యాన్ని సాధిస్తామని హరీశ్‌రావు తెలిపారు. నియోజక వర్గం నుంచి 2,875 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయబోతున్నారని పేర్కొన్నారు. నేను నా సొంత ఖర్చులతో ప్రత్యేక తరగతులకు స్నాక్స్ ఏర్పాటు చేయించానని చెప్పారు. ఇంట్లో ఉండి చదువుకోవడానికి డిజిటల్ కంటెంట్ బుక్స్ ఇచ్చానని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుతారని చెప్పారు. బాగా చదివి ఆల్ ఇండియా సర్వీస్ లో స్థానం సాధించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని సూచించారు. సిద్దిపేట నియో జక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి టాప్ ర్యాంక్ సాధి ంచిన 30 మంది విద్యార్థులకు ఐ ప్యాడ్ గిఫ్ట్ గా ఇస్తానని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రష్మిక మందన్న.. రిసెప్షన్‌కి ఆహ్వానం

నాగర్ కర్నూల్ జిల్లా: టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల వివాహం రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో కుటుంబ సభ్యులు, కొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో జరిగింది. ఈ జంట తమ సొంత గ్రామంలో రిసెప్షన్ వేడుకలు గ్రాండ్‌గా జరుపుకోవడానికి సిద్ధమయ్యారు. రిసెప్షన్ వేడుకల నేపథ్యంలో నటి రష్మిక మందన్న, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలిశారు.సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు రష్మిక. ఈ నెల 4వ తేదీన తుమ్మన్‌పేట ఫామ్‌హౌస్‌లో రిసెప్షన్, సత్యనారాయణ స్వామి వ్రత వేడుకలకు రావాలని ముఖ్యమంత్రి దంపతులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సతీమణి



రష్మిక మందన్నకు తెలంగాణ సంప్రదాయం ప్రకారం బొట్టు పెట్టి, కానుక ఇచ్చారు. ముఖ్యమంత్రి దంపతులు రష్మికను దీవించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి 'సినీ నటుడు విజయ్ దేవరకొండతో ఇటీవల వివాహబంధంలోకి అడుగుపెట్టిన సినీ నటి రష్మిక తమ వివాహ రిసెప్షన్‌కు ఆహ్వానించారు' అంటూ 'ఎక్స్' వేదికగా రాసుకొచ్చారు. ముఖ్యమంత్రి దంపతులను సగౌరవంగా ఆహ్వానించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి కాగా, 4న తుమ్మన్ పేట ఫామ్ హౌస్ కు చేరుకోనున్న విజయ్ దేవరకొండ- రష్మిక జంట. రిసెప్షన్ వేడుకలకు సెలబ్రెటీలు, రాజకీయ నేతకు ప్రత్యేక ఆహ్వానం అందినట్లు సమాచారం.

# రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్.. నల్గొండ జిల్లా: ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**నల్గొండ, మార్చి 01:** దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పథకాన్ని తీసుకొచ్చిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ స్కూళ్లు పూర్తయితే.. దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపు చూస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం నల్గొండలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్లు అప్పులు చేసిందని విమర్శించారు. అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయని మండిపడ్డారు.
హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉందన్నారు.మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణమేనని తెలిపారు. నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్ అని అభివర్ణించారు. నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లాతోపాటు పోరాటాల ఖిల్లా అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ ముఠా గుట్టరట్టు

**హైదరాబాద్, మార్చి 1:** హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కల్తీ తయారీ కేంద్రాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్, పహాడీషరీఫ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో అక్రమ తయారీ కేంద్రం బట్టబయలైంది. పోలీసుల వివరాల ప్రకారం.. ప్రధాన నిందితుడు అబ్దుల్ సత్తార్ సహా నలుగురు నిందితులను అరెస్ట్




చేశారు. ఈ కంపెనీలు ఖీూూ× అనుమతులు లేకుండా అక్రమంగా కల్తీ పేస్ట్ తయారీ చేస్తున్నారు. ఉత్పత్తిలో సింథటిక్ రంగులు, తక్కువ నాణ్యత గల పదార్థాలు ఉపయోగించి, అపరిశుభ్రమైన వాతావరణంలో తయారుచేసి స్థానిక దుకాణాలకు సరఫరా చేస్తున్నారు.పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో సుమారు రూ.10 లక్షల విలువైన అల్లం, వెల్లుల్లి, ఇతర మిశ్రమాలు, ముడిసరుకు ఉన్నాయి. మొత్తం 340 కిలోలకు పైగా అల్లం - వెల్లుల్లి పేస్ట్, 12 భారీ టబ్బులు, 20 బ్యాగుల వెల్లుల్లి, 5 బ్యాగుల ఉప్పు, ఫుడ్ కలర్స్, సిట్రిక్ యాసిడ్ పౌడర్ కూడా స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు గ్రైండింగ్, మిక్సింగ్ మెషిన్లు, ప్యాకింగ్ సామగ్రి కూడా సీజ్ చేశారు. ఈ ఉత్పత్తులు ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా ఉన్నాయని పోలీసులు వెల్లడించారు.పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో 318(4), 275, 223 తీ/ష 3(5) దీచీూ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల ద్వారా ఆహార ప్రమాణాల ఉల్లంఘనలను నియంత్రించడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించి, ఈ సరఫరా వెనుక ఉన్న ఇతర నెట్‌వర్క్ గురించి విచారణ జరుపుతున్నారు. ఆహార ఉత్పత్తుల ప్యాకెట్లపై ఖీూూ× మార్క్ లేనివి కొనవద్దని సూచించారు. అతి తక్కువ ధరకు వచ్చే విడి అల్లం - వెల్లుల్లి పేస్ట్‌లను కొనుగోలు చేయొద్దని, ఆహార భద్రత విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో పలు విమానాల రద్దు గల్ఫ్ ప్రయాణికుల అవస్థలు



**హైదరాబాద్, మార్చి 1:** ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల కారణంగా విమానయాన సంస్థలు తమ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా విమాన మార్గాలను మార్చడం లేదా రద్దు చేస్తున్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధానంగా గల్ఫ్, అరబ్ దేశాలకు వెళ్లే సర్వీసులపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. శంషాబాద్ నుంచి వివిధ దేశాలకు వెళ్లాల్సిన 23 విమాన సర్వీసులు రద్దయ్యాయి. అదేవిధంగా వివిధ దేశాల నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 21 విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. దుబాయ్, దోహా (ఖతార్), కువైట్, దమ్మమ్, సౌదీ అరేబియా, షార్జా, అబుదాబి, జెడ్డా, మస్కట్ దేశాలకు వెళ్లాల్సిన 23 విమాన సర్వీసులు రద్దయ్యాయి.ప్రయాణికుల ఆందోళన..ముందస్తు సమాచారం లేకుండా విమానాలు రద్దు కావడంతో ఎయిర్ పోర్టులో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇతర దేశాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తమ కనెక్టింగ్ ఫ్లైట్స్ మిస్ అవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. కొన్ని సంస్థలు టికెట్ రీఫండ్ లేదా ప్రత్యామ్నాయ తేదీలను కేటాయిస్తున్నప్పటికీ, యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో సర్వీసులు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.యుద్ధం కారణంగా విమాన మార్గాల్లో మార్పులుఇరాన్, ఇజ్రాయెల్ వైమానిక క్షేత్రాలను మూసివేయడం లేదా ప్రమాదకరంగా ప్రకటించడం వల్ల విమానాలు సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల విమాన ప్రయాణ కాలం 2 నుంచి 3 గంటలు పెరుగుతోంది. సుదీర్ఘ మార్గాల వల్ల ఇంధన ఖర్చు పెరిగి, విమాన టికెట్ల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతానికి ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉంది. గల్ఫ్ దేశాలకు ప్రయాణించాలనుకునే వారు తమ విమాన సంస్థల నుంచి అధికారిక సమాచారం అందిన తర్వాతే ఎయిర్ పోర్టుకు బయలుదేరడం శ్రేయస్కరమని పలువురు చెబుతున్నారు.

# దండోరా అనే వేగుచుక్క మాదిగ వాడల్లో అగ్గి పుట్టించింది

**బచ్చన్నపేట, మార్చి 01 :** బచ్చన్నపేట మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవరణంలో ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఉపకులాల నాయకుల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించిదన్నారు. జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు, కన్నీటి నివాళులు అర్పించారు.

# ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ వర్సెస్ సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్



**అమరావతి, మార్చి 01:** ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, సస్పెన్షన్‌లో ఉన్న ఐపీఎస్ అధికారి పీవీ.సునీల్ కుమార్‌ల మధ్య సోషల్ మీడియా వేదికగా వేడి రాజుకుంది. సామాజిక, ప్రసార మాధ్యమాల వేదికగా ఒకరిపై మరొకరు వ్యంగ్యాస్త్రాలు సంధించుకుంటున్నారు. ఎమ్మెల్యేల క్రీడాపోటీల్లో క్రికెట్ ఆడుతున్న క్రమంలో ఇటీవల రఘురామ కిందపడి గాయపడ్డారు. ఆయన చేతికి మణికట్టుకు గాయవ్వగా.. చేతికి కట్టుతోనే అసెంబ్లీకి హాజరయ్యారు. రఘురామ గాయంపై సస్పెన్షన్‌లో ఉన్న ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'రఘురామ.. కస్టోడియల్ టార్చర్ కథ అబద్ధం. ఆటలో పడిపోతేనే రెండు ఎముకలు విరిగాయి. అలాంటిది నిజంగా కొట్టి ఉంటే.. ఎన్ని ఎముకలు విరిగేవి అధ్యక్షా?' అని వ్యంగ్యంగా పోస్ట్ చేశారు. దీనికి డిప్యూటీ స్పీకర్ రఘురామ దీటుగా బదులిచ్చారు. 'సర్వీస్ కాల సస్పెన్షన్‌లో ఉన్న సునీల్ కుమార్ అనుమతిస్తే నాకు కేవలం అరగంట చాలు.. కస్టడీలో నన్ను హింసించినట్టుగా.. కాళ్లు కట్టేసి పాదాలపై కర్ర, రబ్బర్ బెల్ట్‌తో రక్తపు చారల మచ్చలు పడేలా కొట్టగలను. సునీల్ కుమార్ వచ్చి కొట్టించుకుని, నిరూపించుకుంటాను అంటే బహిరంగంగానే ఈ కార్యక్రమం పెట్టేందుకు సిద్ధం' అని రఘురామ సవాల్ విసిరారు. న్యాయ వ్యవస్థపై తనకు పూర్తిగా నమ్మకముందని ఈ సందర్భంగా రఘురామ అన్నారు. 'న్యాయ వ్యవస్థపై నాకు పూర్తి విశ్వాసం ఉంది. నాపై కస్టోడియల్ హింసకు పాల్పడిన సునీల్ కుమార్ అరెస్ట్ తథ్యం' అని ఆయన హెచ్చరించారు.

# ప్రకాశం జిల్లాలో అగ్నిప్రమాదం



**ప్రకాశం జిల్లా, మార్చి 1:** ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలోని ప్రముఖ పొగాకు గ్రేడింగ్ కంపెనీ గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా ఆదివారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. పొగాకు గ్రేడింగ్ యూనిట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే నిర్వాహకులు అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కంపెనీలోని విద్యుత్ సరఫరాలో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నట్లు తెలుస్తోంది. పొగాకు బేళ్లు త్వరగా మంటలను ఆకర్షించే స్వభావం కలిగి ఉండటంతో, నిమిషాల వ్యవధిలోనే మంటలు కంపెనీ అంతటా వ్యాపించాయి. ఈ అగ్నిప్రమాదంలో కంపెనీకి కోట్లలో నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు. సుమారు 2 వేలకు పైగా పొగాకు బేళ్లు మంటల్లో పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మంటలు చెలరేగిన వెంటనే కంపెనీ సిబ్బంది అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. టంగుటూరు సమీప ప్రాంతాల నుంచి చేరుకున్న ఫైర్ సిబ్బంది ఎంతగానో శ్రమించి మంటలను అదుపులోకి తీసుకుచ్చారు. మంటలు పక్కనే ఉన్న ఇతర గోదాములకు వ్యాపించకుండా సకాలంలో అగ్నిమాపక యంత్రాలు చేరుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై అధికారులు విచారణ జరుపుతున్నారు.

## కాకాణి గోవర్ధన్ రెడ్డిది కాకి గోల: ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు, మార్చి 01:** వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఓటమి నుంచి ఇంకా తేరుకోలేదని టీడీపీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. అందుకే ఆయనకు నిద్రపట్టక పిచ్చి కూతలు కూస్తున్నాడంటూ ఎద్దేవా చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిది కాకి గోలగా ఆయన అభివర్ణించారు. ఆదివారం నెల్లూరులో విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారంలో ఉండగా కాకాణి దోపిడీ చేసిన అక్రమ సంపాదన బయటపెట్టానన్నారు. బండేపల్లి భూములకు సంబంధించి తహశీల్దార్లు నుంచి ఆర్డీవో వరకు నుడాకి అలర్ట్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. అనుచరులు దోపిడీ చేస్తుంటే వాళ్లకి కాకాణి సపోర్ట్ చేశారని మండిపడ్డారు. కాకాణిని వారే నమ్మరు..మొదటి నుంచి నిరాధార ఆరోపణలు చేయడం కాకాణికి పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో తహశీల్దార్లు ఎందుకు సస్పెండ్ అయ్యారో అందరికి తెలుసునన్నారు. కాకాణిని నమ్మే పరిస్థితి అయన కుటుంబ సభ్యులకే లేదన్నారు. కాకాణి హయాంలో ఇన్‌కం ట్యాక్స్ కట్టే పేదోళ్లకు సర్వేపల్లిలో దోచిపెట్టాడని విమర్శించారు. పోరాటాలు చేసి ప్రజల పక్షాన పోరాడిన చరిత్ర తమదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. కాకాణికి సూటి ప్రశ్నలు..గతంలో తన మీద కాకాణి చేసిన రూ. వెయ్యి కోట్ల ఆస్తుల ఆరోపణలపై ఎవరో చెబితే చేశానని కౌంటర్ ఫైల్ చేశావంటూ కాకాణికి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు చెబితే ఈ ఆరోపణలు చేస్తున్నారో చెప్పాలంటూ ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. స్ట్రాంగ్ వార్నింగ్..తప్పులు చేయడం.. ఆ తర్వాత పోలీసుల నుంచి తప్పించుకు తిరగడం అలవాటై పోయిందంటూ కాకాణికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చురకలంటించారు. మతిభ్రమించిన కాకాణి మాటలకు వైసీపీ నేతలే నవ్విపోతున్నారన్నారు. మరోసారి నిరాధార ఆరోపణలు చేస్తే నిరూపించేంత వరకు ఇంటి ముందు బైఠాయిస్తామంటూ కాకాణికి ఎమ్మెల్యే సోమిరెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో నుజ్జునుజ్జయిన కారు ఇద్దరు అన్నలు సహా చెల్లెలు మృతి



**అనంతపురం జిల్లా :** కల్యాణదుర్గం మండలం గుబనపల్లి జాతీయ రహదారిపై ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు, కారు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జయ్యింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. అనంతపురం నుంచి రాయదుర్గానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టారు. కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం కల్యాణదుర్గం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులను కర్ణాటకలోని ముదిగలకు చెందిన చంద్రకళ (32), ఆమె సోదరులు శివకుమార్ (36), హనుమంత రాయుడు (40)గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

# అంగన్వాడీల సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉంది

**అమరావతి, మార్చి 01:** అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కటుబడి ఉందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వంతోపాటు సీఎం చంద్రబాబు నాయుడికి దక్కుతుందన్నారు. ఆదివారం అమరావతిలో అంగన్‌వాడీ కార్యకర్తలతో హోం మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 86.68 లక్షలు విడుదల చేశామన్నారు. అలాగే ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. తద్వారా జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టామని వివరించారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో 5+



స్మార్ట్ ఫోన్లు అందించామన్నారు. ఈ ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంతోపాటు సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం.. కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితమని అభివర్ణించారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురు చూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిందని హోం మంత్రి అనిత వివరించారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో రూ. 20 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీలను పూర్తి స్థాయి అప్‌గ్రేడ్ చేస్తోందని భరోసా ఇచ్చారు. అందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించనుందని హోం మంత్రి అనిత వివరించారు. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను కూటమి ప్రభుత్వం నియమించనుందని మంత్రి అనిత వెల్లడించారుఅం గన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో తొమ్మిదింటిని ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ.. ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అంగన్‌వాడీలకు ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్ళిందని విమర్శించారు. వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు ఇంకా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొందని హోం మంత్రి అనిత ఆవేదన వ్యక్తం చేశారు.

# నేను చాలా స్ట్రాంగ్ తగ్గేదేలే భూమనకి బీఆర్ నాయుడు స్ట్రాంగ్ వార్నింగ్

తిరుపతి, మార్చి1: వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డికిటీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. టీటీడీ చైర్మన్ అయిన మొదటి రోజు నుంచి తనను రిజైన్ చేయమంటారని ప్రస్తావించారు. ఎందుకంటే ఆయన చేసిన దుర్మార్గాలు బయటకు వస్తాయని ధ్వజమెత్తారు. ఇవ్వన్నీ బయటకు వస్తే తిరుపతి ప్రజలే కరుణాకర్‌రెడ్డిని తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. తాను వ్యాపారస్థుడినని తనకు ఎన్నో అవకాశాలు వచ్చినా వద్దని టీటీడీకి వచ్చానని ప్రస్తావించారు. తిరుచానూరు రోడ్డులోని గ్రాండ్ రిడ్జ్‌లో ఇవాళ(ఆదివారం) మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడారు. టీటీడీ శ్రీవారి దర్శనానికి సంబంధించి భారీగా టికెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. ఆ వివరాలు అన్ని తన వద్ద ఉన్నాయని తెలిపారు. ఇవ్వనీ బయటపెడుతానని వార్నింగ్ ఇచ్చారు. ఆయన చేసిన దుర్మార్గాలన్నీ బయట పెట్టేవాడినని.. ఎన్ని స్కాములు ఉంటే అన్నీ బయట పెడతానని చెబితే సీఎం చంద్రబాబు తనను ఆపారని ప్రస్తావించారు. తిరుమల పవిత్రత దెబ్బతీయొద్దు... వీటిని ఆపమని హెచ్చరించారు. తాను చాలా స్ట్రాంగ్... తగ్గేదేలేదని వార్నింగ్ ఇచ్చారు. చీప్ పాలిటిక్స్ వద్దని బీఆర్ నాయుడు హితవు పలికారు. శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణకు వారు భార్యతో రాలేదుతాను వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించానని... పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో సతీసమేతంగా ఎందుకు



రాలేదని తాను నిలదీశానని బీఆర్ నాయుడు పేర్కొన్నారు. 'అది వారికి బాధకలుగుతుందని.. భార్య లేకపోతే వేరే సంగతి. మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణకు భార్యతో రాలేదు. జగన్ కూడా భార్యతో రాలేదు. కొన్ని ఫొటోలూ 20, 25 ఏళ్ల కింద దిగిన ఫొటోలున్నాయి. 30 ఏళ్లుగా పరిచయాలున్నాయి.... వారి ఇంటికి మేము మా ఇంటికి వారు వస్తారు. నేను ఇలాంటి పిచ్చి పిచ్చి పనులు చేసే వాడిని కాదు. మార్ఫింగ్ చేస్తే ఊరుకునేది లేదు. మరో అరగంటలో ఎఫ్ఐఆర్ వస్తుంది. ఆ వీడియోల్లో వల్గారిటీ ఏమి ఉంది?. ఫిర్యాదు చేస్తే నా ఫ్యామిలీ చేయాలని.. లేదా ఆ వీడియోల్లో ఉన్నవారు చేయాలి. రేపు వన్ మేన్ కమిషన్ వస్తోం ది. దాన్ని డైవర్ట్ చేయటానికే ఇదంతా చేస్తున్నారు. దొంగలకు డైవర్షన్ పాలిటిక్స్ తెలుసు. లీగల్‌గా ఫైట్ చేస్తా.. ఇలాంటి బెదిరింపులకు భయపడను. నేను మీడియాలో ఉన్నా... నీకు... సుబ్బారెడ్డికి చుక్కలు చూపిస్తా' అని బీఆర్ నాయుడు హెచ్చరించారు. ఏ ఫైల్ చూసినా అన్నీ దొంగ లెక్కలే..చెన్నైకి పోయి కరుణాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి ఏమి చేశారో బయట పెట్టమ ంటారా..?, ఏ ఫైల్ చూసినా అన్నీ దొంగ లెక్కలేనని బీఆర్ నాయుడు ఆరోపించారు. 'నన్ను టీటీడీలో తప్పు పట్టడానికి ఒక్క పాయింట్ కూడా లేదు. నేనూ పరిశోధనాత్మక జర్నలిజం చేయించి వీళ్ల అంతు తేలుస్తా. ప్రపంచం మొత్తం తెలుసు జగన్ గజదొంగ అని... నేను కొత్తగా చెప్పాల్సిన పని లేదు. నా వల్ల టీటీడీకి చిన్న మచ్చ అయినా వచ్చిందా?, నేను తప్పు చేశానా..? నేను రిఫార్మ్ చేయాలని టీటీడీకి వచ్చాను. నాకు ఇది బతుకు తెరువు కాదు. నా వ్యాపారాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. కోటి పుస్తకాలు భగవద్గీత పేరుతో రూ.50 కోట్లు ఖర్చు పెట్టారు. ఆ భగవద్గీతలో ఏమీ లేదు. ఆ పుస్తకాల వెనుక కరుణాకర్‌రెడ్డి కొడుకు ఉన్నారు. వీఐపీల దర్శనాల్లో నా కోటాలో 50 శాతం కూడా నేను ఇవ్వటం లేదు. బంధువులకు, మిత్రులకు నిష్టూరం అయిపోయాను. నా అంతట నేను నియంత్రించుకున్నా... నేను నిస్వార్థంగా ఉండి పని చేస్తుంటే... రోజూ బురదజల్లుతున్నారు. నువ్వు, నీ అడిటర్లు రావాలి.. నా పుస్తకాలు ఓపెన్‌గా పెడతా చూడు. నాతో కలవాలని, మాట్లాడాలని చాలా రకాలుగా ట్రై చేశారు. నేను అవకాశం ఇవ్వలేదు' అని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

# బహ్రెయిన్‌లో ఉద్రిక్త పరిస్థితులు.. తెలుగువారి భద్రతపై అయ్యన్నపాత్రుడు ఆరా

**అమరావతి, మార్చి 1:** బహ్రెయిన్‌లోని అమెరి కన్ నావల్ బేస్‌పై ఇరాన్ దాడులు చేస్తున్న తరుణంలో అక్కడ ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడువ్యాఖ్యానించారు. ఏపీకి చెందిన సుమారు 50 వేల మంది వరకు అక్కడ వివిధ ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. బహ్రెయిన్‌లోని ప్రవాస తెలుగువారి యోగక్షేమాలని అయ్యన్నపాత్రుడు అడిగి తెలుసుకున్నారు. గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బహ్రెయిన్‌లో నివసిస్తున్న ప్రవాస తెలుగువారి భద్రతపై ఆరా తీశారు. తెలుగువారి యోగక్షేమాలపై ఆరా..ముఖ్యంగా నర్సీపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన వారు అనేకమంది ఉపాధి నిమిత్తం బహ్రెయిన్‌లో స్థిరపడ్డారని అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల



మధ్య నాతవరానికి చెందిన ఎన్నారై శెట్టి సతీశ్‌కు ఆదివారం) స్వయంగా ఫోన్ చేసి, అక్కడి తెలుగువారి యోగక్షేమాలను అయ్యన్నపాత్రుడు అడిగి తెలుసుకున్నారు. బహ్రెయిన్‌లో ఉన్న తెలుగువారంతా అప్రమత్తంగా ఉండాలని, స్థానిక ప్రభుత్వ సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ సురక్షిత ప్రాంతాల్లో తలదాచు కోవాలని దిశానిర్దేశం చేశారు. తక్షణ సహాయక చర్యలు చేపడతా ం..ఎలాంటి ఆపద వచ్చినా ఏపీఎన్ఆర్టీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని అయ్యన్నపాత్రుడు భరోసా ఇచ్చారు. అవసరమైతే అక్కడి తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో మాట్లాడి తక్షణ సహాయక చర్యలు చేపడతామని మాటిచ్చారు. ఈ కష్టకాలంలో తమ బాగోగులు తెలుసుకుని, అండగా నిలుస్తూ తమలో మనోధైర్యాన్ని నింపిన అయ్యన్నపాత్రుడుకి ఎన్నారైలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుపతిలో కోర్టు భవన సముదాయానికి భూమి పూజ

**తిరుపతి:** రూరల్ దామినీడులో 120 కోట్ల రూపాయలతో 14.44 సెంట్ల భూమిపై 16 కోర్టు భవన సముదాయాని భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమల ఆలయానికి సమానమైన ఆలయం మరొకటి లేదని కోట్లాది మంది భక్తులు భావిస్తారు. అలాగే, తిరుపతిలో నిర్మిస్తున్న కోర్ట్ కాంప్లెక్స్ కూడా న్యాయం అందించటంలో మరో 'ఆలయం' కావాలన్నారు. ఏపీలోని విజనరీ ప్రభుత్వం రాబోయే వంద సంవత్సరాలకు అవసరమైన విధంగా కోర్ట్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం అభినందనీయం అని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ పేర్కొన్నారు. న్యాయం అందించడంలో టైంలైన్ అవసరమని చెప్పారు. బెంచ్, బార్ వేరు వేరు కాదని, బార్ నుంచి వాదన సరిగ్గా ఉన్నప్పుడే జడ్జిల నుంచి నాణ్యమైన తీర్పులు ఉంటాయని చెప్పారు. నాణ్యమైన తీర్పులు వచ్చినప్పుడు, ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. చెల్లెల్లు, కుమార్తెలైన మహిళా న్యాయవాదులకు మంచి సౌక



ర్యాలు కోర్ట్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేయాలని చెప్పారు. మెడికల్ సెంటర్ కూడా కాంప్లెక్స్‌లో ఉండేలా చేయాలన్నారు. అప్పుడే వయసులో పెద్దవారైన వారు కోర్టు కాంప్లెక్స్‌లో ఆరోగ్య సమస్యలు వచ్చినా ప్రాణహాని భయం ఉండదని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరాజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ, దేశంలోని చాలా కోర్టుల్లో గతంలోనూ, ఇప్పుడూ న్యాయమూర్తుల ఛాంబర్లు సరిగ్గా ఉండేవి కాదని తెలిపారు. టాయిలెట్లు కూడా లేకపోవడం వల్ల, న్యాయవాదులు మాత్రమే కాదు, క్లైయింట్లు కూడా ఇబ్బందులు పడుతుంటారని పేర్కొన్నారు. గతంలో కాశ్మీర్ వరదల సమయంలో అక్కడి హైకోర్టు భవనం పూర్తిగా మునిగిపోయిన సంగతి గుర్తు చేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలిగేలా న్యాయమూర్తులు ఇండ్లలో, టెంట్ల కింద కూడా కోర్టులు నడిపారని చెప్పారు. 2023లో ఆయన తిరుపతికి వచ్చిన తరువాత, అన్ని జిల్లాల్లోని కోర్టుల్లో ఏసీలు ఏర్పాటు చేయించారని తెలిపారు. దీని వల్ల క్లైయింట్లు, న్యాయవాదులు సౌకర్యవంతమైన వాతావరణంలో కోర్ట్ సేవలు పొందుతున్నారని చెప్పారు. తిరుపతిలో కొత్తగా 14 ఎకరాల భూభాగంలో నిర్మిస్తున్న కోర్టు సముదాయం రాబోయే వంద సంవత్సరాల అవసరాలను తీర్చగలిగే విధంగా రూపొందించనున్నారని జస్టిస్ ధీరాజ్ సింగ్ ఠాకూర్ వెల్లడించారు.

## అది డీప్ ఫేక్ వీడియో కాదు.. బీఆర్ నాయుడి వ్యాఖ్యలపై భూమన కౌంటర్

**అమరావతి,** తనపై డీప్ ఫేక్ వీడియోతో సోషల్‌మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చేసిన వ్యాఖ్యలపై మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అది డీప్ ఫేక్ వీడియో కాదని అన్నారు. విచారణ జరిపిస్తే అసలు రంగు బయటపడుతుందని స్పష్టం చేశారు. టీటీడీ చైర్మన్ పదవికి బీఆర్ నాయుడు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజీనామా చేయకుంటే మరిన్ని వాస్తవాలు బయటకొస్తాయని హెచ్చరించారు. తాడేపల్లిలో భూమన కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సోషల్‌మీ




డియాలో వైరల్ అవుతున్న వీడియో చూస్తుంటే హిందువుల హృదయాలు మండిపోతున్నాయని అన్నారు. 94 సంవత్సరాల టీటీడీ పాలకమండలి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనైతిక చర్యలకు పాల్పడుతున్న వ్యక్తిని చైర్మన్‌గా నియమించారని ఆరోపించారు. ఈ ఘటన తర్వాత టీటీడీ చైర్మన్ పదవికి మౌనంగా రాజీనామా చేయాల్సింది.. కానీ ఆ నెపాన్ని వైసీపీపై నెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. వాత్సాయనుడికి వారసుడు ఈ నాయుడు అని అన్నారు. తమ హయాంలో జస్ట్ వాయిస్ బయటకు వస్తేనే పృథ్వీతో రాజీనామా చేయించామని గుర్తుచేశారు.

# అభివృద్ధికి స్పీడ్ బ్రేకర్‌లా కాంగ్రెస్ మారింది: విపక్షపార్టీపై మోదీ ఫైర్



**న్యూ ఢిల్లీ :** పుదుచ్చేరి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పీడ్ బ్రేకర్‌లా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, నేరాలు, పేదరికంతో ప్రజలు బాధపడ్డారని విమరి ంచారు. ఇప్పుడు తమ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ పుదుచ్చేరి వృద్ధికి మరింత ఊపునిస్తుందని తెలిపారు. మునుపటి కాంగ్రెస్–డీఎంకే పాలనలో పుదుచ్చేరి ప్రజలు అపారమైన కష్టా లను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పుద ుచ్చేరిలో రాజకీయ అస్థిరత ఏర్పడిందని అన్నారు. అవినీతి ఆరో ణలు, నేరాలు పెరిగిపోయాయని దుయ్యబట్టారు. పేదలను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వ్యాఖ్యానించారు.పుదుచ్చేరికి రావడం గౌరవ ంగా ఉంది : ప్రధాని మోదీ“నేను ఇంతకు ముందు ఇక్కడికి వచ్చినప్పుడు ఉత్తమ (బెస్ట్) పుదుచ్చేరి అనే మంత్రాన్ని ఇచ్చాను. ఉత్తమం అంటే వ్యాపారం, విద్య, ఆధ్యాత్మికత, పర్యాటకం అన్ని రంగాల్లో దూసుకెళ్లాలి. గత నాలుగున్నరేళ్లలో పుదుచ్చేరిలో ఈ దార్శనికత కనిపిస్తోంది. పుదుచ్చేరి సుపరిపాలన, అభివృద్ధిని చూసింది. కేంద్రం, యూటీ ఒకే దార్శనికత, అంకితభావంతో పనిచేసినప్పుడు ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. పుదుచ్చేరిలో ఉండటం గౌరవంగా ఉంది. ఇది సిద్ధ సాధువులు, కవులు, స్వాతంత్ర్య సమరయోధుల భూమి. ఇక్కడి నుంచే సుబ్రమణ్య భారతి జాతీయవాద జ్వాలను రగిలించారు. శ్రీ అరబిందో ప్రప ంచానికి కొత్త ఆధ్యాత్మిక దృక్పథాన్ని ఇచ్చారు” అని తెలిపారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రికార్డు స్థాయిలో రూ. 12 లక్షల కోట్లు కేటాయించామని మోదీ తెలిపారు. దీనివల్ల పుదుచ్చేరి ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. గతంలో రాష్ట్రాలకు మాత్రమే అందుబాటులో ఉండే మూలధన పెట్టుబడి పథకం (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్)లో పుదుచ్చేరిని చేర్చామని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాలకు ఎక్కువ నిధులు అంటే మెరుగైన రోడ్లు, నీటి సరఫరా, తీరప్రాంత మౌలిక సదుపాయాలు, పాఠశాలలు, ఆస్పత్రులు వంటి అనేక ప్రాజెక్టులని నిధులు కేటాయించడమేనని పేర్కొన్నారు. ఈ సౌకర్యాలు ప్రజల జీవితాలను నేరుగా మెరుగుపరుస్తాయని వెల్లడించారు. ‘పుదుచ్చేరి తలసరి ఆదాయం పెరిగింది’కేంద్రం, పుదుచ్చేరి సర్కార్ కలిసి ఒకే లక్ష్యంతో పనిచేయడం వల్ల పుదుచ్చేరి మంచి పాలన, అభివృద్ధిని చూసిందని మోదీ అభిప్రాయపడ్డారు. “కేంద్ర ం, యూటీ ఒకే దార్శనికత, అంకితభావంతో పనిచేసినప్పుడు ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. పుదుచ్చేరి తలసరి ఆదాయంలో అద్భుతమైన పెరుగుదలను చూపించింది. డబుల్ ఇంజిన్ సర్కార్ పుదుచ్చేరి వృద్ధికి మరింత సాయం అందిస్తోంది. పాండిచ్చేరి విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయి. కొత్త లెక్చర్ హాళ్లు, బాలికల హాస్టల్, ఇతర సౌకర్యాలు విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తాయి. ఆయుష్మాన్ భారత్ పథకం ఇప్పటికే కోట్లాది కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణను అందిస్తోంది. పుదుచ్చేరి వైద్య పర్యాటక కేంద్రంగా మారగలదని విశ్వసిస్తున్నాను. ఇక్కడ ఇప్పటికే తొమ్మిది వైద్య కళాశాలలు ఉన్నాయి. ఈవీలు మన జీవితంలో కీలక భాగమైపోయాయి. పుదుచ్చేరి వంటి పర్యాటక కేంద్రంలో ఎలక్ట్రిక్ బస్సులు కాలుష్యాన్ని తగ్గించడంలో గేమ్ ఛేంజర్ కావచ్చు” అని మోదీ పేర్కొన్నారు.పుదుచ్చేరిలో గ్రామీణ, పట్టణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చేలా వందల కిలోమీటర్ల గ్రామీణ రోడ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. పుదుచ్చేరి పట్టణంలో రద్దీని తగ్గించడానికి రూ.140 కోట్ల వ్యయంతో ఫ్లైఓవర్ నిర్మించినట్లు పేర్కొన్నారు. అలాగే మరో రూ.1,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రకటించారు. పుదుచ్చేరి ఇప్పటికే వేలాది మంది పర్యాటకులకు వీకెండ్ ట్రిప్‌లకు ఆకర్షిస్తుందని కొనియాడారు. ఆధ్యాత్మిక, పర్యావరణ, పర్యాటక రంగంలో మరిన్ని పెట్టుబడులతో ఈ ప్రాంతం కొత్త శిఖరాలను అధిరోహించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, మోదీ పుదుచ్చేరిలో రూ.2700 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. వాటిని జాతికి అంకితం చేశారు. అలాగే మరికొన్ని కొత్త పనులకు శంకుస్థాపన చేశారు.

# ఖమేనీ మృతికి వ్యతిరేకంగా కశ్మీర్‌లో నిరసనలు- 444 విమానాలు రద్దు చేసిన కేంద్రం!



**ఇజ్రాయెల్-అమెరికా :** ఇజ్రాయెల్–అమెరికా సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో నిరసనలు జరిగాయి. ఖమేనీ హత్యకు వ్యతిరేకంగా శ్రీనగర్ సహా జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో షియా ముస్లింలు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. వందలాది మంది నిరసనకారులు వీధుల్లో శాంతియుతంగా కవాతు చేశారు. లాల్‌చౌక్ వద్దకు భారీగా చేరుకున్న షియా ముస్లింలు ఖమేనీకి సంతాపం తెలియజేశారు. ఈ క్రమంలో అగ్రరాజ్యం అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ మేరకు అధికారులు తెలిపారు. ఫొటోలు, బ్యానర్ల ప్రదర్శనఈ నిరసనల్లో పాల్గొన్నవారు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ఫొటోలు, ఇరాన్‌కు మద్దతుగా పోస్టర్లను ప్రదర్శించారు. నల్ల జెండాలను చేత పట్టుకున్నారు. అలాగే సంప్రదాయ సంతాప గీతాలను (నౌహా) ఆలపించారు. (ఆదివారం) మా ప్రియమైన నాయకుడు అలీ ఖమేనీ అమరుడయ్యారు. ఆయనకు శాంతియుతంగా సంతాపం తెలియజేస్తున్నాం.” అని ఓ నిరసనకారుడు అన్నాడు. విప్లవాత్మక సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ ఇక లేరని వార్త తెలిసిన నుంచి తామందరం చాలా బాధపడ్డామని మరో నిరసనకారుడు తెలిపాడు. ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్ కలిసి దారుణంగా హత్య చేశాయని ఆరోపించాడు. అలాగే, ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూకు చెందిన షియా మతాధికారి మౌలానా యూసుబ్ అబ్బాస్ సైతం ఖమేనీ మృతిపై స్పందించారు. తాము బలిదానాలకు భయపడమని తెలిపారు. అమెరికా, ఇజ్రాయెల్‌లకు వారు ఎల్లప్పుడూ గుర్తుంచుకునే విధంగా తగిన సమాధానం ఇస్తామని ఇరాన్ గట్టిగా చెప్పిందని గుర్తు చేసుకున్నారు.

# ఫ్యాక్టరీలో భారీ పేలుడు- 17 మంది మృతి



**మహారాష్ట్ర :** మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. నాగ్‌పూర్ జిల్లాలోని పేలుడు పదార్థాల తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించి 17 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జిల్లాలోని కాటోల్ తహసీల్ పరిధిలోని రౌల్‌గావ్ గ్రామంలో ఉన్న ఎస్?బీఎల్? ఎనర్జీ లిమిటెడ్ పేలుడు పదార్థాల తయారీ యూనిట్‌లో ఆదివారం తెల్లవారుజామున ఘటన జరిగింది. ఉదయం 7 నుంచి 7.15 గంటల మధ్య డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించినట్లు అధికారులు తెలిపారు.సహాయక చర్యలు చేపట్టిన అధికారులుపేలుడు తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే, ఫ్యాక్టరీ భవనం పూర్తిగా ధ్వంసమై శిథిలాలు సుమారు 500 నుంచి 700 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. పేలుడు తర్వాత అక్కడ భారీ అగ్ని ప్రమాదం కూడా చెలరేగింది. మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది సుమారు నాలుగు గంటల పాటు తీవ్రంగా శ్రమించారు. అనంతరం మంటలను అదుపులోకి తెచ్చి సహాయక చర్యలను వేగవంతం చేశారుమృతుల్లో ఎక్కువ మంది మహిళలేపోలీసుల ప్రకారం, ఘటనాస్థలంలో పనిచేస్తున్న కార్మికుల్లో 17 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళా కార్మి కులే ఉన్నట్లు తెలుస్తోంది. మరో 18 మంది తీవ్ర గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని తక్షణమే నాగ్‌పూర్ నగరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ హర్ష్ పొద్దార్ సహా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.సహాయక చర్యలకు ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి శిథిలాల మధ్య చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు చర్యలు చేపట్టాయి. అదేవిధంగా పేలుడు పదార్థాల భద్రతను పర్యవేక్షించే సంబంధిత విభాగాల బృందాలు కూడా ఘటనాస్థలానికి చేరుకున్నాయి. ఆ ఫ్యాక్టరీలో గనుల పరిశ్రమలు, మౌలిక వసతుల ప్రాజెక్టుల కోసం అవసరమైన పారిశ్రామిక పేలుళ్లు, డిటోనేటర్లు, అనుబంధ ఉత్పత్తులు తయారు చేస్తారు. డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో ఏదైనా సాంకేతిక లోపం లేదా నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అయితే అసలు కారణం ఏమిటన్నది దర్యాప్తు అనంతరం స్పష్టమవుతుందని తెలిపారు.


# పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతల ప్రభావం.. మార్చి 2న జరగాల్సిన CBSE పరీక్షలు వాయిదా



ప్రస్తుతం పశ్చిమ ఆసియా దేశాల్లో నెలకొన్న అస్థిర పరిస్థితుల దృష్ట్యా, మార్చి 2న జరగాల్సిన 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (జదీూజు) ప్రకటించింది. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు స్పష్టం చేసింది. కొత్త తేదీలను తరువాత ప్రకటిస్తామని బోర్డు తెలిపింది.

‘మార్చి 02న జరగాల్సిన 10వ తరగతి, 12వ తరగతి పరీక్షలు వాయిదా పడ్డాయి. కొత్త తేదీలను త్వరలోనే ప్రకటిస్తాం. మార్చి 3న పరిస్థితులను సమీక్షించి, మార్చి5 నుంచి జరగాల్సిన పరీక్షలకు సంబంధించిన నిర్ణయం తీసుకుంటాం. బహ్రెయిన్, ఇరాన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈతో సహా అనేక దేశాలలో పరీక్షలు వాయిదా పడ్డాయి. మార్చి 3న పరిస్థితులను సమీక్షించి, మార్చి5 నుంచి జరగాల్సిన పరీక్షలకు సంబంధించిన నిర్ణయం తీసుకుంటాం’ అని ‘ఎక్స్’ వేదికగా అధికారిక నోటీసు జారీ చేశారు.నకిలీ నోటీసు..ఉద్రిక్త పరిస్థితుల కారణంగా కారణంగా పశ్చిమ ఆసియాలో కొన్ని బోర్డు పరీక్షలు రద్దయ్యాయని పేర్కొంటూ ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్న నకిలీ నోటీసును.. బోర్డు ఆదివారం తోసిపుచ్చింది. ఈ నకిలీ సర్క్యులర్ నుంచి జదీూజు విద్యార్థులను అప్రమత్తం చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులు తప్పుడు ప్రచారాలను నమ్మ వద్దని, కేవలం బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా వచ్చే సమాచారాన్నే పరిగణనలోకి తీసుకోవాలని అధికారులు కోరారు. ఈ ఏడాది భారతదేశం అంతటా విదేశాలలో 26 దేశాలలో 43 లక్షల మందికి పైగా విద్యార్థులు బోర్డు పరీక్షలకు హాజరవుతున్నారు.

# భారత్‌లోకి పాకిస్థాన్ డ్రోన్లు- తిప్పికొట్టిన ఆర్మీ



**జమ్ముకశ్మీర్ :** పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితుల వేళ జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ ద్ద హై అలర్ట్ నెలకొంది. పాకిస్థాన్‌కు చెందిన డ్రోన్లు జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద ప్రవేశించేందుకు ప్రయత్నించగా భద్రతా దళాలు తిప్పికొట్టాయి. ఆదివారం తెల్లవారుజామున జమ్ముకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ వెంబడి గగనతలాన్ని ఉల్లంఘించడానికి 2–3 చిన్న డ్రోన్లు ప్రయత్నించగా విజయవంతంగా తిప్పికొట్టామని భారత సైన్యం వెల్లడించింది. ఉదయం 5:45 నుంచి ఉదయం 6:00 గంటల మధ్య డ్రోన్లు నియంత్రణ రేఖ వెంబడి భారత గగనతలాన్ని ఉల్లంఘించడానికి ప్రయత్నించాయని అధికారులు వివరించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భారత ఆర్మీ వేగంగా ప్రతిఘటించడంతో అవి తిరిగి వెళ్లాయని అధికారులు తెలిపారు.“ఆదివారం ఉదయం 5:45 నుంచి 6:00 గంటల మధ్య జమ్ము కశ్మీర్‌లోని పూంచ్ ప్రాంతంలో నియంత్రణ రేఖ వెంబడి 2–3 చిన్న క్వాడ్‌కాప్టర్లు వైమానిక ప్రాంతాన్ని ఉల్లంఘించడానికి ప్రయత్నించాయి. అప్రమత్తమైన భారత ఆర్మీ సిబ్బంది వేగవంతమైన కౌంటర్–డ్రోన్ చర్యలు చేపట్టారు. ఫలితంగా పాక్? ప్రయత్నాలను విజయవంతంగా అడ్డుకున్నాయి. దీంతో క్వాడ్‌కాప్టర్లు తిరిగి పాక్‌కు వెళ్లాయి.”––ఆర్మీ అధికారులునిఘాతో పాటు పర్యవేక్షణను ముమ్మరం చేసిన సైన్యంఈ మధ్య కాలంలో జమ్ము కశ్మీర్‌లోని నియంత్రణ రేఖ, అంతర్జాతీయ సరిహద్దు వెంబడి అనేక డ్రోన్లు కనిపించాయి. ఈ క్రమంలోనే భవిష్యత్ ప్రయత్నాలను ఎదుర్కోవడానికి భారత సైన్యం నిఘాతో పాటు పర్యవేక్షణను ముమ్మరం చేసింది.డ్రోన్లతో వచ్చి మాదక ద్రవ్యాలుఅంతకుముందు కొద్ది రోజుల క్రితమే జమ్మూకశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి భారీగా మాదక ద్రవ్యాలు లభించాయి. పాకిస్థాన్ నుంచి వచ్చిన డ్రోన్ వీటిని జారవిడిచినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ఎస్ పురా సెక్టార్‌లో 6.5 కిలోలకు పైగా హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఫిబ్రవరి 13 అర్ధరాత్రి అనుమానిత డ్రోన్ కదలికలను స్థానికులు గమనించారు. ఆ డ్రోన్ ఏదో పదార్థాన్ని జారవిడిచినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమై పోలీసులు, బీఎస్ఎఫ్ దళాలతో కలిసి ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే స్థానిక పొలాల్లో పెద్దఎత్తున హెరాయిన్‌ను గుర్తించారు. దాని మొత్తం విలువ రూ.40 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.డ్రోన్ స్క్వాడ్రన్‌ను ఏర్పాటు చేసిన భారత సైన్యంమరోవైపు పహల్గాం దాడి తర్వాత భారత్– పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ఉగ్రవాదులు చొరబడకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో భారత సైన్యం భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత నుంచి పాక్ చేసే డ్రోన్ దాడులను తిప్పికొట్టేందుకు పటిష్ఠమైన చర్యల్లో భాగంగా బీఎస్ఎఫ్ అధికారులు సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ స్క్వాడ్రన్‌ను పటిష్టం చేశారు. సరిహద్దు వెంబడి నిఘా ఉంచడంతో పాటు, శత్రు సేనల కదలికల్ని గమనించడం, దాడుల్లో పాల్గొనడం వంటి కార్యకలాపాల్లో వీటిని ఉపయోగిస్తున్నారు.

# ఖమేనీ మృతితో ముగ్గురి సభ్యుల కౌన్సిల్ చేతికి పాలనా పగ్గాలు



**టెహ్రాన్:** అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడిలో ఆ దేశ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోవడంతో 40 రోజుల సంతాప దినాలు ప్రారంభమైనట్టు ఆ దేశ అధికారిక మీడియా ఐఆర్ఎన్ఏ ప్రకటించింది. ఖమేనీ ప్రాణాలు కోల్పోవడంతో ముగ్గురు సభ్యుల కౌన్సిల్ చేతికి ఇరాన్ పాలనా పగ్గాలు చేరినట్టు తెలిపింది. దేశ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్, న్యాయవ్యవస్థ అధిపతి, గార్డియన్ కౌన్సిల్‌లోని ఒక జ్యూరీ సభ్యుడితో ఈ కౌన్సిల్ ఏర్పాటైనట్టు వెల్లడించింది. సుప్రీం లీడర్ ఎన్నికయ్యేంత వరకూ ఈ కౌన్సిల్ తాత్కాలికంగా దేశ పాలనా బాధ్యతలను చేపడుతుందని పేర్కొంది. ఇస్లామిక్ విప్లవానికి దశాబ్దం క్రితం నాయకత్వం వహించిన అయతుల్లా రుహెుల్లా ఖమేనీ మరణాంతరం అయతుల్లా అలీ ఖమేనీ నాయకత్వ బాధ్యతలు చేపట్టారు. అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ శనివారంనాడు జరిపిన కీలక దాడుల్లో అయతుల్లా అలీ ఖమేనీతో పాటు ఇరాన్ అత్యున్నత దళమైన ఐఆర్‌జీసీ కమాండర్ మహమూద్ పాక్‌పౌర్, ఖమేనీ సలహాదారుడు అలీ పామ్‌ఖానీ మృతి చెందినట్టు ఐఆర్ఎన్ఏ ధ్రువీకరించింది.

# విదేశాంగ విధానాలు ఫెయిల్- మోదీ సర్కారు వల్లే భారత్ భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తోంది



**న్యూ ఢిల్లీ :** మోదీ సర్కారు విదేశాంగ విధానం విఫలమవుతున్నందుకు, మన దేశం భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తోందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న దా డులపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం, భారతదేశ విల ువలు, సూత్రాలు, ప్రయోజనాలకు ద్రోహం చేయడమేనని పేరొ ్కంది. ఇరాన్‌పై దాడికి అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్న వేళ, ఫిబ్రవరి 25, 26 తేదీల్లో ఇజ్రాయెల్‌లో పర్యటించి ప్రధాని మోదీ పెద్ద తప్పు చేశారని హస్తం పార్టీ మండిపడింది. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇంఛార్జి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగిసిన సరిగ్గా రెండు రోజుల తర్వాత ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేశాయని ఆయన గుర్తుచేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇజ్రాయెల్ పార్లమెంటు (నెసెట్)లో ప్రధాని మోదీ ప్రసంగించి, పిరికితనంతో నైతికతకు నీళు వదిలిన విషయాన్ని యావత్ ప్రపంచానికి చాటుకున్నారని జైరాం రమేశ్ ధ్వజమెత్తారు.ప్రధాని సారథ్యంలోని చీర్ లీడర్లకు అర్థం కావట్లేదు“తనను తాను విశ్వగురువుగా ప్రకటించుకున్న ప్రధాని మోదీ గురించి ఇప్పుడు అందరికీ పూర్తిగా తెలిసిపోయింది. ప్రధాని మోదీ అనుసరించిన విదేశాంగ విధానంపైనా అందరికీ క్లారిటీ వచ్చేసింది. కానీ ప్రధాని సారథ్యంలోని కొందరు చీర్ లీడర్లకు ఇదేమీ అర్థం కావడం లేదు. ఇరాన్‌లోని కీలక వ్యక్తుల హత్యల కోసం ఇజ్రాయెల్, అమెరికా నిర్వహించిన దాడులపై మోదీ సర్కారు స్పందించకపోవడం అనేది భారతదేశ విలువలు, సూత్రాలు, ప్రయోజనాలకు ద్రోహం చేయడమే” అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మౌనం ఎందుకు “అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్‌తో రొమాన్స్‌లో ఉన్నారు. అందుకే ఆయన పదేపదే పాక్‌పై ప్రశంసల వర్షాన్ని కురిపిస్తున్నారు. చివరకు విద్వేష వ్యాఖ్యలతో జమ్మూకశ్మీరులోని పహల్గాంలో 2025 ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరగడానికి కారకుడైన పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌ను కూడా ట్రంప్ ఆకాశానికి ఎత్తుతున్నారు. తాజాగా అఫ్గానిస్థాన్‌పై పాక్ దాడులనూ అమెరికా అధ్యక్షుడు సపోర్ట్ చేశారు. దిగుమతి సుంకాలను పెంచుతానని బెదిరించి భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను 2025 మే 10న ఆపింది తానే అని ఇప్పటివరకు వందల సార్లు ట్రంప్ చెప్పుకున్నారు. కానీ భారత ప్రధాని మోదీ పూర్తిగా మౌనాన్ని వహిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ ఆగిందనే విషయంపై తొలుత అమెరికానే ప్రకటన చేసింది. 2025 మే 10న సాయంత్రం 5.37 గంటలకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో దీనిపై ప్రకటన చేశారు” అని జైరాం రమేశ్ తెలిపారు.ట్రంప్‌పై మోదీ ఒత్తిడి చేసి ఉంటారు“ప్రధాని మోదీ విన్నపం మేరకు భారత్– అమెరికా ట్రేడ్ డీల్‌ను ఖరారు చేశానని 2026 ఫిబ్రవరి 2న ట్రంప్ ప్రకటించారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ లేవనెత్తుతున్న కీలక అంశాల నుంచి ప్రజల చూపును మళ్లించడానికే మోదీజీ ఈ ప్రయత్నం చేసి ఉంటారు. ట్రంప్ ప్రకటన చేసిన 18 రోజుల తర్వాత అమెరికా ప్రభుత్వ సుంకాల పాలసీని తప్పుపడుతూ సాక్షాత్తూ అక్కడి సుప్రీంకోర్టే తీర్పును ఇచ్చింది. ఏకపక్షంగా ప్రపంచ దేశాలపై సుంకాలను బాదడం రాజ్యాంగ వ్యతిరేకమని ట్రంప్ సర్కారుకు మొట్టికాయలు వేసింది. ట్రంప్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో ఇలాంటి తీర్పు వస్తుందని అన్ని దేశాలూ ముందే అంచనావేశాయి. కానీ తన సొంత రాజకీయ సమీకరణాల కోసం భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే ఖరారు చేయమని ట్రంప్‌పై ప్రధాని మోదీ ఒత్తిడి చేసి ఉంటారు. భారత్ – అమెరికా ట్రేడ్ డీల్ ఏకపక్షంగా ఉందని అందరికీ తెలిసిపోయింది. అమెరికా వస్తు, ఉత్పత్తుల కోసం భారత మార్కెట్‌ను తెరుస్తామని మోదీ సర్కారు పెద్దపెద్ద హామీలు ఇచ్చింది. కానీ అమెరికా వైపు నుంచి భారత్‌కు అలాంటి హామీలేం లభించలేదు. ఈ ట్రేడ్ డీల్‌కు ప్రతిగా రష్యా నుంచి చమురును కొనడాన్ని ఆపేస్తామని భారత్ హామీ ఇచ్చిందని అమెరికా అంటోంది.దీనిపైనా ఇప్పటిదాకా మోదీ సర్కారు దేశ ప్రజలకు స్పష్టతను ఇవ్వలేదు” అని జైరాం రమేశ్ చెప్పారుచైనాకు ప్రధాని మోదీయే క్లీన్‌చిట్ ఇచ్చారు“గల్వాన్ లోయలో చైనా–భారత్ సైనిక ఘర్షణ జరిగాక, 2020 జూన్ 19న చైనాకు క్లీన్ చిట్ ఇచ్చేలా ప్రధాని మోదీ ప్రకటన చేశారు. గల్వాన్ లోయలో చైనా సైనికులతో పోరాడుతూ 20 మంది మర్చిపోయినట్టుగా భారత ప్రధాని వ్యవహరించారు. మోదీ బాధ్యతారహిత ప్రకటన వల్లే చైనాతో జరిగిన చర్చల్లో భారత్ బలంగా వాణిని వినిపించలేకపోయింది. చైనా షరతుల ప్రకారమే సరిహద్దు నిర్వహణ మార్గదర్శకాలను అమల్లోకి తేవాల్సి వచ్చింది. మోదీ సర్కారు విదేశాంగ విధాన వైఫల్యాల వల్ల భారతదేశం భారీ మూల్యాన్ని చెల్లించుకుంటోంది” అని జైరాం రమేశ్ తెలిపారు.

# బుర్జ్ ఖలీఫాకు ఇన్సూరెన్స్ ఉందా ఇరాన్ దాడి నేపథ్యంలో ఇన్సూరెన్స్‌పై చర్చ



**దుబాయ్:** అమెరికాకు చెందిన సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో అక్కడి ప్రముఖ బుర్జ్ ఖలీఫాపై కూడా ఇరాన్ క్షిపణుల ప్రయోగం జరిగింది. ఒకవేళ నిజంగా ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన బిల్డింగ్ అయిన బుర్జ్ ఖలీఫాపై దాడి జరిగితే పరిస్థితి ఏంటి..? ఆ బిల్డింగ్‌కు ఇన్సూరెన్స్ ఉందా..? ఈ అంశంపై ఇప్పుడో ఆసక్తికర చర్చ జరుగుతోంది. స్థానిక మీడియా నుంచి అందుతున్న సమాచారం ప్రకారం బుర్జ్ ఖలీఫాకు ఇన్సూరెన్స్ ఉంది.ఈ బిల్డింగ్ డెవలపర్ దీనికి ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. ఏదైనా డ్యామేజ్ జరిగితే వర్తించేలా ప్రాపర్టీ ప్రొటెక్షన్, పొలిటికల్ వయొలెన్స్‌కు సంబంధించి బుర్జ్ ఖలీఫాకు ఇన్సూరెన్స్ ఉంది. ఒక ప్రముఖ కంపెనీతో ఈ మేరకు ఒప్పందం ఉంది. తీవ్రవాద దాడులు, ఇతర దాడులు, ముప్పు నుంచి ఇన్సూరెన్స్ లభిస్తుంది. అయితే, అది పూర్తిగా లభిస్తుందా లేదా అనేది తెలియదు. ఈ బిల్డింగ్‌కు సంబంధించి డెవలపర్ చేసిన ఇన్సూరెన్స్ మాత్రమే కాకుండా అందులోని పలు అపార్ట్‌మెంట్ల ఓనర్లు, హోటల్స్, రెస్టారెంట్స్, ఆఫీసెస్ వంటి వాటి యాజమాన్యాలు కూడా సెపరేట్‌గా ఇన్సూరెన్స్ కలిగి ఉన్నారు. బుర్జ్ ఖలీఫా రీప్లేస్‌మెంట్ విలువ ఒరిజినల్ కన్నా ఎక్కువగా ఉండొచ్చని అంచనా. ఇలాంటి

# ఘనంగా ఏబిసి కిడ్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు..



**కరీంనగర్ :** ఏబీసీ కిడ్స్ ప్లే స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకలు కరీంనగర్ అల్కాపూర్ లోని శ్రద్ధ ఇన్ బాంకెట్ హాల్‌లో ఘనంగా జరిగాయి. చిన్నారుల ఆటపాటలతో, సాంస్కృతిక ప్రదర్శనలు,కరాటే ప్రదర్శనలు, స్కిట్‌లు, ఫ్యాన్సీ డ్రెస్ వాకింగ్ వినోదాత్మక ప్రదర్శనలతో సహా వివిధ రకాల రంగురంగుల కళ సాంస్కృతిక కార్యక్రమాలతో వార్షికోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితులు చిన్న జీయర్ స్వామి శిష్యులతో ,విశిష్ట అతిథుల సాంప్రదాయ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ లుపడిశెట్టి వసంతలక్ష్మి బూమయ్య ,మాసం గణేష్ , వెల్ది సర్పంచ్ పెంచాల కిషన్ రావు (మానకొండూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు), డాక్టర్లు మనీష్ , ఎజ్జగిరి శ్రీనివాస్ , రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మధుకర్, సదా చారి (ఎండి, సుమన్ టీవీ కరీంనగర్), సామాజిక కార్యకర్త రాము దంపేటి ప్రత్యేక విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. కరస్పాండెంట్ మనోజ్ కుమార్ వేడుకలో అతిథులందరినీ ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు.

## కేడిసిసి బ్యాంక్ సీఈఓ ఆధ్వర్యంలో బ్రాంచ్ పరిధిలోగల సంఘ సెక్రటరీలతో ఓవర్ డ్యూ లోన్స్ పై రివ్యూమీటింగ్ కార్యక్రమం



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 1**
పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున పెనుగంచిప్రోలు ప్రాథమిక వ్యవసాయ సొసైటీ బ్యాంకు కార్యాలయం నందు ఈరోజు న కేడిసిసి బ్యాంక్ సీఈఓ ఆధ్వర్యంలో బ్రాంచ్ పరిధిలోగల సంఘ సెక్రటరీలతో ఓవర్ డ్యూ లోన్స్ పై రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న చీఫ్ మేనేజర్ మరియు మేనేజర్ సూపర్వైజర్ మరియు సంఘ అధ్యక్షులు కర్ల వెంకట నారాయణ సంఘ సీఈవో మరియు సిబ్బంది పాల్గొన్నారు. బ్రాంచి పరిధిలో గల సహకార సంఘ సభ్యులు రైతులు వారు తీసుకున్న అప్పులు సకాలంలో చెల్లించి సంఘాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు వాయిదా మీరిన బాకీలపై చట్టపరమైన లీగల్ చర్యలు తీసుకొని వసూలు చేయబడునని, అని కూడా తెలిపినారు. కావున సంఘాలలో వాయిదా మీద సభ్యులు వారి బాకీలు వెంటనే చెల్లించగలరు

## చైతన్య నందన్ అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు





**ఎన్టీఆర్ జిల్లా మార్చి 1**
వత్సవాయి మండలం కంభంపాడు గ్రామానికి చెందిన తీగల పుల్లయ్య-కృష్ణకుమారి మనుమడు చైతన్య నందన్ అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు, జడ్పిటిసి సభ్యులు యేసుపోగు దేవమణి-శ్రీనివాసరావు, మాచినేనిపాలెం గ్రామ సర్పంచ్ కర్నాటి నారాయణరెడ్డి, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, మండల ఎస్సీ సోషల్ మీడియా అనుబంధ విభాగల అధ్యక్షులు గుంటి బాబు, పత్తిపాటి నవీన్, పెనుగంచిప్రోలు గ్రామ యువజన విభాగం అధ్యక్షులు మల్లెబోయిన సైదులు, మాజీ ఎంపీటీసీ తీగల శంబయ్య, కురుకుల వెంకటరామయ్య, వేమిరెడ్డి నాగేశ్వరరెడ్డి, పిండిప్రోలు గోపినాద్, తదితరులు పాల్గొన్నారు

## నెమలి వేణుగోపాల స్వామి వారి తిరుణాల అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు







**ఎన్టీఆర్ జిల్లా మార్చి 1**
గంపలగూడెం మండలం నెమలి గ్రామంలోని ఉన్న శ్రీశ్రీ వేణుగోపాల స్వామి వారి తిరు కళ్యాణ తిరుణాల బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా ంగా వేణుగోపాలస్వామి వారి దేవస్థానం కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి సంధ్యారాణి మరియు పాలకమండలి చైర్మన్ కావురి శశిరేఖ మరియు పాలక మండల సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవం అంగరంగ వైభవంగా విద్యుత్ కాంతులతో అన్ని శాఖల అధికారు లతో ఏర్పాటు చేయబడటం జరిగింది ఈ కార్యక్రమంలోది.28/02/2026 నాడు. శనివారం అంకురార్పణ కార్యక్రమం ది.01/03/2026. ఆదివారం నాడు శేష వాహనం. ఎదుర్కొల. ఉత్సవం ది.02/03/2026 సోమవారం నాడు మన వైభోగం విద్యుత్ కాంతుల మధ్య. కళ్యాణ మహోత్సవ కార్యక్రమం రాత్రి 9 గంటల సమయం.ది.03/03/2026. మంగళవారం నాడు చంద్రగ్రహణం కారణము గా. ఉదయం 9 గంటల ఆలయం మహద్వారంలో మోయబడును. తిరిగి మరుసుకున్నాడు అనగా ది.04/03/2026. బుధవారం నాడు. రథోత్సవం. చక్రస్థానం. పల్లకి ఉత్సవం. తెప్పోత్సవం. కార్యక్రమం నిర్వహించు. 05/03/2026. గురువారం నాడు. పుష్పయోగం. పవళింపు సేవ కార్యక్రమం నిర్వహించబడునని ఆలయ సహాయ కమి ర్ మరియు కార్యనిర్వహణ అధికారి. నేల సంధ్యా. మరియు చైర్మన్ కావూరి.శశిరేఖ. మరియు పాలక మండల సభ్యులు. గరుడేపల్లి వెంకటరమణ. మనుబోలు వెంకటేశ్వరరావు. తూటారి పూర్ణచంద్రావు. మల్కాపురం రామకృష్ణ. మరియు తిరునాఘరి. గోపాలచార్యులు-ఉప ప్రధాన అర్చకులు మరియు ఎక్స్ అఫీషియో సభ్యులు తెలియపరిచి నారు కావున వేదమంది తెలుగు రాష్ట్రాల ప్రజలు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకుని తిరుణాల మహోత్సవాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నారు

# గర్భాశయ క్యాన్సర్ రహిత భారత నిర్మాణం సాధ్యమా !

**(కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఉచిత హెచ్‌పివి టీకా ఉద్యమ కార్యాచరణ" శుభ సందర్భంగా)**

భారతదేశవ్యాప్తంగా నేడు 14 - 15 ఏండ్ల వయస్సు కలిగిన కౌమార బాలికలు 1.15 కోట్లు ఉన్నారు. దేశం నుంచి గర్భాశయ క్యాన్సర్‌ను తరిమేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా "హెచ్‌పివి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) టీకా"లను 14 ఏండ్లు దాటిన బాలికలను గుర్తించి ఉచితంగా అందించడం జరగడం హర్షదాయకం. భారత ప్రభుత్వం సదుద్దేశంతో చేపట్టిన ఈ కార్యాచరణతో కౌమార దశ బాలికల ఆరోగ్య రక్షణకు ఖరీదైన టీకాలను ఉచితంగా అందించడం ద్వారా వారి జీవితకాలంలో ప్రమాదకర గర్భాశయ క్యాన్సర్ నుంచి విముక్తి కలుగుతుంది. కోటి మంది కౌమార బాలికలను గుర్తించి 90 రోజుల్లో హెచ్‌పివి టీకాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్యశాలలు, ప్రైమరీ హెల్త్ కేంద్రాలు) ఉచితంగా ఇవ్వడం ముదావహం. హెచ్‌పివి టీకాలను అందిస్తున్న 160 దేశాల జాబితాలో భారత్ చేరడం ఆనందదాయకం. 2006 నుంచి ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్ల టీకాలను ఇవ్వడం జరిగింది. సాధారణంగా ఒకరి చర్మం నుంచి మరొకరి చర్మం ద్వారా లేదా లైంగిక సంబంధాల వల్ల హెచ్‌పివి వైరస్ సోకుతుంది కాబట్టి 14 ఏండ్ల వయస్సు కలిగిన బాలికలకు జీవితకాల రక్షణగా ఈ టీకాలు ఉపయోగపడతాయి.

డిజిటల్ జీవనశైలిలో ఆరోగ్య సురక్ష :
మహిళల ప్రాణాలను హరిస్తున్న "గర్భాశయ క్యాన్సర్" లేదా "సర్వైకల్ క్యాన్సర్" నివారణ దిశగా ఆలస్యంగానైనా పటిష్ట అడుగులు పడడం సంతోషదాయకం. నేటి డిజిటల్ కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ మార్పులు, కోరలు చాస్తున్న కాలుష్యం లాంటి కారణాలతో మహిళలను గర్భాశయ క్యాన్సర్ భూతం భయపెడుతోంది. దేశంలో మహిళల క్యాన్సర్లలో 2వ స్థానంలో గర్భాశయ క్యాన్సర్ ఉన్నది. భారతదేశంలో ప్రతి ఏటా దాదాపు 80,000 కొత్త క్యాన్సర్ కేసులు నమోదు కావడం, ప్రతి ఏటా సగటున 42,000 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడి మరణించడం నమోదు అవుతున్నది. రాబోయే ఏండ్లలో మరో 10 శాతం వరకు ఈ ప్రాణాంతక కేసులు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. హెచ్‌పివి వైరస్ వల్ల సంక్రమించే గర్భాశయ క్యాన్సర్‌ను అంతం చేయడానికి హెచ్‌పివి టీకాలు దోహదపడపతున్నాయి. ఈ టీకా ఉద్యమంలో భాగంగా 14 ఏండ్లు నిండి 15 ఏండ్ల లోపు వయస్సు ఉన్న కౌమార బాలికలకు అందరికీ ఈ టీకాలను ఉచితంగా అందించడం జరుగుతున్నది. తెలంగాణలో దాదాపు 4 లక్షల బాలికలకు రాబోయే 3 మాసాల్లో ఈ టీకాలను ఉచితంగా ఇవ్వడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రైవేట్‌గా ఈ టీకా తీసుకోవడానికి రూ 3,000 - 4,000 ఖరీదు అవుతుంది. రానున్న మూడు నెలల్లో ఈ టీకాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇవ్వడం జరుగుతోంది. అప్పుడే 14 ఏండ్లు నిండిన ఆడ బిడ్డను గుర్తించి అందరికీ ఈ టీకాలను అందిద్దాం, గర్భాశయ క్యాన్సర్ రహిత మహిళా భారతాన్ని నిర్మిజద్దాం.

దేశవ్యాప్తంగా 90-రోజుల హెచ్‌పివి వ్యాక్సిన్ డ్రైవ్:
తల్లిదండ్రులు లేదా సంరక్షకుల అనుమతితో ఉచితంగా ఇచ్చే ఈ టీకాలకు ప్రత్యేక పేర్ల నమోదు అవసరం ఉండదు. టీకాలు తీసుకునే బాలికలు తమ వయస్సు ధ్రువీకరణ పత్రాలను సమర్పించడం తప్పనిసరి అవుతుంది. భారత్‌లో చేపట్టిన ఈ టీకాలను ప్రస్తుతం ఒక డోసుగా ఇస్తున్నారు. కొన్ని దేశాల్లో రెండు లేదా మూడు డోసుల టీకాలను కూడా ఇవ్వడం జరుగుతోంది. సమర్థవంతంగా పని చేస్తున్న హెచ్‌పివి టీకాలను మన కౌమార దశ బాలికలకు అందించడం మన కనీస కర్తవ్యం. ప్రాణాంతక గర్భాశయ క్యాన్సర్‌ను ఆదిలోనే తుంచేయడానికి క్వాడ్రవాలెంట్ గార్డసిల్ టీకాను ప్రస్తుతం ఉపయోగిస్తున్నారు. హెచ్‌పివి టీకాలు ఒక శాశ్వత సమాధానంగా గుర్తించాలి. దాదాపు 93 నుంచి 100 శాతం ప్రభావాన్ని చూపిస్తున్న ఈ టీకా రానున్న రోజుల్లో భారతీయ మహిళలకు ఒక వరంగా మారనుంది. వైరస్ బారిన పడకముందా 14 ఏండ్ల కౌమార బాలికలకు ఈ టీకా ఇవ్వడంతో రోగనిరోధక శక్తి పెరగడం, భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదం గణనీయంగా తగ్గడం జరుగుతుంది.చేతులు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకుందాం. ప్రమాదం రాకముందే జాగ్రత్తలు తీసుకుందాం. వైరస్ సోకక ముందే బాలికలకు టీకాలు ఇప్పిద్దాం. మన నేటి బాలికల ఉజ్వల భవిష్యత్తుకు ఆరోగ్య పునాదులు వేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# నేను మాట నిలబెట్టుకున్నా...కాంగ్రెస్ ను నిలదీయండి

**ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులేవి?**
**హామీలిచ్చి మోసం చేయడంలో కేసీఆర్ ను మించిపోయిన రేవంత్ రెడ్డి**
**గ్రామాలకు పైసలివ్వని కాంగ్రెస్ గాంధీ గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడం సిగ్గు చేటు**
**పంచాయతీ ఎన్నికలైన వెంటనే కేంద్రం గ్రామాలకు నిధులు మంజూరు చేసింది**
**గ్రామాల అభివృద్ధి పనులకు నయాపైసా ఇయ్యని రాష్ట్ర ప్రభుత్వం**
**వీళ్లా గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడేది**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్...**
**గన్నేరువరంలో ఏకగ్రీవమైన పీచుపల్లి గ్రామానికి రూ.10 లక్షల ప్రోత్సహకం అందజేసిన కేంద్ర మంత్రి**







**కరీంనగర్ :** బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకున్న గన్నేరువరం మండలంలోని పీచుపల్లి, కోహెడ మండంలోని విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలకు తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సహక నిధులు విడుదల చేశారు. ఈరోజు ఆయా గ్రామ పంచాయతీలకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామస్థుల సమక్షంలో ఆయా నిధుల సర్క్యులర్ కాపీలను గ్రామ సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ "భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తా. అభివృద్ధి చేస్తా. అయినా కొందరు బండి సంజయ్ ఏం తెచ్చారంటూ విమర్శలు చేస్తున్నారు. వాటిని నేను పట్టించుకోను. ఎందుకంటే నా లక్ష్యం గ్రామాలను అభివృద్ధి చేయడమే. ఎందుకంటే గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. వీటితోపాటు ప్రజల కోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తా."అని పునరుద్ఘాటించారు. అనంతరం పీచుపల్లికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సామ రాజిరెడ్డి, బీజేపీ స్థానిక నేతలకు తన ఎంపీ లాడ్స్ నుండి రూ.10 లక్షల ప్రోత్సాహక నిధుల సర్క్యులర్ కాపీని అందజేయడంతోపాటు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు."బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానని గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేను నిలబెట్టుకున్నా. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేస్తానని ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 1203 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఒక్కో పంచాయతీకి 10 లక్షల చొప్పున మొత్తం 120 కోట్ల 30 లక్షల రూపాయలు ఇవ్వాలి. కానీ ఇంతవరకు నయాపైసా ఇయ్యలే."అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు."హామీలిచ్చి మోసం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ సర్కార్ ను మించిపోయారు. కేసీఆర్ సైతం ఆనాడు ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీకి 5 నుండి 10 లక్షలదాకా ప్రోత్సాహక నగదు అందిస్తామని హామీ ఇస్తే... దాదాపు 2 వేలకుపైగటా గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు లేకుండా ఏకగ్రీవమయ్యాయి. కానీ చిల్లిగవ్వ ఇయ్యలే. ఈ రెండు పార్టీలు దొందూ దొందే. ప్రోత్సాహక నిధులు ఎందుకు ఇవ్వడం లేదనే అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలను కోరుతున్నా."అని పిలుపునిచ్చారు."రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి చిల్లిగవ్వ ఇవ్వడంలేదు. మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులివ్వాలని తిరిగి తిరిగి ఆత్మహత్యలు చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలే. ఈ ప్రభుత్వం అదే బాటలో నడుస్తోంది. బీజేపీ పోరాటాలకు, మాజీ సర్పంచుల ఆందోళనలకు తలొగ్గి వాయిదాల పద్ధతిలో పైసలిచ్చేం దుకు ముందుకొచ్చింది. మాజీ సర్పంచుల బిల్లులు సరే... గ్రామ పంచాయతీల అభివృద్ధికి పైసలేవి? కేంద్రం ఇప్పటి వరకు పంచాయతీల అభివృద్ధి కోసం దశల వారీగా దాదాపు వెయ్యి కోట్లకుపైగా నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో అంతో ఇంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. వీళ్లా గ్రామ స్వరాజ్యం....గాంధీ ఆశయాల గురించి మాట్లాడేది?"అని ఆ ప్రకటనలో విమర్శించారు.

# బిందువుగా మొదలై సింధువుగా మారినట్టు ఆర్ఎస్ఎస్ ప్రస్థానం...

**ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకారిణి పాక మురళి జి...**







**కరీంనగర్ :** బిందువుగా మొదలై సింధువుగా మారినట్టు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రస్థానం కొనసాగించి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ వాద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకారిణి పాక మురళి జి తెలిపారు. ఆదివారం రోజున ఆర్ఎస్ఎస్ తిమ్మాపూర్ ఖండ శాఖల సాంఘిక్ కార్యక్రమం నుస్తులాపూర్ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త గా హాజరైన ఆయన మాట్లాడుతూ జాతీయత భావనలతో స్ఫూర్తి పొందిన డాక్టర్ కేశవ్ బలిరాం హేడ్గేవార్ కొందరు యువకులతో కలిసి 1925 విజయదశమి రోజున నాగపూర్ లో ఆర్ఎస్ఎస్ ను ప్రారంభించారన్నారు. హిందూ సమాజంలో సౌశీల్యాన్ని పెంపొందించి జాతి నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం ""డాక్టర్ జి"గా ప్రసిద్ధి పొందిన హెడ్గే వార్ ఎంచుకున్న ఆశయమన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు దేశ హితం కోసమే పనిచేసిందన్నారు. స్వాతంత్రానంతరం ఆర్ఎస్ఎస్ మూడు సార్లు నిషేధానికి గురైందని , మహాత్మా గాంధీ హత్య అనంతరం, ఎమర్జెన్సీ కాలంలో, బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం నిషేధానికి గురైన సంస్థ శక్తి మంతమైందే తప్ప వెనుకంజ వేయలేదన్నారు. లక్షల శాఖలు నిర్వహిస్తూ తన భావజాలాన్ని దేశంలో మారుమూల ప్రాంతాల వరకు వ్యాపింప చేసుకుంటూ ముందు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముందు తిమ్మాపూర్ ఖండ, ఉపఖండ స్వయం సేవకులు సాంఘిక్ కార్యక్రమంలో పాల్గొని వ్యాయామం, క్రీడలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంత సమరసాత సహ కార్యకారిణి పుల్లూరి రామారావు, జిల్లా సేవా ప్రముఖ్ మొగిలి సంపత్ జీ, ఖండ కార్యవాహ, ఆవుల కుమార్ జి ,ధరిపెల్లి నరసింగరావు, కోయడ రవిచంద్ర,గగుల అజయ్, రాపర్తి శ్రీనివాస్ లతో పాటు తిమ్మాపూర్ స్వయం సేవకులు

# ట్రాఫిక్ పోలీసులకు బ్యారికేడ్లు అందజేత

**రామచంద్రాపురం,వార్తలు :**రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు అంకుర ఆసుపత్రి యాజమాన్యం తెల్లాపూర్ ట్రాఫిక్ పోలీసులకు ఆదివారం బ్యారికేడ్లు అందజేశారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర గారి రమణ మాట్లాడుతూ రేడియల్ రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వీటిని నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ప్రమాదాల నివారించడంలో భాగంగా అంకుర ఆసుపత్రి యాజమాన్యాన్ని బ్యారికేడ్లు ఇవ్వాలని కోరడం జరిగిందని తెలిపారు. వారు వెంటనే స్పందించి బ్యారికేట్లు ఇవ్వడం జరిగిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంకుర ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ .నవీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక సేవలో పాల్గొని 10 మందికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.తెల్లాపూర్: ప్రజా భద్రతను మెరుగుపరచే దిశగా టెనా (Tellapur Neighbourhood Association) చేసిన విజ్ఞప్తికి తక్షణ స్పందన ఇచ్చి విలువైన సహకారం అందించిన అంకురా హాస్పిటల్ మరియు డైరెక్టర్ డా. నవీన్ గారికి టెనా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.ఈ రోజు అంకురా హాస్పిటల్ స్పాన్సర్ చేసిన ట్రాఫిక్ బ్యారికేడ్లను ట్రాఫిక్ ఆర్ఐ అప్పల నాయుడు గారి సమక్షంలో కొల్లూరు ట్రాఫిక్ పోలీసులకు అధికారికంగా అందజేశారు. ఈ బ్యారికేడ్లు ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు దోహదపడటంతో పాటు తెల్లాపూర్ మరియు పరిసర ప్రాంతాల్లో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయనున్నాయి.సమాజ హిత కార్యక్రమాలకు బాధ్యతాయుత సంస్థగా ముందుకు వచ్చిన అంకురా హాస్పిటల్‌ను టెనా అభినందిస్తోంది. అలాగే రోడ్లపై క్రమశిక్షణ మరియు భద్రత కోసం కృషి చేస్తున్న ట్రాఫిక్ పోలీసు శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తోంది.సురక్షితమైన మరియు మెరుగైన తెల్లాపూర్ నిర్మాణంలో మనందరం కలిసి ముందుకు సాగుదాం.

# సాహిబ్‌జాదా ఫర్హాన్ వీరవిహారం.. శ్రీలంకపై సెంచరీతో 5 ప్రపంచ రికార్డులు బద్ధలు



టీ20 క్రికెట్ ప్రపంచంలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకే పేరు వినిపిస్తోంది.. అదే పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్. 2026 టీ20 వరల్డ్ కప్‌లో ఈ యువ బ్యాటర్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నాడు. తాజాగా శ్రీలంకతో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో ఫర్హాన్ ఆడిన ఇన్నింగ్స్ చరిత్రపుటల్లో నిలిచిపోతుంది. కేవలం 60 బంతుల్లోనే 100 పరుగులు చేసిన ఆయన, సిక్సర్ల సునామీతో పాత రికార్డులన్నింటినీ తుడిచిపెట్టేశాడు. కేవలం ఒకే మ్యాచ్‌తో ఐదు భారీ ప్రపంచ రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.ఒకే వరల్డ్ కప్‌లో రెండు సెంచరీలుటీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఒకే ఎడిషన్‌లో రెండు సెంచరీలు బాదిన మొదటి బ్యాటర్‌గా సాహిబ్‌జాదా ఫర్హాన్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు ఏ ఆటగాడికీ ఇది సాధ్యం కాలేదు. అంతేకాకుండా ఓవరాల్‌గా టీ20 వరల్డ్ కప్‌లలో అత్యధిక సెంచరీలు (2) చేసిన క్రిస్ గేల్ రికార్డును కూడా ఆయన సమం చేశాడు. ఫర్హాన్ ఫామ్ చూస్తుంటే ఈ రికార్డును త్వరలోనే తిరగరాసేలా ఉన్నాడు.

విరాట్ కోహ్లీ రికార్డు బద్ధలు2014 టీ20 వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లీ చేసిన 319 పరుగుల రికార్డును ఫర్హాన్ అధిగమించాడు. ప్రస్తుత 2026 టోర్నీలో ఫర్హాన్ ఇప్పటివరకు 383 పరుగులు చేసి, ఒకే టీ20 వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా అగ్రస్థానానికి చేరుకున్నాడు. రన్ మెషీన్ కోహ్లీ రికార్డును దాటడం అంటే మామూలు విషయం కాదు, కానీ ఫర్హాన్ దానిని చాలా సులువుగా చేసి చూపించాడు.

సిక్సర్ల కింగ్.. అత్యధిక సిక్సర్లుఈ వరల్డ్ కప్‌లో ఫర్హాన్ బ్యాట్ నుంచి ఇప్పటివరకు 18 సిక్సర్లు వచ్చాయి. ఇది కూడా ఒక వరల్డ్ రికార్డే. ఇంతకుముందు ఒకే వరల్డ్ కప్‌లో షిమ్రాన్ హెట్మెయర్, నికోలస్ పూరన్ చెరో 17 సిక్సర్లతో టాప్‌లో ఉండగా, ఇప్పుడు ఫర్హాన్ వారిని వెనక్కి నెట్టేశాడు. గ్రౌండ్ నలుమూలలా సిక్సర్లతో విరుచుకుపడుతూ బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నాడు.పాక్ తరపున రెండో భారీ స్కోరుశ్రీలంకపై చేసిన 100 పరుగులు, పాకిస్థాన్ తరపున టీ20 వరల్డ్ కప్‌లో నమోదైన రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు. 2014లో అహ్మద్ షెజాద్ చేసిన 111 పరుగుల రికార్డు మాత్రమే దీనికంటే ముందుంది. అదేవిధంగా, ఈ మ్యాచ్‌లో ఫకర్ జమాన్‌తో కలిసి ఫర్హాన్ 176 పరుగుల అద్భుత భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఇది టీ20 వరల్డ్ కప్ చరిత్రలోనే అతిపెద్ద పార్ట్‌నర్‌షిప్. గతంలో కివీస్ జోడీ టిమ్ సైఫర్ట్ -- ఫిన్ అలెన్ పేరిట ఉన్న 175 పరుగుల రికార్డును వీరు చెరిపివేశారు.సాహిబ్‌జాదా ఫర్హాన్ సృష్టిస్తున్న ఈ విధ్వంసం చూస్తుంటే, పాకిస్థాన్ సెమీస్ చేరకపోయినా వ్యక్తిగతంగా ఆయన ఈ టోర్నీలో ఒక లెజెండ్‌గా మారిపోయాడని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

# టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ సమరం షురూ



టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్ దశకు చేరుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన సూపర్-8 పోరాటాలు ముగియడంతో సెమీఫైనల్ బెర్తులు దాదాపు ఖరారయ్యాయి. ఇప్పటికే ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లు సెమీస్‌కు దూసుకెళ్లగా, తాజాగా న్యూజిలాండ్ కూడా తన స్థానాన్ని పదిలం చేసుకుంది. శనివారం పల్లెకెలె వేదికగా జరిగిన చావోరేవో పోరులో పాకిస్థాన్ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోవడంతో ఇంటిబాట పట్టింది. దీంతో కివీస్ జట్టుకు సెమీస్ ద్వారాలు తెరుచుకున్నాయి. ఈ క్రమంలో టోర్నీలో మొదటి సెమీఫైనల్ పోరు ఎవరెవరి మధ్య జరుగుతుందో క్లారిటీ వచ్చేసింది.శనివారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ సెమీస్ చేరాలంటే కనీసం 65 పరుగుల తేడాతో గెలవాల్సి ఉంది. కానీ, ఆ జట్టు కేవలం 5 పరుగుల స్వల్ప తేడాతోనే విజయం సాధించింది. దీనివల్ల నెట్ రన్ రేట్‌లో న్యూజిలాండ్‌ను అధిగమించలేకపోయింది. ఫలితంగా గ్రూప్-2 నుండి ఇంగ్లాండ్ మొదటి స్థానంలో, న్యూజిలాండ్ రెండో స్థానంలో నిలిచాయి. ఇక గ్రూప్-1లో అగ్రస్థానంలో ఉన్న సౌతాఫ్రికా, గ్రూప్-2లో రెండో స్థానంలో ఉన్న న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మొదటి సెమీఫైనల్ పోరు మార్చి 4వ తేదీన కోల్‌కతాలోని ప్రసిద్ధ ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరగనుంది.ఈ సెమీఫైనల్ మ్యాచ్ 11 ఏళ్ల క్రితం నాటి పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తోంది. 2015 వన్డే వరల్డ్ కప్ సెమీఫైనల్‌లో కూడా ఇప్పుడు మరోసారి సెమీస్‌లో తలపడుతుండటంతో సౌతాఫ్రికా పాత బాకీ తీర్చుకుంటుందా లేక కివీస్ మరోసారి పైచేయి సాధిస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. గత టీ20 వరల్డ్ కప్ రన్నరప్‌గా నిలిచిన సౌతాఫ్రికా ఈసారి కప్పు కొట్టాలనే పట్టుదలతో ఉంది.ఇక రెండో సెమీఫైనల్ మ్యాచ్ మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. గ్రూప్-2 టాపర్ అయిన ఇంగ్లాండ్ ఇప్పటికే ఈ రేసులో ఉంది. అయితే ఇంగ్లాండ్‌ను ఢీకొట్టే రెండో జట్టు ఏదో ఆదివారం (మార్చి 1) తేలిపోనుంది. భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరిగే నిర్ణయాత్మక పోరులో గెలిచిన జట్టు సెమీస్‌లో ఇంగ్లాండ్‌తో తలపడుతుంది. ఒకవేళ భారత్ గెలిస్తే, వరుసగా మూడో టీ20 వరల్డ్ కప్ సెమీస్‌లోనూ భారత్-ఇంగ్లాండ్ తలపడినట్లు అవుతుంది. 2022లో ఇంగ్లాండ్, 2024లో భారత్ గెలిచిన సంగతి తెలిసిందే. విచిత్రమేమిటంటే ఆ సెమీస్‌లో గెలిచిన జట్టే ఆ తర్వాత ఛాంపియన్‌గా నిలిచింది.

# పాక్, లంక మ్యాచ్‌లో ఫిక్సింగ్ కలకలం

ఐసీసీ మెన్స్ టీ20 ప్రపంచకప్ 2026 సూపర్ స్టేజ్‌లో పాకిస్థాన్, శ్రీలంక మ్యాచ్ తీవ్ర చర్చలకు దారితీసింది. పాకిస్థాన్ ఓపెనర్లు ఫఖార్ జమాన్ (ఖీుఒఝ్తుథీ్గఖఝఅ), ఫర్హాన్ కలిసి టీ20 వరల్డ్ కప్ చరిత్రలో తమ జట్టుకు అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. మొదటి వికెట్‌కు 170 పరుగులు జోడించి పటిష్ట ఆరంభం ఇచ్చారు.

మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ సెమీఫైనల్‌కు చేరాలంటే 65 పరుగుల తేడాతో గెలవాల్సిన పరిస్థితి. ప్రారంభంలో అది కష్టంగా కనిపించినా, ఆట మొదలైన తర్వాత కొన్ని సంఘటనలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి.ఐ=ూ ఘటనతో 'మ్యాచ్ ఫిక్స్' ట్రెండ్..

11వ ఓవర్‌లో జరిగిన ఒక సంఘటన అభిమానులను ఆగ్రహానికి గురిచేసింది. దసున్ షనకా ) స్పష్టమైన ఎడ్జ్ ఉన్నప్పటికీ రివ్యూ తీసుకోకపోవడం చర్చనీయాంశమైంది.వైడ్‌గా విసిరాడు. ఫఖర్ జమాన్ దాన్ని ఆడేందుకు ప్రయత్నించినా బంతిని మిస్ చేశాడు. వికెట్ కీపర్ ఎడ్జ్ ఉందని నమ్మినా, కెప్టెన్ రివ్యూ తీసుకోలేదు. రీప్లేలో స్పష్టమైన స్పైక్ కనిపించడంతో అభిమానులు షాక్‌కు గురయ్యారు. వెంటనే సోషల్ మీడియాలో "మ్యాచ్ ఫిక్స్" హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయ్యింది.క్యాచ్‌లు వదలడం, ఫీల్డింగ్ లోపాలు..డీఆర్ఎస్ ఘటన మాత్రమే కాదు. ఆ తర్వాత కూడా శ్రీలంక ఫీల్డర్లు సులభమైన క్యాచ్‌లను వదిలేశారు. దనిత్ వెల్లలాగే (ఐఐఅథ్ష్ట ఔవశ్రీశ్రీఖశ్రీఖస్త్రవ) సాహిబ్‌జాదా ఫర్హాన్ ఇచ్చిన సులభమైన అవకాశం చేజార్చగా, చరిత్ అసలంకా (జష్ఘుతీథ్ష్ట ాాయిఖశ్రీఖఅఝ) కూడా సాధారణ క్యాచ్‌ను పట్టుకోలేకపోయాడు.ఇవి అన్నీ కలిసి అభిమానుల ఆగ్రహానికి కారణమయ్యాయి. కొందరు ఐసీసీ




దర్యాప్తు చేయాలనిిమాండ్ చేశారు. మరికొందరు ఆదాయం, హోస్టింగ్ హక్కుల కోసం ఉద్దేశపూర్వకంగా ఓడుతున్నారని ఆరోపణలు చేశారు.చెడు ఆరంభం తర్వాత శ్రీలంక పోరాటం.15 ఓవర్లకు పాకిస్థాన్ 163/0తో భారీ స్కోర్ వైపు దూసుకెళ్తోంది. నిపుణులు 250o స్కోర్ సాధ్యమని అంచనా వేశారు.

అయితే చివరి ఐదు ఓవర్లలో శ్రీలంక బౌలర్లు గట్టిగా పుంజుకుని 34 పరుగులకే 8 వికెట్లు తీశారు.ఫలితంగా పాకిస్థాన్ 20 ఓవర్లకు 212/8కే పరిమితమైంది. దిల్షాన్ మధుశంక ) 4 ఓవర్లలో 3/33 గణాంకాలతో మెరిశాడు. అయితే పాకిస్థాన్ తరపున ఫర్హాన్ శతకం సాధించి టోర్నీలో ఒకే ఎడిషన్‌లో రెండు సెంచరీలు చేసిన తొలి ఆటగాడిగా నిలిచాడు.సెమీఫైనల్ సమీకరణం..ఇప్పుడీ మ్యాచ్‌లో పాకిస్థాన్ సెమీస్ చేరాలంటే శ్రీలంకను 147 పరుగుల లోపే ఆపాలి. అలా జరిగితేనే నెట్ రన్‌రేట్‌లో ముందంజ వేసి తదుపరి దశకు చేరగలదు.

# మీరు లోన్ ఈఎంఐ చెల్లించకుంటే ఎంత పెనాల్టీ పడుతుంది?




బ్యాంకు పర్సనల్ లోన్, హోమ్ లోన్ తీసుకుంటే క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించడం తప్పనిసరి ఒక వేళ చెల్లించని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. అయితే మీరు ఒక నెల పాటు మీ గృహ రుణ జువీ×ని సకాలంలో చెల్లించలేకపోతే భయపడాల్సిన అవసరం లేదు. ఇది తరచుగా జీతం ఆలస్యం, ఊహించని ఖర్చులు లేదా వైద్య అత్యవసర పరిస్థితుల కారణంగా జరుగుతుంది. జువీ× గడువు తేదీ ముగిసిన వెంటనే బ్యాంక్ వ్యవస్థ మీ ఖాతాను గడువు ముగిసినట్లు చూపించడం ప్రారంభిస్తుంది. ప్రారంభంలో మీకు టెక్స్ట్ సందేశం లేదా ఇమెయిల్ ద్వారా రిమైండర్ అందుతుంది. ఆలస్యం మరికొన్ని రోజులు కొనసాగితే బ్యాంక్ కలెక్షన్ బృందం కాల్ చేసి కారణాన్ని విచారించవచ్చు.


ఈ ఆలస్యానికి బ్యాంక్ ఆలస్య చెల్లింపు ఛార్జీ లేదా జరిమానా వడ్డీని విధిస్తుంది. ఈ మొత్తం బ్యాంక్, రుణ ఒప్పందాన్ని బట్టి మారుతుంది. ఇది సాధారణంగా బాకీ ఉన్న జువీ×పై అదనపు వడ్డీగా జోడిస్తారు. ఆలస్యం ఎంత ఎక్కువగా ఉంటే ఛార్జ్ అంత ఎక్కువగా ఉంటుంది. ఆలస్యం జరిగితే వీలైనంత త్వరగా చెల్లించడం మంచిది.ఇది కూడా చదవండి: ఒక బ్యాంకులో ఎన్ని లక్షలు ఉంచాలో మీకు తెలుసా..? నియమాలు ఏంటిఒకే ఒక్క జువీ× ఆలస్యం వల్ల తమ క్రెడిట్ స్కోరు తగ్గుతుందని ప్రజలు తరచుగా భయపడతారు. అయితే బ్యాంకులు సాధారణంగా జువీ× 30 రోజుల కంటే ఎక్కువ ఆలస్యం అయితే మాత్రమే క్రెడిట్ బ్యూరోలకు సమాచారాన్ని నివేదిస్తాయి. మీరు ఒక నెలలోపు బ్యాలెన్స్‌ను తిరిగి చెల్లిస్తే దాని ప్రభావం పెద్దగా ఉండదు. అయితే, జువీ×లు పదే పదే ఆలస్యం అయితే, మీ జ×దీ×ూ స్కోరు వేగంగా పడిపోవచ్చు. భవిష్యత్తులో కొత్త రుణం పొందడం కష్టమవుతుందిబ్యాంకు ఆ ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకోగలదా?ఈఎంఐ మిస్ అయిన వెంటనే ఇంటిని లీగల్ నోటీసు లేదా స్వాధీనం చేసుకోవు. బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం.. వరుసగా 90 రోజులు చెల్లింపులు చేయకపోతేనే రుణాన్ని చీూాగా పరిగణించాలి. అప్పుడే తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభమవుతాయి. దీని అర్థం ఒక నెల పాటు చెల్లించకపోవడం వల్ల మీ ఇల్లు కోల్పోయే ప్రమాదం ఉండదు. కానీ నిరంతర నిర్లక్ష్యం ఖరీదైనది కావచ్చు.అటువంటి పరిస్థితిలో ఏమి చేయాలి?మీరు జువీ× మిస్ అయి ఉంటే మీ బ్యాంకును సంప్రదించి కారణాన్ని వివరించండి. జరిమానాతో సహా మొత్తాన్ని వీలైనంత త్వరగా తిరిగి చెల్లించడానికి ప్రయత్నించండి. సమస్య కొనసాగితే మీరు బ్యాంకుతో రీషెడ్యూల్ లేదా మారటోరియం వంటి ఆప్షన్‌ల గురించి బ్యాంకు సిబ్బందితో చర్చించవచ్చు.

# క్రెడిట్ కార్డు యూజర్లకు అలర్ట్ బిల్లుగా ముందుగా కడితే ఏం అవుతుంది?




ఈ రోజుల్లో క్రెడిట్ కార్డులు దాదాపు ప్రతి ఒక్కరు వాడుతున్నారు. కానీ నెలవారీ బిల్లు జనరేట్ అయిన వెంటనే, ఒక పెద్ద ప్రశ్న తలెత్తుతుంది. స్టేట్‌మెంట్ అందిన వెంటనే బిల్లు చెల్లించాలా, లేదా గడువు తేదీ వరకు వేచి ఉండటం మంచిదా? బిల్లు చెల్లింపు సమయం మీ క్రెడిట్ స్కోర్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది కాబట్టి ఈ గందరగోళం తరచుగా వినియోగదారులలో కొనసాగుతుంది. ఈ విషయంలో సరైన దశలను, అది మీ ఆర్థిక జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో చూద్దాం..మీ ఇమెయిల్ లేదా ఫోన్‌లో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ సందేశం వచ్చినప్పుడు, చాలా మంది గడువు తేదీ వరకు వేచి ఉంటే వారి జ×దీ×ూ స్కోరు పడిపోతుందేమో అని ఆందోళన చెందుతారు. వాస్తవం ఏమిటంటే మీరు స్టేట్‌మెంట్ వచ్చిన వెంటనే చెల్లించాలా లేదా గడువు తేదీలోపు మీ బిల్లును చెల్లించడానికి గ్రేస్ పీరియడ్‌ని ఉపయోగించాలా అనేది మీ క్రెడిట్ స్కోరుకు పట్టింపు లేదు. మీ చెల్లింపు బ్యాంకు నిర్దేశించిన గడువులోపు జరిగితే, మీ ఆర్థిక రికార్డు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. మీ ఆర్థిక సౌలభ్యం, నగదు లభ్యతను బట్టి మీరు ఏదైనా ఎంపికను ఎంచుకోవచ్చుగడువు తేదీ వరకు వేచి ఉండటంలో తప్పు లేదు, కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ గడువు దాటితే, మీకు నిజమైన ఇబ్బంది మొదలవుతుంది. బ్యాంకు గడువు తర్వాత చెల్లింపు చేయడం ఆలస్య చెల్లింపుగా పరిగణించబడుతుంది. ఇది మీ మొత్తం క్రెడిట్ చరిత్రను తీవ్రంగా దెబ్బతీసే తీవ్రమైన తప్పు. మీ జ×దీ×ూ స్కోరు దెబ్బతిన్న తర్వాత, భవిష్యత్తులో గృహ రుణం, కారు రుణం లేదా కొత్త కార్డు పొందడం చాలా కష్టం అవుతుంది. అందువల్ల, బిల్లులను సకాలంలో చెల్లించడం ఆర్థిక ప్రాధాన్యతగా చేసుకోవడం చాలా ముఖ్యం.క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లలో ఎల్లప్పుడూ రెండు రకాల మొత్తాలు కనిపిస్తాయి. మొత్తం బకాయి, కనీస బకాయి. కనీస మొత్తాన్ని లేదా కనీస బకాయిని చెల్లించడం వల్ల బ్యాంకు జరిమానాలను నివారించవచ్చని, వారి శ్రేయస్సును నిర్ధారిస్తుందని ప్రజలు తరచుగా అనుకుంటారు. అయితే ఆర్థిక దృక్కోణం నుండి, ఇది ఒక పెద్ద ఉచ్చు అని నిరూపించబడింది. మిగిలిన మొత్తం అంటే కనీస మొత్తం, వచ్చే నెలకు ముందుకు తీసుకెళ్లబడుతుంది. బ్యాంకులు దానిపై గణనీయమైన వడ్డీని వసూలు చేస్తాయి. ఈ అలవాటు క్రమంగా గణనీయమైన అప్పుకు దారితీస్తుంది. మీ క్రెడిట్ స్కోర్‌పై దాని ప్రతికూల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఎల్లప్పుడూ పూర్తి బిల్లును చెల్లించండి.

# గోల్డ్ లోన్ / పర్సనల్ లోన్.. ఏది తీసుకుంటే మంచిది?



ఎమర్జెన్సీగా డబ్బు అవసరం వచ్చినప్పుడు గోల్డ్ లోన్ తీసుకోవాలా? లేదా పర్సనల్ లోన్ తీసుకోవాలా? అనే డౌట్ చాలామందిలో కనిపిస్తోంది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ లోన్ తీసుకోవాలి అనేది వ్యక్తిగత పరిస్థితులు, అవసరాలపై ఆధారపడి ఉంటుందని అంటున్నారు. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..గోల్డ్ లోన్ విషయంలో ప్రధాన ప్రయోజనం తక్కువ వడ్డీ రేటు. బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకోవడం వల్ల బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు తక్కువ రిస్క్‌గా భావిస్తాయి. అందువల్ల పర్సనల్ లోన్‌తో పోలిస్తే వడ్డీ సాధారణంగా తక్కువగా ఉంటుంది. అదనంగా గోల్డ్ లోన్ త్వరగా మంజూరు అవుతుంది, క్రెడిట్ స్కోర్ ప్రభావం తక్కువగా ఉంటుంది. అత్యవసరంగా తక్కువ ఖర్చుతో డబ్బు అవసరమైనప్పుడు ఇది అనుకూలంగా ఉంటుంది. అయితే బంగారం తాకట్టు పెట్టాల్సి ఉండటం ప్రధాన లోపంగా నిపుణులు చెబుతున్నారు. చెల్లింపులు ఆలస్యమైతే బంగారం వేలం వేయబడే ప్రమాదం ఉంటుంది.మరోవైపు పర్సనల్ లోన్ పూర్తిగా అన్‌సెక్యూర్డ్ రుణం. ఎలాంటి తాకట్టు అవసరం లేకుండా బ్యాంకులు మంజూరు చేస్తాయి. అందువల్ల బంగారం లేదా ఆస్తి లేకున్నా తీసుకోవచ్చు. వినియోగంలో కూడా పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. కానీ దీనిపై వడ్డీ రేటు సాధారణంగా ఎక్కువగా ఉంటుంది. క్రెడిట్ స్కోర్ బలంగా లేకపోతే రుణం మంజూరు కావడం కష్టమవుతుంది లేదా వడ్డీ మరింత పెరుగుతుంది.నిపుణుల సూచన ప్రకారం, తక్కువ వడ్డీతో త్వరగా రుణం కావాలనుకునే వారు, బంగారం అందుబాటులో ఉన్న వారు గోల్డ్ లోన్ వైపు మొగ్గు చూపవచ్చు. అయితే తాకట్టు పెట్టడానికి బంగారం లేకపోతే లేదా ఆస్తిని రిస్క్‌లో పెట్టాలనిపించకపోతే పర్సనల్ లోన్ సరైన ఎంపిక అవుతుంది. మొత్తంగా అవసరం, తిరిగి చెల్లించే సామర్థ్యం, వడ్డీ భారం వంటి అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవడం ఉత్తమమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# సందీప్ రెడ్డి వంగాకు మెసేజ్ చేసి పిచ్చోడిని అయిపోయా




బిగ్ బాస్ తెలుగు ఐదవ సీజన్‌లో పాల్గొన్న నటుడు ఆదిత్య ఓం, తన సినీ ప్రయాణం, బిగ్ బాస్ అనుభవాలు, దర్శకులతో పని చేయడానికి ఆయన అనుసరిస్తున్న ప్రత్యేకమైన పద్ధతి గురించి ఒక ఇంటర్వ్యూలో వివరించారు. బిగ్ బాస్ హౌస్‌లో తన అనుభవం గురించి మాట్లాడుతూ, ఆదిత్య ఓం మొదట ఒత్తిడికి గురయ్యానని తెలిపారు. తాను హోంవర్క్ చేయకుండానే హౌస్‌లోకి ప్రవేశించానని, మొదటి కొన్ని వారాల్లో గేమ్ అర్థం కాలేదని పేర్కొన్నారు. లోపల ఉన్నప్పుడు బయటపడాలనే ఆలోచన మాత్రమే ఉండేదని, తోటి కంటెస్టెంట్లు చాలా చిన్నవారు కావడంతో వారితో పోటీ పడటం సముచితం కాదని భావించానని చెప్పారు. అయితే, బిగ్ బాస్ తర్వాత తోటి కంటెస్టెంట్లైన సోనియా, నిఖిల్, శేఖర్, బేబక్క, సీతా, మణికంఠ వంటి వారితో మంచి సంబంధాలను కొనసాగిస్తున్నానని, వారి సినిమా ఫంక్షన్లకు కూడా హాజరవుతున్నారని తెలిపారు. బిగ్ బాస్ ముగిసిన తర్వాత, కంటెస్టెంట్లకు బిగ్ బాస్‌ను మరిచిపోయి తమ కెరీర్‌పై దృష్టి పెట్టాలని సలహా ఇచ్చానని, ఎవరూ ఇంటికి వచ్చి అవకాశాలు ఇవ్వరని, స్వయంగా ప్రయత్నించాలని సూచించానని చెప్పారు. 25 సంవత్సరాలుగా పరిశ్రమలో ఉన్నప్పటికీ, తెలుగు, తమిళం, హిందీ చిత్రాల కోసం ఇప్పటికీ ఆడిషన్లు ఇస్తానని చెప్పారు. దర్శకులకు మెసేజ్‌లు పంపి వారిని పిచ్చోళ్లని చేస్తానని, ఎందుకంటే మరో మార్గం లేదని ఆయన అన్నారు. ఆత్మగౌరవం అడ్డు వస్తుందా అని అడిగినప్పుడు, సినీ పరిశ్రమలో ప్రతి ఒక్కరూ "బెగ్గర్" అని, ప్రతి ఒక్కరూ ఉన్నతమైన వారితో పని చేయాలనుకుంటారని, దీన్ని ఆత్మగౌరవంగా కాకుండా సినిమా పట్ల అభిరుచిగా చూడాలని అన్నారు.ప్రస్తుతం ఆయన రాజమౌళి, సుకుమార్, బోయపాటి శ్రీను, సందీప్ రెడ్డి వంగా వంటి ప్రముఖ దర్శకులతో పని చేయాలని ఆశిస్తున్నారు. ముఖ్యంగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోయే స్పిరిట్ చిత్రంలో అవకాశం కోసం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజ్‌లు పంపుతున్నట్లు, దాన్నే ఆయన "ట్రోలింగ్" అని పేర్కొన్నారు. వంగా నుండి ఒక చిన్న స్పందన వస్తే చాలని, "ఒక అంగుళం ఇస్తే, ఆరు అడుగులు తీసుకుంటాను" అని అన్నారు. బోయపాటి శ్రీనుతో రెండేళ్లుగా ప్రయత్నిస్తున్నానని, మంచి పాత్ర ఇస్తే తప్ప ఇవ్వనని ఆయన చెప్పారని తెలిపారు. ఈ రోజుల్లో దర్శకులను కలవడం 20 ఏళ్ల క్రితం కంటే చాలా కష్టమని, మేనేజర్లు, స్టాఫ్, బౌన్సర్ల వంటి "బ్యారియర్‌లు" పెరిగాయని ఆయన వాపోయారు. అయితే, తన ప్రయత్నాలను కొనసాగిస్తానని,

# విద్యార్థులకు మంచు మనోజ్ విలువైన సలహా



ఆడంబరాల కోసం అప్పులు చేయవద్దంటూ ఆయన చెప్పిన మాటలు యువతలో కొత్త ఆలోచనలను రేకెత్తిస్తున్నాయి. ఆయన మాటల్లో వేగం ఉంటుంది.. చేతల్లో ఉత్సాహం ఉంటుంది. మంచు కుటుంబం నుండి వచ్చిన ఈ హీరో తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని సంపాదించుకున్నాడు. తాజాగా ఒక యూనివర్సిటీ ఈవెంట్‌కు అతిథిగా వెళ్లిన ఆయన, స్టేజీపై తన జేబులో నుండి ఒక ఐఫోన్ తీసి అందరికీ చూపించాడు. ఆ ఫోన్ వెనుక ఉన్న ఒక చిన్న రహస్యాన్ని బయటపెడుతూ, నేటి తరం యువత విలాసాల కోసం ఎలా తప్పుదారి పడుతున్నారో కళ్లకు కట్టినట్లు వివరించాడు. తన ఫోన్ కవర్ వెనుక దాగి ఉన్న జీవిత సత్యాన్ని పంచుకున్న ఆ హీరో మరెవరో కాదు.. మంచు మనోజ్.పాత ఫోన్.. కొత్త కవర్విశ్వవిద్యాలయ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనోజ్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. ఆయన ఇప్పటికీ పాత మోడల్ ఐఫోన్‌నే వాడుతున్నాడట. కానీ దానికి మాత్రం లేటెస్ట్ ఆ్రష్ఠశీఅవ 17 ్రాతీశీ ఎఱఞ కవర్ వేసి మేనేజ్ చేస్తున్నట్లు సరదాగా చెప్పాడు. "చూశారా.. లోపల పాత ఫోన్ ఉన్నా, బయటకు కొత్తదిలా కనిపిస్తోంది. కేవలం ఇతరుల మెప్పు కోసం, సమాజంలో గొప్పలు చెప్పుకోవడం కోసం కొత్త ఫోన్లు కొనాల్సిన అవసరం లేదు. ఉన్నదానితో తృప్తి పడటం నేర్చుకోవాలి" అని ఆయన సూచించారు.విలువైన జీవిత పాఠం..గౌరవం అనేది మనం వాడే ఖరీదైన వస్తువుల వల్ల రాదని, మనం చేసే పనుల వల్ల మాత్రమే వస్తుందని మనోజ్ స్పష్టం చేశారు. "ఎవరినో ఇంప్రెస్ చేయడం కోసం అప్పులు చేసి విలాసవంతమైన వస్తువులు కొనకండి. డబ్బును వృథా చేయకుండా భవిష్యత్తు కోసం పొదుపు చేయండి" అంటూ యువతకు హితబోధ చేశారు. ఆడంబరాలకు పోఈ పాన్ ఇండియా చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇందులో మారియా ర్యబోషప్క కథానాయికగా నటిస్తోంది. నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రీల్ లైఫ్ లోనే కాదు, రియల్ లైఫ్ లో కూడా మంచు మనోజ్ ఒక మంచి సందేశాన్ని ఇచ్చి అందరి మనసు గెలుచుకున్నారు. ఆడంబరాల కంటే వ్యక్తిత్వమే ముఖ్యమని మనోజ్? నిరూపించారు.

# ఆ అందమేంటండీ బాబూ.. హీరోయిన్లు సైతం సైడ్ అయ్యేలా ఉన్నారుగా



ఈమధ్య కాలంలో సినీతారల కంటే ఎక్కువగా సీరియల్ నటీన టులకే ఫాలోయింగ్ ఉంటుంది. ఈమధ్య కాలంలో బుల్లితెరపై పక్క రాష్ట్రాల తారలు సందడి చేస్తున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్ అంటే ఠక్కున కన్నడ తారలే గుర్తుకు వస్తుంటారు. కానీ ఇప్పుడు ఒక తెలుగమ్మాయి మాత్రం స్మాల్ స్క్రీన్ పై తనదైన ముద్ర వేస్తుంది. ఇంతకీ అమ్మడు ఎవరో గుర్తుపట్టారా.. ?ప్రస్తుతం బుల్లితెరపై సీరియల్ హీరోయిన్ల కంటే ఎక్కువగా విలన్లకే ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టార్ హీరోయిన్లను మించిన ఫిట్నెస్, గ్లామర్ లుక్స్ తో స్మాల్ స్క్రీన్ పై సత్తా చాటుతున్నారు కొందరు ముద్దుగుమ్మలు. అందులో గాయత్రి సింహాద్రి ఒకరు. ఈ పేరు చెబితే తెలుగు అడియన్స్ అస్సలు గుర్తుపట్టలేరు. ప్రస్తుతం బుల్లితెరపై సీరియల్ హీరోయిన్ల కంటే ఎక్కువగా విలన్లకే ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టార్ హీరోయిన్లను మించిన ఫిట్నెస్, గ్లామర్ లుక్స్ తో స్మాల్ స్క్రీన్ పై సత్తా చాటుతున్నారు కొందరు ముద్దుగుమ్మలు. అందులో గాయత్రి సింహాద్రి ఒకరు. ఈ పేరు చెబితే తెలుగు అడియన్స్ అస్సలు గుర్తుపట్టలేరు. గాయత్రి సింహాద్రి అలియాస్ జ్యోత్స్న. ఈ పేరు చెబితే ఠక్కున గుర్తుపట్టేస్తారు. కార్తీక్ దీపం 2 సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. అచ్చ తెలుగమ్మాయి.. బుల్లితెరపై విలనిజంతో ఔరా అనిపిస్తుంది. మరోవైపు గ్లామర్ ఫోటోషూట్లతో నెటిజన్లను కట్టిపడేస్తుంది ఈ ముద్దుగుమ్మ. గాయత్రి సింహాద్రి అలియాస్ జ్యోత్స్న. ఈ పేరు చెబితే ఠక్కున గుర్తుపట్టేస్తారు. కార్తీక్ దీపం 2 సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. అచ్చ తెలుగమ్మాయి.. బుల్లితెరపై విలనిజంతో ఔరా అనిపిస్తుంది. మరోవైపు గ్లామర్ ఫోటోషూట్లతో నెటిజన్లను కట్టిపడేస్తుంది ఈ ముద్దుగుమ్మ.జ్యోత్స్న పాత్రలో గాయత్రి యాక్టింగ్ వేరేలెవల్ అని చెప్పాలి. ఆమె యాక్టింగ్, లుక్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇక విలన్ పాత్రలో ఆమె నటన గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏ సీన్లో ఆమె కనిపించినా ఫ్యామిలీ అడియన్స్ కోపంతో రగిలిపోతుంటారు. అంతగా తన పాత్రలో ఒదిగిపోయింది. జ్యోత్స్న పాత్రలో గాయత్రి యాక్టింగ్ వేరేలెవల్ అని చెప్పాలి. ఆమె యాక్టింగ్, లుక్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇక విలన్ పాత్రలో ఆమె నటన గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏ సీన్లో ఆమె కనిపించినా ఫ్యామిలీ అడియన్స్ కోపంతో రగిలిపోతుంటారు. అంతగా తన పాత్రలో ఒదిగిపోయింది.ప్రస్తుతం కార్తీక దీపం 2 సీరియల్లో విలన్ పాత్రలో నటిస్తున్న ఈ అమ్మడు.. నిజానికి సినిమాల్లో హీరోయిన్ కావాలనుకుంది. మ్యాడ్ వంటి సినిమాలో గుర్తింపు లేని పాత్ర చేసింది. కానీ ఆమెకు పాపులారిటీ తెచ్చిపెట్టింది మాత్రం కార్తీక దీపం 2 సీరియల్. ప్రస్తుతం కార్తీక దీపం 2 సీరియల్లో విలన్ పాత్రలో నటిస్తున్న ఈ అమ్మడు.. నిజానికి సినిమాల్లో హీరోయిన్ కావాలనుకుంది. మ్యాడ్ వంటి సినిమాలో గుర్తింపు లేని పాత్ర చేసింది. కానీ ఆమెకు పాపులారిటీ తెచ్చిపెట్టింది మాత్రం కార్తీక దీపం 2 సీరియల్.ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటుంది గాయత్రి సింహాద్రి. రోజూ గ్లామరస్ ఫోటోలతో నెట్టింట రచ్చ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఇప్పుడు బ్లాక్ కలర్ శారీలో మతిపోగొట్టేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం ఆమె లేటేస్ట్ ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటుంది గాయత్రి సింహాద్రి. రోజూ గ్లామరస్ ఫోటోలతో నెట్టింట రచ్చ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఇప్పుడు బ్లాక్ కలర్ శారీలో మతిపోగొట్టేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం ఆమె లేటేస్ట్ ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి.



# వంటింటి చిట్కాలే 'యానిమల్' బ్యూటీ త్రిప్తి దిమ్రి సౌందర్య రహస్యం

తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన సౌందర్య రహస్యాలను, జీవనశైలిని పంచుకున్న విశేషాలేంటో తెలుసుకుందాం. ఆమె ఒకప్పుడు కేవలం మోడల్, కానీ 'యానిమల్' సినిమా తర్వాత ఒక్కసారిగా దేశవ్యాప్తంగా సెన్సేషన్ సృష్టించింది. ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ చూసి కుర్రకారు ఫిదా అయిపోయారు. ఇంత అందంగా ఉండటానికి ఆమె వేల రూపాయల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడుతుందని అందరూ అనుకుంటారు. కానీ ఆమె మాత్రం "అందం అంటే ఖరీదైన వస్తువుల్లో లేదు, మనం తీసుకునే జాగ్రత్తల్లో ఉంది" అని చెబుతోంది. తన చర్మ సౌందర్యం కోసం అనాదిగా వస్తున్న మన భారతీయ పద్ధతులనే నమ్ముతున్న ఆ సెన్సేషనల్ బ్యూటీ మరెవరో కాదు.. త్రిప్తి దిమ్రి.చాలా మంది హీరోయిన్లు గంటల తరబడి స్కిన్ కేర్ కోసం సమయం కేటాయిస్తుంటే, త్రిప్తి మాత్రం చాలా సింపుల్ పద్ధతులను పాటిస్తుంది. ఆమె ఉదయం నిద్రలేవగానే ముఖాన్ని శుభ్రం చేసుకుని, అప్పుడప్పుడు విటమిన్-సి సీరమ్ వాడుతుంది. ఆ తర్వాత తేలికపాటి మాయిశ్చరైజర్, సన్ స్క్రీన్ రాసుకోవడం ఆమెకు అలవాటు. ముఖ్యంగా తన టీ-జోన్ (నుదురు, ముక్కు భాగం) జిడ్డుగా మారకుండా ఉండేందుకు తక్కువ ఆయిలీగా ఉండే ప్రొడక్ట్స్ ఎంచుకుంటుంది.బామ్మ కాలం నాటి చిట్కాలు..ఆధునిక సౌందర్య సాధనాల కంటే త్రిప్తికి వంటింటి చిట్కాలంటేనే ఎక్కువ మక్కువ. జుట్టు సంరక్షణ కోసం ఆమె ఆమ్లా (ఉసిరి), రీటా, షికాకాయ్ వంటి సహజ సిద్ధమైన వస్తువులనే వాడుతుంది. అలాగే చర్మం మెరిసిపోవడానికి శనగపిండి, పెరుగు, పసుపు కలిపిన మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌గా ఉపయోగిస్తుంది. ముఖ్యంగా వాతావరణం మారినప్పుడు చర్మం పొడిబారకుండా ఉండటానికి ఈ సహజ పద్ధతులే తనకు ఎంతో సహాయపడతాయని ఆమె వెల్లడించింది.



# హిట్ కోసం గట్టి గానే ప్రయత్నిస్తున్న చిట్టి

సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయం ఉన్నా అదృష్టం లేని ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు వారిలో ఫరియా అద్బుల్లా ఒకరు. చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది. కానీ ఆఫర్స్ మాత్రం అనుకున్నంతగా అందుకోలేకపోతుంది. సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయం ఉన్నా అదృష్టం లేని ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు వారిలో ఫరియా అద్బుల్లా ఒకరు. చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది. కానీ ఆఫర్స్ మాత్రం అనుకున్నంతగా అందుకోలేకపోతుంది. జాతిరత్నాలు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఫరియా అద్బుల్లా. తొలి సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాలో అందం, అమాయకత్వంతో కట్టిపడేసింది. సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది ఈ ముద్దుగుమ్మ. జాతిరత్నాలు సినిమాతో హీరోయిన్ గా పరిచయంఅయ్యింది ఫరియా అద్బుల్లా. తొలి సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాలో అందం, అమాయకత్వంతో కట్టిపడేసింది. సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది ఈ ముద్దుగుమ్మ. అవకాశాలు అయితే వచ్చాయి కానీ హిట్స్ మాత్రం పడలేదు. చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. ఆ మధ్య శ్రీ సింహతో కలిసి నటించిన మత్తువదలరా 2 సినిమా ఒక్కటి కాస్త పర్లేదు అనిపించుకుంది. కానీ ఆతర్వాత అన్ని ఫ్లాప్ అయ్యాయి. అవకాశాలు అయితే వచ్చాయి కానీ హిట్స్ మాత్రం పడలేదు. చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. ఆ మధ్య శ్రీ సింహతో కలిసి నటించిన మత్తువదలరా 2 సినిమా ఒక్కటి కాస్త పర్లేదు అనిపించుకుంది. కానీ ఆతర్వాత అన్ని ఫ్లాప్ అయ్యాయి. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్ లోనూ మెప్పించింది ఈ అమ్మడు. బంగార్రాజు సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది ఫరియా. అలాగే అఖిల్ నటించిన మోస్ట్ ఎలిజిబిల్ బ్యాచిలర్, నవీన్ పోలిశెట్టి ఒకరాజు ఒక రాణి సినిమాలో గెస్ట్ రోల్స్ లనూ నటించింది హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్ లోనూ మెప్పించింది ఈ అమ్మడు. బంగార్రాజు సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది ఫరియా. అలాగే అఖిల్ నటించిన మోస్ట్ ఎలిజిబిల్ బ్యాచిలర్, నవీన్ పోలిశెట్టి ఒకరాజు ఒక రాణి సినిమాలో గెస్ట్ రోల్స్ లనూ నటించింది చివరిగా గుర్రం పాపి రెడ్డి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. హాట్ హాట్ ఫొటోలతో నెట్టింట రచ్చ చేస్తుంది. ఈ బ్యూటీ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. చివరిగా గుర్రం పాపి రెడ్డి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. హాట్ హాట్ ఫొటోలతో నెట్టింట రచ్చ చేస్తుంది. ఈ బ్యూటీ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

# నాపై చర్యలు తీసుకుంటారంట




యూట్యూబ్, సోషల్ మీడియాలో మంచి గుర్తింపు తెచ్చుకుంది గీతూ రాయల్. అదే పాపులారిటీతో బిగ్ బాస్ రియాల్టీ షోలోకి సైతం అడుగుపెట్టింది. ఆ సమయంలో ఆమె ఆట తీరు, ప్రవర్తనపై విపరీతమైన నెగిటివిటీని మూటగట్టుకుంది. దీంతో తక్కువ సయమంలోనే ఆ షో నుంచి బయటకు వచ్చేసింది. ఇక తర్వాత సోషల్ మీడియాలో పలు వీడియోస్ చూస్తూ యాక్టివ్ గా ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా గీతూ రాయల్ చిక్కుల్లో పడింది. ఇటీవల తిరుమల శ్రీవారి ఆలయ సమీపంలో తన స్నేహితులతో కలిసి రీల్స్ చేసింది. నలుగురు యువకులతో కలిసి తిరుమల ఘాట్ రోడ్డుతోపాటు శ్రీవారి ఆలయం ఎదుట.. శ్రీవారి పుష్కరిణి సమీపంలో, కౌంటర్ వద్ద రీల్స్ చేసింది. ఖడ్గం సినిమాలోని గోవిందా గోవిందా పాటకు డ్యాన్స్ చేసింది. ఇందుకు సంబంధించిన వీడియోస్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీంతో ఆమె తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

నేటి మనిషి..!
సమయాన్ని బట్టి మాటను
అవసరాన్ని బట్టి ఆటను
సందర్భాన్ని బట్టి నటనను
పండించగల బహుముఖ
ప్రజ్ఞాశాలి


భవిష్యత్ ప్రజాపాలన

తెలుగు దినపత్రిక

# అనుబంధ సంచిక

సోమవరం ,మార్చి 02, 2026 పేజీలు : 08




వివరాలు 2లో

## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు

## మఠాలు, పీఠాలపై దాడులుసహించం

రాష్ట్రంలోని మఠాలు, పీఠాలపై దాడులు సహించబోమని విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి హెచ్చరించారు. భాగ్యనగర్ శివారు ప్రాంతమైన కోకాపేట శారద పీఠం భూములపై ప్రభుత్వ చర్య తీవ్ర నేరమన్నారు. ఆదివారం మధ్యాహ్నం శారద పీఠాన్ని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ బృందాలు పరిశీలించాయి.

వివరాలు 2లో

## రేవంత్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు రాష్ట్రంలో ఎలాంటి ప్రభంజనం కనిపించిందో


ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

వివరాలు 3లో

భవిష్యత్
ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# రంగారెడ్డి



# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.



**హైదరాబాద్ :** ఒకవైపు దేశంలో బీజేపీ బుల్డోజర్ రాజ్యం చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీతో పాటు మిగిలిన నేతలంతా చెబుతున్నారని తెలిపారు. కానీ తెలంగాణలో జరుగుతున్న ఈ బుల్డోజర్ రాజ్యాన్ని, దాని అరాచకాలను మాత్రం ఆపకుండా మౌనంగా ఉంటున్నారని విమర్శించారు. ఒకవైపు బుల్డోజర్ రాజ్యంపై విమర్శలు చేస్తూ, ఇక్కడ రేవంత్ రెడ్డి చేస్తున్న బుల్డోజర్ అరాచకాలను కేవలం రేవంత్ పంపిస్తున్న సంచుల కట్టల కోసం చూడనట్లు వదిలేస్తున్నారన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి తెలిసిన పాలన కేవలం ఇళ్లను కూలగొట్టడం, భూములు ఆక్రమించడం, రియల్ ఎస్టేట్ దందా చేయడం, దానికోసం పేదల జీవితాలను పూర్తిగా నాశనం చేయడమేనని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ప్రజల ఇళ్లను కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమే తన పనిగా పెట్టుకున్నారని కేటీఆర్ అన్నారు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఒక్క ప్రాజెక్టు గాని, ఒక్క ఇల్లు గాని, ఒక్క రోడ్డు గాని వేయకుండా కేవలం విధ్వంసమే తన విధానంగా పెట్టుకుని ముందుకు పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మూసీ ప్రాజెక్టులో భాగంగా పెద్ద ఎత్తున తమ ఇళ్లను, భూములను, అపార్ట్‌మెంట్లను కోల్పోతున్న రాజేంద్రనగర్ ప్రాంతంలోని హైదర్ షా కోట్, మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ బాధితులను కేటీఆర్ కలిసి వారికి సంఘీభావం తెలిపారు. మూసీ బాధితుల కోసం వారు నిర్వహించిన 'మూసీ దండి మార్చ్' పాదయాత్రలో మూడున్నర కిలోమీటర్ల పాటు అనేకమంది బాధితులను కలుస్తూ కేటీఆర్ ముందుకు సాగారు. ఆ తర్వాత మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ దగ్గర జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఒక్క రెండు సంవత్సరాల పాటు మూసీ బాధితులు తమ భూములను, అపార్ట్‌మెంట్లను కాపాడుకునేందుకు ప్రయత్నం చేయాలని, ఈ పోరాటంలో భారత రాష్ట్ర సమితి వారికి అండగా ఉంటుందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసీ కోసం ఎవరి భూములు, ఇళ్లు పోకుండా చూస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అపార్ట్‌మెంట్ వాసులు, కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ఎన్ని రకాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా, వేడుకున్నా, చివరికి పసిపాపల పట్ల కనికరం చూపాలని కోరినా, కర్కశంగా ఇళ్లను ఖాళీ చేయిస్తూ, బెదిరింపులకు దిగుతూ విధ్వంసానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇప్పటికే అద్భుతమైన ప్రగతి భవన్ సిద్ధంగా ఉన్నా దాన్ని కాదని చెప్పి 200 కోట్ల రూపాయలతో తనకంటూ ఒక నివాసం నిర్మించుకుంటున్నారని, ఇప్పటికే ఆయనకు ప్యాలెస్‌లాంటి ఇల్లు ఉన్నదని, అయినా రేవంత్ రెడ్డికి, ఆయన అన్నదమ్ములకు మాత్రం వందల కోట్ల ఇళ్లు కావాలి కానీ పేదలు, మధ్యతరగతి వారికి ఒక అపార్ట్‌మెంట్ కూడా ఉండకుండా ఎందుకు ఈ విధ్వంసమని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఇళ్లను కూలగొట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. అధికారంలోకి రాగానే హైడ్రా పేరుతో వందల మంది ఇళ్లు కూలగొట్టిన రేవంత్ రెడ్డి, అటు రామగుండం, మహబూబ్‌నగర్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ ఇబ్బంది కలిగేలా, వారి జీవితాలను చిన్నాభిన్నం చేసేలా ఇళ్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం తన అనుచరులకు, అన్నదమ్ములకు, కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు ఇవ్వడం కోసం మూసీ పేరుతో భారీ స్కామ్‌కు తెరలేపారని, ఇందుకోసం పేదల ఇళ్లను పణంగా పెడుతున్నారని కేటీఆర్ అన్నారు. గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేవలం 16 వేల కోట్ల రూపాయలతోనే మూసీ సుందరీకరణ కార్యక్రమానికి ఒక్క ఇల్లు కూడా పోకుండా డీపీఆర్ (ఞూ=) సిద్ధం చేశామని కేటీఆర్ తెలిపారు. కేవలం సుందరీకరణ మాత్రమే కాకుండా రోడ్లతో పాటు ఫ్లైఓవర్లను కూడా మా ప్రణాళికలో ఉంచామని, కానీ ఎక్కడా కూడా ఒక్క ఇల్లుకు ఇబ్బంది కాకుండా చూశామన్నారు. అలాంటి అంశాన్ని పక్కన పెట్టి లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీ కోసం వేల మంది ఇళ్లను ధ్వంసం చేస్తూ రేవంత్ రెడ్డి కొత్త స్కామ్‌కు తెరలేపారని విమర్శించారు.

మూసీ బఫర్ జోన్‌కు సంబంధించి ఇవాళ రకరకాల మాటలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆరోజు అధికారంలో ఉన్నప్పుడు ఇదే అపార్ట్‌మెంట్లకు పర్మిషన్ ఇచ్చిందని, మరి అలాంటి అధికారులపై, ఆనాడు అనుమతులు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులను చెప్పుతో కొట్టాలా అని కేటీఆర్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో బీజేపీ బుల్డోజర్ రాజ్యం నడిపిస్తోందని విమర్శలు చేస్తారని, స్వయంగా తమ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేస్తున్న బుల్డోజర్ రాజ్యం గురించి మాత్రం మాట్లాడటం లేదని విమర్శించారు. మరోవైపు మూసీలో ఇళ్లు అపార్ట్‌మెంట్ బాధితులను కేటీఆర్ కలిసి ఉన్నాయని అబద్ధాలు చెబుతూ ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, తమ సొంత మంత్రులు, ప్రజా ప్రతినిధులకు ఉన్న ఫామ్‌హౌస్‌లు, విల్లాలు, ఇళ్లను ఎందుకు ముట్టుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ నడుపుతున్నాడని, అందుకే ఇన్ని రకాల ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి లాంటి భూ బకాసురుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని కేటీఆర్ పిలుపునిచ్చారు.

మూసీ బాధితుల కోసం బీఆర్ఎస్ అన్ని రకాలుగా అండగా ఉంటుందని కేటీఆర్ తెలిపారు. వీరికి సంబంధించిన న్యాయపోరాటంలోనూ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మూసీ ప్రాజెక్టు కోసం వేలమంది ఇళ్లను కూల్చడం ఆపేయాలని, తమ ఎమ్మెల్యేలను, నాయకులను పంపి బెదిరింపులకు దిగడం మానేయాలని కేటీఆర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బెదిరింపులకు, ఇళ్లకు బదులు డబ్బులు ఇస్తామని మోసం చేసే ప్రయత్నాలకు లొంగకుండా ఐక్యంగా ముందుకు సాగాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# మఠాలు, పీఠాలపై దాడులు సహించం



**హైదరాబాద్, మార్చి 01:** రాష్ట్రంలోని మఠాలు, పీఠాలపై దాడులు సహించబోమని విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి హెచ్చరించారు. భాగ్యనగర్ శివారు ప్రాంతమైన కోకాపేట శారద పీఠం భూములపై ప్రభుత్వ చర్య తీవ్ర నేరమన్నారు. ఆదివారం మధ్యాహ్నం శారద పీఠాన్ని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ బృందాలు పరిశీలించాయి. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వాత్మానంద స్వామి గారితో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం దాడికి పాల్పడిన తీరును విశ్వహిందూ పరిషత్ నాయకులకు స్వామీజీ వివరించారు. ఈ సందర్భంగా పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మఠాలు, పీఠాలు, మందిరాలపై దాడులు చేస్తే సహించబోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు వత్తాసు పలుకుతూ హిందూ మందిరాలపై దాడులకు పాల్పడితే బుద్ధి చెబుతామన్నారు. శారద పీఠంపై రాష్ట్ర ప్రభుత్వం పన్నిన కుట్ర హిందువుల విశ్వాసాలను గాయపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలాన్ని లాక్కోవడానికి ప్రయత్నించిన ప్రభుత్వం వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పుడు నివేదికల ఆధారంగా హిందువుల విశ్వాసాల పై దాడికి పాల్పడితే రాజ్యాంగం హర్షించదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు మద్దతుగా హిందూ స్వామీజీలను హింసిస్తే హిందూ సమాజం తిరగబడుతుందని బాలస్వామి హెచ్చరించారు. శారదా పీఠం స్థలాన్ని లాక్కోవాలని జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకొని, పీఠం భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ పీఠం ;హములపై ఏకపక్ష చర్యలు తీసుకోవడం అనేది హిందూ ధార్మిక భావోద్వేగాలను దెబ్బతీయడమేనని ఆయన విమర్శించారు.

శారద పీఠం కేవలం భూమి కాదని ,అది భక్తుల విశ్వాసానికి నిలయం అన్నారు. వేదాధ్యయనానికి కేంద్రంగా, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తున్న పీఠాలపై పగబట్టి కూల్చివేయడం హిందూ వ్యతిరేక చర్య అని అన్నారు. ధార్మిక సంస్థల భూముల విషయంలో ప్రభుత్వం పారదర్శకత పాటించాలన్నారు. స్వామీజీలతో, పీఠాధిపతులతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం హిందూ సమాజం క్షమించదని పేర్కొన్నారు. సనాతన సంప్రదాయాల పరిరక్షణలో స్వామీజీల పాత్ర అపారమైనదని, వారిని అవమానించేలా లేదా వారి సంస్థల స్వయం ప్రతిపత్తిని హరించేలా చర్యలు తీసుకుంటే విశ్వహిందూ పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అనంతరం రాజ్యశ్యామల మాతను దర్శించుకుని పీఠం పరిసర ప్రాంతాలను, భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు రామారావు, రంగనాథ్, అంకిత్, మహేష్, శంకర్ తోపాటు విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
హైదరాబాద్

# రేవంత్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు రాష్ట్రంలో ఎలాంటి ప్రభంజనం కనిపించిందో

**- నేడు శివనంద్ యాదవ్ చేరికతో ఓల్డ్ బోయిన్ పల్లిలో అలాంటి ప్రబంజనమే కనిపిస్తుంది**

**ఎంపీ అనిల్ కుమార్ యాదవ్**

**సికింద్రాబాద్ మార్చ్ 01,**

ప్రజాపాలన ఓల్డ్ బోయిన్ పల్లికి చెందిన సామాజిక కార్యకర్త, యువ నాయకుడు శివనంద్ 500మంది తన అనుచరులు, అభిమానులతో కలసి కాంగ్రేస్ పార్టీలో చేరారు. వారికి ఎంపీ అనిల్ కుమార్, బండి రమేష్ కాంగ్రేస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసారని పేర్కొన్నారు. గడీల పాలన పోయి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చిందని అన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజల మన్ననలు



పొందుతూ అన్ని ఎన్నికల్లో విజయపరంపర కొనసాగుతుందని కార్పొరేషన్ ఎన్నికల్లో మూడు కార్పొరేషన్ లు కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బ తీసే ప్రయత్నం.. విద్యాకమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేస్తాం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్:** రెండేళ్ల రెండు నెలల రేవంత్ పాలనలో విద్యా వ్యవస్థ మీద కుట్రలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సీఎంకు విద్యా విధానం మీద నివేదిక ఇచ్చారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే విద్యాకమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేస్తామని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బ తీసే ప్రయత్నం ఈ రిపోర్టులో జరిగింది . లక్షా 70 వేల మంది ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.ఉపాధ్యాయుల జీతాలను విద్యాకమిషన్ కాదు నిర్ధారించాల్సింది. పీఆర్సీ నిర్ణయించాలి ...ఒళ్ళంతా విషం నింపుకుని ఆకునూరి మురళి ఈ రిపోర్ట్ తయారు చేశారు. ఏ మాత్రం సమీక్షించకుండా పదేళ్ల కేసీఆర్ పాలన లో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని మురళి ఎలా అంటారు ?..లక్షా 70 వేల మంది ఉపాధ్యాయులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. విద్యుత్ కమిషన్ కాళేశ్వరం కమిషన్ లతో కేసీఆర్ కృషిని తక్కువ చేసే ప్రయత్నం చేశారు .ఇపుడు విద్యాకమిషన్ రిపోర్ట్ తో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసే కుట్ర చేశారు.7900 కోట్లతో మన ఊరు మనబడి కార్యక్రమం తో 25 వేల స్కూళ్లను కేసీఆర్ బాగు చేశారు. గురుకులాల గురించి కేసీఆర్ హయాంలో జరిగిన కృషిని వేరే చెప్పనక్కర్లేదు . మెడికల్ కాలేజీలు ,నర్సింగ్ కాలేజీలు, స్పోర్ట్స్ అకాడమీలు ఇలా ఎన్నో కేసీఆర్ హయంలో ప్రారంభించిన విషయం ఆకునూరి మురళికి కనిపించలేదా..? విద్యావ్యవస్థ కు రాజకీయాలు జత చేయొద్దని మురళి అంటూనే కేసీఆర్ ను ఎందుకు విమర్శిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పీఆర్సీ ద్వారా ఉపాధ్యాయ, ఉద్యోగులకు భారీగా జీతాలు పెంచిన ఘనత కేసీఆర్‌దన్నారు.ఉపాధ్యాయుల జీతాలు పెంచకుండా రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌తో రిపోర్టు ఇప్పించుకున్నారు. ఉపాధ్యాయులకు టెస్టులు పెట్టి ప్రమోషన్లు ఇవ్వాలని మురళి రిపోర్టు ఇచ్చారు. ఐఏఎస్, ఐపిఎస్‌ల ప్రమోషన్లకు టెస్టులు వద్దా.. ?విద్యావ్యవస్థలో ఉన్నత ప్రమాణాలు రావాలంటే ఉపాధ్యాయుల జీతాలు గౌరవప్రదంగా ఉండాలి. ఈ మాటే మేధావులు ఏంతో మంది చెప్పారు..ఇది నిచ్చెన మెట్ల సమాజమని మురళికి తెలియదా..? ఇంజినీరింగ్ ఎంట్రన్స్ రద్దు చేసి ఇంటర్ మార్కుల ద్వారా విద్యార్థులు కాదా.. ? కార్పొరేట్ కళాశాలలకు ఈ సిఫార్సు మేలు కలిగించదా ?...ఫీజు రీ ఎంబెర్స్ మెంట్ రద్దు చేయాలని కమిషన్ రిపోర్ట్ ఇచ్చింది.పేద కుటుంబాల మీద ఎందుకంత కోపం..?ఇది పేద విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగించే చర్య..రేవంత్ రెడ్డికి ఫీజు రీ యింబర్స్‌మెంట్ ఇష్టం లేకనే విద్యా కమిషన్‌తో ఆ మాట చెప్పించారు...గురుకులాలు క్రమంగా రద్దు చేయాలని అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేసేందుకే గురుకులాలు రద్దు చేయాలంటున్నారు.

# గల్ఫ్? దేశాలపై ఇరాన్ బాంబుల దాడి - తెలంగాణలోని వారి బంధువుల్లో అలజడి

**హైదరాబాద్:** ఇరాన్ దేశంపై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల సంయుక్త సైనిక ఆపరేషన్‌తో పశ్చిమాసియా ఒక రకంగా చెప్పాలంటే అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని ఇండియన్ ఎంబసీ కార్యాలయాలు అప్రమత్తమయ్యాయి. అమెరికా బేస్ క్యాంపులే లక్ష్యంగా ఇరాన్ దాడులకు దిగుతుండటంతో యూఏఈ, జోర్డాన్, బహ్రెయిన్, దుబాయ్, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, అబుదాబి, ఇజ్రాయెల్ ఆయా దేశాల్లో ఉన్న భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, స్థానిక అధికారులు ఇచ్చిన సూచనలు కచ్చితంగా పాటించాలని గల్ఫ్ ప్రాంతంలోని పలు భారత ఎంబసీలు అప్రమత్తం చేశాయి. అక్కడున్న వలస కార్మికుల మొబైల్? ఫోన్లకు వాట్సప్ నెంబర్లు పంపించి, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాలని సూచిస్తున్నారు. దీంతో ఇక్కడున్న వారి కుటుంబసభ్యులు, బంధువుల్లో తీవ్ర ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి.భవనాల కింద బంకర్లలోకి వెళ్తున్నాం : 'రాత్రింబవళ్లు సైరన్‌ల శబ్దం మోగుతోంది. ఎప్పుడు ఏ వైపు నుంచి మిసైళ్ల వర్షం కురుస్తుందో తెలియడం లేదు. క్షిపణులు దాడులు చేసే పది నిమిషాల ముందు మా మొబైల్? ఫోన్లకు ఎమర్జెన్సీ అలెర్ట్ సందేశం వస్తుంది. సైరన్ మోగిన వెంటనే హుటాహుటిన పరుగెత్తి, భవనాల కింద ఉన్న బంకర్లలో తలదాచుకుంటున్నాం. యుద్ధ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని స్వదేశానికి తిరిగి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నా, సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ఇక్కడే ఉండిపోవాల్సి వస్తుందని ఇక్కడి అధికారులు చెబుతున్నారు. చాలా భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నా. ప్రస్తుతానికైతే మేమంతా క్షేమంగా ఉన్నాం' అంటూ ఇజ్రాయెల్‌లో ఉన్న అనిల్ శనివారం సాయంత్రం ఈటీవీ భారత్?తో తెలిపారు.బాధిత కుటుంబాల్లో ఆందోళన : ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉత్తర తెలంగాణకు చెందిన లక్షల మంది గల్ఫ్ దేశాల్లో వివిధ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కొందరు భవన నిర్మాణ కార్మికులుగా, మరికొందరు తోట పనులు, ఇంకొందరు కారు డ్రైవర్లుగా ఇలా వివిధ రంగాల్లో పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. గల్ఫ్ దేశాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో అక్కడ ఉపాధి పొందుతున్న వారి బాధిత కుటుంబసభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొని ఉంది. తమ వారు ఎలా ఉన్నారో అంటూ పదే పదే వారికి వాట్సప్ కాల్ చేస్తూ యోగక్షేమాలు అడిగి అక్కడి పరిస్థితిని తెలుసుకుంటున్నారు. అందరూ క్షేమంగా



ఉన్నామని చెబుతుండటంతో వారు ఊపిరి తీసుకుంటున్నారు.ఇరాన్?కు ట్రంప్? హెచ్చరిక : ఇజ్రాయెల్‌తో పాటు మిడిల్ ఈస్ట్‌లోని అమెరికా స్థావరాలపై ఎడతెరిపి లేకుండా దాడి చేస్తున్న ఇరాన్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. ఇంతకు ముందెన్నడూ చూడని బలంతో ప్రతిదాడులు చేస్తామని డొనాల్డ్? ట్రంప్ స్పష్టం చేశారు. చాలా తీవ్రంగా, ఇంతకుముందు ఎన్నడూ లేనివిధంగా దాడులు చేయనున్నట్లు ఇరాన్ ప్రకటించిందని ట్రంప్ గుర్తుచేశారు. వారు అలా చేయకపోవడమే మంచిదని, ఒకవేళ చేస్తే తాము కూడా ఇంతకు ముందు చూడని శక్తితో విరుచుకుపడతామని ట్రంప్ చెప్పారు.దుబాయ్? ఎయిర్?పోర్ట్ మూసివేత : యూఏఈలో అతిపెద్ద, ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే వాటిలో ఒకటైన దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. ఇరాన్ మిస్సైల్ దాడిలో ఇక్కడ నలుగురు గాయపడ్డారు. కువైట్ ఇంటర్నేషనల్‌తో సహా ఈ ప్రాంతంలోని ఇతర వాణిజ్య విమానాశ్రయాలపై కూడా ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. యూరప్, ఆఫ్రికా, పశ్చిమ దేశాలను ఆసియాకు అనుసంధానించే కీలక విమానాశ్రయాలు ప్రత్యక్ష దాడులకు గురయ్యాయి. ఇజ్రాయెల్, ఖతార్, సిరియా, ఇరాన్, ఇరాక్, కువైట్, బహ్రెయిన్ తమ వైమానిక ప్రాంతాన్ని మూసివేయడంతో లక్షల మంది అక్కడే చిక్కుకుపోయారు.

భవిష్యత్
ప్రజాపాలన
తెలుగు దినపత్రిక







# మేడ్చల్ జిల్లా పెరిక కుల సర్వసభ్య సమావేశం

**ఉప్పల్. దాచేపల్లి రవి తెలంగాణ రిపోర్టర్స్ ఇంచార్జి**



**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా** పెరిక కుల సర్వసభ్య సమావేశం ఈ రోజు 2026, చెంగిచెర్లలోని కమ్యూనిటీ హాల్ (మెరీడియన్ స్కూల్ సమీపంలో)లో ఘనంగా నిర్వహించబడిందిఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం అధ్యక్షులు శ్రీ గటిక విజయ్ కుమార్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగిరి మనోహర్ గారు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు శ్రీరామ్ దయానంద్ గారు, దాసరి మల్లేశం గారు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సందేల లింగం గారు, అసోసియేట్ ప్రెసిడెంట్ సుంకరి ఆనంద్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బొల్లిశెట్టి సతీష్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు దాసరి ప్రకాష్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు యల్ బి నగర్ అసోసియేట్ అధ్యక్షులు దాచేపల్లి రవి గారు తదితరలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.నూతన మేడ్చల్ జిల్లా పెరిక కుల కమిటీ ఎన్నికల కార్యక్రమం జరిగినది.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సోమసాని రమేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.మేడ్చల్ జిల్లా మాజి అధ్యక్షులు సోమసాని రమేష్ కోకపేట పెరిక కుల ఆత్మ గౌరవ భవనము కొరకు లక్ష రూపాయలు ఇచ్చినాడు ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:జిల్లా అధ్యక్షుడు: శ్రీ చింతం రాజేశ్వర్ గారుప్రధాన కార్యదర్శి: చింతం గిరి వర్మ గారుఉపాధ్యక్షుడు: కొమిరిశెట్టి శ్రవణ్ గారుఆర్గనైజింగ్ సెక్రటరీ: సోమసాని రాజ్ కుమార్ గారకోశాధికారి: మంచాల నవీన్ రాజా గారుసెక్రటరీలు: అంకతి రాజమౌళి గారు, గోదాసు ఉమేష్ గారుజిల్లా యువజన విభాగం అధ్యక్షుడు: అంకతి రవి వర్మ గారుఇట్టి కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా పెరిక కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు

# నగరంలోని అమెరికా రాయబార కార్యాలయం వద్ద భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు దాడులకు పాల్పడటం.. అందుకు ప్రతీకారంగా ఇరాన్ ప్రతిదాడులు చేస్తుండటం లాంటి పరిణామాల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ చనిపోవడాన్ని ఖండిస్తూ పలు దేశాల్లోని అమెరికా రాయబార కార్యాలయాల దగ్గర ఆందోళనలు జరుగుతున్నాయి. పాకిస్థాన్‌లోని కరాచీ నగరంలో అమెరికా కాన్సులేట్ దగ్గర జరిగిన ఘర్షణల్లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు.ఈ పథ్యంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ దగ్గర గచ్చిబౌలి పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్ వద్ద భారీగా బలగాలను మోహరించారు. ఖమేనీ మృతిని నిరసిస్తూ నిరసన ఏర్పాటు చేశారు. అటువైపుగా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

# క్షణాల్లో బీపీ, షుగర్ చెక్‌చేసే స్మార్ట్‌రింగ్, ప్లాస్టిక్ వ్యర్థాలతో రహదారి - ఐఐటీహెచ్ వేదికగా విద్యార్థుల ఆవిష్కరణలు

నేటి విద్యార్థి భవిష్యత్ పురోగతికి దిక్సూచి. తరగతుల్లో నేర్చుకున్న సిద్ధాంతాలకు ప్రయోగశా లల్లో ప్రాణం పోస్తూ విద్యార్థి దశ నుంచే ఆవిష్కర్తలుగా ఎదిగేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఐఐటీ హైదరాబాద్ వేదికగా ఎమ్ఎస్ఎంఈ టెక్?కనెక్ట్? 2026 సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాది మంది విద్యార్థులు, యువ ఆవిష్కర్తలు వినూత్న ప్రాజెక్టులు చేశారు. సామాన్యుల సమస్యలకు సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం చూపారు. ఏఏ ఆవిష్కరణలు చేశారు వాటి ప్రత్యేకతలేంటి? మరిన్ని విశేషాలు ఈ స్టోరీలో చూద్దాం.




ఆలోచింపజేసిన టెక్‌కనెక్ట్ సదస్సు : నైపుణ్యానికి పదును పెడితే ఆవిష్కరణలు పుట్టుకొస్తాయి ఆ ఆవిష్కరణలకు సరైన వేదిక దొరికితే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయి."ఈ మాటలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది ఐఐటీ హైదరాబాద్. పుస్తకాల్లోని సిద్ధాంతాలను ప్రయోగశాలలకే పరిమితం చేయకుండా, సామాన్యుడి సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు చూపుతూ సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది ఎమ్?ఎస్?ఎంఈ టెక్? కనెక్ట్? 2026 సదస్సు. ఇందులో భాగంగా అగ్రిటెక్ నుంచి ఏరోస్పేస్ వరకు ఎడ్ టెక్ నుంచి ఫుడ్ టెక్ వరకు ప్రతి రంగంలోనూ విద్యార్థులు, యువ ఆవిష్కర్తలు తమ మేధస్సుకు పదును పెట్టి పలు నమూనాలు రూపొందించారు.

ఈ పరికరంతో క్షణాల్లో బీపీ చెక్?చేసేయొచ్చు : సాధారణంగా బీపీ చూడాలంటే చేతికి కట్టు కట్టాలి, షుగర్ లెవల్స్ తెలియాలంటే సూదితో రక్తం తీయాలి. కానీ ఇకపై ఆ అవసరం లేదు. క్షణాల్లో బీపీ, షుగర్‌తోపాటు హార్ట్‌బీట్ వంటి ఇతర బాడీ చెకప్ చేసి సమగ్ర సమాచారం ఇచ్చేలా వినూత్న ఆవిష్కరణ చేశారు ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ఈ యువ ఆవిష్కర్తలు. దీని కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. ఇదెలా పని చేస్తోందో వివరిస్తోందీ విద్యార్థిని."స్మార్ట్?వాచెస్?తో హార్ట్?రేట్?ను తెలుసుకోవచ్చు. అదేకాకుండా బీపీ, షుగర్ లెవల్స్?, శ్వాసక్రియా రేటు లాంటి మరికొన్ని ఫీచర్స్?ను యాడ్?చేస్తూ ఒక డివైజ్?ను రూపొందించాం. దీనికి మొబైల్? యాప్? కనెక్ట్ చేసుకుంటే 30 సెకన్లలోనే ఆ వివరాలు తెలుసుకోవచ్చు. ఇది 94శాతం కచ్చితత్వంతో ఫలితాలను ఇస్తుంది. దీనిని పరీక్షించేందుకు కొన్ని ఆస్పత్రులతో కలసి పనిచేస్తున్నాం"-విద్యార్థిని

ప్రస్తుతం మార్కెట్‌లో పెట్రోల్‌తో నడిచే వాహనం లేదా విద్యుత్‌తో నడిచే వాహనం చూ స్తుంటాం. దానికి భిన్నంగా ఒకే వెహికల్‌ను పెట్రోల్‌తో నడిచే బండిలా ఇటు ఈవీగానూ వినియో గించుకునేలా వినూత్న ఆలోచన చేశారు జేఎన్?టీయూ హైదరాబాద్ విద్యార్థులు. పాత బండిలో వీరు రూపొందించిన ఇంజిన్‌ను అమర్చి విజయవంతంగా నడిపిస్తున్నారు. పాత స్కూటీకి బ్యాటరీ అమర్చి ప్రయోగాత్మకంగా సఫలం అయ్యారు. ఎప్పుడైనా పెట్రోల్ అయిపోయి అకస్మాత్తుగా బండి ఆగిపోతుందన్న భయాన్ని పోగొడుతున్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో మన్నికైన రహదారి : పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలకు చెక్ పెడుతూ వరంగల్ సుమతి రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో మన్నికైన రహదారిని రూపొందించారు. సాధారణ సిమెంట్, కంకర మిశ్రమంలో 10 శాతం ప్లాస్టిక్‌ను జోడించి ఈ వినూ త్న రోడ్డును నిర్మించారు. ఇవి సాధారణ రోడ్ల కంటే ఎక్కువ రోజులు మన్నికగా ఉంటాయని చెబుతున్నారు.

పరిశ్రమల నిర్వహణను సులభతరం చేస్తూ 'కవచ్' అనే వినూత్న యాప్ రూపొందించింది మరో బృందం. కంపెనీల్లో స్టాక్ నిల్వలు, వినియోగాన్ని ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ రక్షణ కవ చంలా నిలిచేలా దీన్ని తీర్చిదిద్దారు. డేటా అనాలిసిస్, ఉద్యోగుల జీతాలు, విద్యారంగంలోనైతే విద్యార్థుల హాజరు, ఫీజుల వివరాలు సులువుగా తెలుసుకోవచ్చని సూచిస్తున్నారు. యూజర్లకు మాత్రమే ప్రత్యేక యాక్సెస్ ఉండటం వల్ల డేటా భద్రతకు ఈ యాప్ పెద్దపీట వేస్తోంది.

ట్రాఫిక్ పార్కింగ్ కష్టాలకు చెక్ పెట్టే మెరీన్ కార్ పార్కింగ్ : ట్రాఫిక్, పార్కింగ్ కష్టాలకు పరిష్కారంగా 'మెరీన్ కార్ పార్కింగ్'ను ఆవిష్కరించారు ఎన్ వీ రమణ. తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు నిలిపేలా వర్టికల్ పార్కింగ్ విధానాన్ని అందుబా టులోకి తెచ్చాడు ఒక కారు పై అంతస్తులో మరో కారు పార్క్ చేసి స్థల వృథాను అరికడుతున్నా డు. దివ్యాంగులతో పాటు పోలియో, డయాబెటిస్ వంటి రోగులకు ఉపయోగపడేలా త్రీడీ ప్రింటిం గ్ పరికరాలు తయారుచేస్తోంది హైదరాబాద్ యాడ్వైస్ స్టార్టప్ సంస్థ. తక్కువ ఖర్చుతో కృత్రిమ శరీర భాగాలను రూపొందించి కోల్పోయిన భాగాలను తిరిగి పొందే అనుభవం కలిగిస్తున్నారు.ఇఇ దిల్లీలో పెరిగిపోతున్న పంట వ్యర్థాల కాల్చివేత, కాలుష్య సమస్యకు చెక్ పెట్టేలా

# మాదిగ అమరవీరులకు నివాళులు.. ఘనంగా సంస్మరణ రోజు..!

**రాయపోల్, మార్చి 01 :** ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో అమరులైన మాదిగ బిడ్డలకు రాయపోల్ మండల కేంద్రంలో నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహం సాక్షిగా మాదిగ అమరులను స్మరించుకున్నారు.ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పాటు కొనసాగిన సామాజిక ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన దండోరా ముద్దుబిడ్డలను, మాదిగ అమరవీరులను ఘనంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర నర్సింలు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, నర్సింలు మాదిగ, రాయపోల్ సర్పంచ్ రాజు మాదిగ, కళాకారుడు స్వామి మాదిగ, కోశాధికారి లక్ష్మణ్ మాదిగ,



కొత్తపల్లి స్వామి మాదిగ, వడ్డేపల్లి రవి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక






# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ముగింపు భోగ్ బండార్ ఉత్సవాలు

**- గిరిజన సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.హనుమ నాయక్**



**మహబూబ్ నగర్ భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ తిరుపతి వడ్త్య**

ఈ రోజు మహబూబ్నగర్ పట్టణ కేంద్రంలోని కీశే రామావత్ పంతు నాయక్ గిరిజన భవన్ లో గిరిజన విద్యార్థి సేవా సంఘం ( జివిఎస్ఎస్ టి జి స్టేట్) ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ముగింపు భోగ్ బండార్ ఉత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకడావత్ హన్మా నాయక్ పాల్గొన్నారుఈ కార్యక్రమానికి విచ్చేసిన గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంక్డవత్ హన్మా నాయక్ గారిని రాష్ట్ర కమిటీ సభ్యులు సన్మానించడం జరిగింది తదనంతరం బంజారాల ఆరాధ్య గురువు దైవం సంత్ శ్రీశ్రీశ్రీ సద్గురు సేవలాల్ మహారాజ్ మరియు మరేమా యాడి చిత్రపటానికి పూలమాలలతో టెంకాయలతో బంజారాల నైవేద్యం అయినా లాప్సి ప్రసాదంతో భోగ్ బండార్ చేయడం జరిగిందిఈ కార్యక్రమం సందర్భంగా ఆదివాసి గిరిజన లంబాడా బంజారా భాషా గోర్ బోలి లో పూజారి ఇస్లావత్ గోవర్ధన్ నాయక్ గారు వినతి చేయడం జరిగిందిఈ కార్యక్రమానికి గిరిజన విద్యార్థి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావత్ రవి రాథోడ్ అధ్యక్షతనా వహించడం జరిగింది సమావేశంలో వాంకుడవత్ హనుమా నాయక్ గారు మాట్లాడుతూ ఈరోజు తెలంగాణలో ఉన్న ప్రజాపాలనకు గిరిజన లంబాడా/ బంజారాలు వన్ సైడ్ ఓటు వేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక భూమిక పోషించారు అయినా కూడా లంబాడి బంజారా తెగకు గిరిజన మంత్రి కేటాయించకపోవడం చాలా అన్యాయమని విచారం వ్యక్తం చేశారుఅలాగే మైదాన ప్రాంత ఐటిడిఏ లో ఉన్న గిరిజన లంబాడా బంజారాలకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లోక్సభ పార్లమెంట్ స్థానాలలో అవకాశం కల్పించాలని పార్టీలకు డిమాండ్ చేయడం జరిగిందిఅదేవిధంగా మాట్లాడుతూ తండా గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని తాండల యొక్క అభివృద్ధిలో కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు ట్రైబల్ సబ్ ప్లాన్ బడ్జెట్ను కేటాయించాలని తాండల అభివృద్ధి అయ్యేవిధంగా తాండా డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మాట్లాడం జరిగిందిమహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ కు స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు మూడు కోట్ల నిధులు కేటాయించడం చాలా సంతోషమని మాట్లాడడం జరిగిందిఈ సందర్భంగానే కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 01 డివిజన్ మరియు 48 డివిజన్ లలో జనరల్ సీట్లు గిరిజనుల కేటాయించినందుకు మహమ్మద్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఏ.సంజీవ్ ముదిరాజ్ గారికి



ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ భోగ్ బండార్ కార్యక్రవ గానికి విచ్చేసిన మైదాన ప్రాంత ఐటిడిఏ రాష్ట్ర అధ్యక్షులు రామావత్ రఘురాం రాథోడ్, రాష్ట్ర నాయకులు బలరాం నాయక్, గిరిజన సేవా సంఘం సీనియర్ సలహాదారులు విస్లావత్ గోవర్ధన్ నాయక్, డిఎల్హెచ్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శెరావత్ రాజేష్ నాయక్ ధాడి, గిరిజన రిజన సేవా సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి రఘువీర్ సింగ్, గిరిజన ఉద్యోగ సంఘం నాయకుడు సభావాట్ పాండు నాయక్, జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య, శ్రీ గురు లోకా మసంద్ బావోజీ ట్రస్ట్ అధ్యక్షులు బావోజీ రమేష్ రాథోడ్, గిరిజన విద్యార్థి సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝరప్ల రామచంద్ర పవర్, మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ కార్పొరేటర్ కరంతోత్ దేవ్లీ మేఘ్య, గిరిజన నాయకులు వెంకట్ నాయక్, కేళావత్ విజయ్ విజయ్, టోపియా నాయక్ తదితరులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# మైదాన ప్రాంత గిరిజన లంబాడా బంజారాలకు చట్టసభలలో ఎలాంటి అవకాశం రాలేదు ఇకనైనా మేలుకొని చట్టసభలో అవకాశం ఇవ్వాలి గిరిజన సేవ సంఘం అధ్యక్షుడు వంకూడవత్ హనుమ నాయక్





**మహబూబ్ నగర్ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**

ఈరోజు వరకు గిరిజనులకు చట్టపరంగా రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం చట్టసభలలో ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ జడ్పీ చైర్మన్ తదితర వాటిలో 30% రిజర్వేషన్ ఇవ్వాలి రాజ్యాంగపరంగా ఇచ్చిన హక్కు హక్కు ఉంది, కానీ నేటికీ స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా కూడా మైదాన ప్రాంత గిరిజన లంబాడా బంజారాలకు చట్టసభలలో ఎలాంటి అవకాశం రాలేదు, కావున మేము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేయడం ఏమిటంటే మైదాన ప్రాంతా గిరిజన లంబాడా బంజారాలకు ఎంపీ ఎమ్మెల్యే స్థానాల్లో ఎమ్మెల్సీ స్థానాల్లో జడ్పీ చైర్మన్ ల, మున్సిపాలిటీ చైర్మన్ లలో గాని ఈ 70% రిజర్వేషన్లను చట్టపరంగా అమలు చేసి వారికి కూడా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంకూడవత్ హనుమా నాయక్ డిమాండ్ చేశారు

# జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి పై, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ఆగ్రహం



**భవిష్యత్తు ప్రజాపాలన మార్చి 01;**

జనగాం జిల్లా దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామ మాదిగ సామాజిక వర్గానికి చెందిన గ్రామ సర్పంచ్ అలేఖ్య ని అగ్రకుల నాయకులు “నువ్వు మాదిగ కులానికి చెందినవే” అంటూ అవమానకరంగా దూషిస్తూ గ్రామంలో ప్రచారం చేస్తున్న ఘటనపై ఫిర్యాదు చేసినప్పటికీ, పోలీసుల నుండి ఎటువంటి స్పందన లేదంటూ వచ్చిన పిర్యాదుపై హుస్సేన్ నాయక్ మండిపాటు,దళిత ప్రజాప్రతినిధిని కులం పేరుతో అవమానించడం అత్యంత తీవ్రమైన నేరమని, ఫిర్యాదు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం పోలీసుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని సిఐ పై అసహనం వ్యక్తం చేసిన హుస్సేన్ నాయక్..వెంటనే కేసు నమోదు చేసి రెండు గంటల్లో ధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బాధితురాలికి న్యాయం జరిగే వరకు కమిషన్ పర్యవేక్షణ కొనసాగుతుందని సిఐ ని హెచ్చరించిన హుస్సేన్ నాయక్.

# బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత.



**భవిష్యత్తు ప్రజాపాలన మార్చి 01 (పాలకుర్తి);**

పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి ప్రేమ్ కుమార్ అనారోగ్య కారణాలతో మరణించగా, ఆ కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో, గిరగాని సుధాకర్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## నల్గొండ



# చింతపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ముదిరిన వివాదం..

**- నల్లగొండ జిల్లా చింతపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఒక ఉపాధ్యాయుడితో వ్యవహరించిన తీరు వివాదాస్పదమైంది. సెలవు కోరిన ఉపాధ్యాయుడిని తోటి సిబ్బంది ఎదుట 'రౌడీలా ప్రవర్తిస్తున్నావు' అంటూ మాట్లాడిన ఘటన చర్చనీయాంశంగా మారింది.**



చింతపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి

శనివారం మధ్యాహ్నం, తన సహోద్యోగి రిటైర్మెంట్ సందర్భంగా ఆఫ్‌డే సెలవు కావాలని ఒక ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయురాలికి దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ గదిలో ఇతర ఉపాధ్యాయుల సమక్షంలో ప్రధానోపాధ్యాయురాలు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. 'నువ్వు రౌడీలా ప్రవర్తిస్తున్నావు కాబట్టి నీకు సెలవు ఇవ్వను' అంటూ చెప్పడంతో ఉపాధ్యాయుడు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది.విద్యార్థులతో పనులు చేయించడంపై ఆరోపణలుచింతపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో గత కొంతకాలంగా విద్యార్థులతో పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శుక్రవారం 8వ తరగతి విద్యార్థులతో పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న బాత్రూం స్లాబ్‌పై ప్రమాదకర పరిస్థితుల్లో నీళ్లు పోయించిన ఘటనకు సంబంధించిన ఫోటోలను ఒక ఉపాధ్యాయుడు తీసినట్లు సమాచారం. ఈ ఘటనను బయటకు వెల్లడించారని భావించిన ప్రధానోపాధ్యాయురాలు, ఆ ఉపాధ్యాయునితో ఘర్షణకు దిగినట్లు తెలుస్తోంది. ఇదే వివాదానికి కారణమై ఉండొచ్చని పాఠశాల వర్గాలు చెబుతున్నాయి.డీఈఓకు లిఖిత పూర్వక ఫిర్యాదుతోటి ఉపాధ్యాయుల ఎదుట అవమానకరంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ, ఉపాధ్యాయుడు జగ్రామ్ శనివారం జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) బొల్లారం బిక్షపతికి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. అలాగే చింతపల్లి ఎంఈఓ అంజయ్యకు కూడా తన వినతి పత్రాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ఉన్న తన పట్ల అనుచితంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయురాలిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తన ఫిర్యాదులో కోరారు.

## దేవరకొండ పట్టణంలో నేడు సెల్ఫ్ గవర్నెన్స్ డే వేడుకలు - గణిత మరియు తెలుగు ఉపాధ్యాయురాలుగా మెరిసిన సమన్వి మరియు వెన్నెల





దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి

నేడు ఎస్పిఆర్ పాఠశాలలో నిర్వహించిన 'స్వపరిపాలన దినోత్సవం' సందర్భంగా ఒక ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. మన కరాటే విద్యార్థులు ,సమన్వి మరియు వెన్నెలలకు ఎస్ పి ఆర్ హై స్కూల్‌లో ఒక రోజు గణిత మరియు తెలుగు ఉపాధ్యాయురాలుగా బాధ్యతలు స్వీకరించాడు.ఎప్పుడూ కరాటే పంచ్‌లతో అలరించే ,సమన్వి మరియు వెన్నెలలకు నేడు బ్లాక్ బోర్డుపై లెక్కలతో విద్యార్థులను పాఠాలు చెప్తూ అందర్నీ ఆకట్టుకోవడం జరిగింది. క్రమశిక్షణ గల విద్యార్థులుగా మాత్రమే కాకుండా, చక్కని బోధనా నైపుణ్యాలను ప్రదర్శించి సమన్వి మరియు వెన్నెలలు అందరి ప్రశంసలు అందుకున్నారు

## గూడూరు గ్రామపంచాయతీ నందు ఉచిత వైద్య శిబిరం





భవిష్యత్ ప్రజాపాలన మార్చి 01(పాలకుర్తి):

గూడూరు వాస్తవ్యులు డాక్టర్ ఏలే శిరీష్మ (శిరీష్మ హాస్పిటల్ హనుమకొండ) సౌజన్యంతో, గూడూరు గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప మరియు పాలకమండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు, డా శిరీష్మా మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం నందు దంత సమస్యలు, కంటి సమస్యలు, చర్మ సమస్యలు, లివర్, ప్లాస్టిక్ సర్జరీ, ఫైల్స్, పిడ్స్ , చాతి నొప్పి, దగ్గు, జ్వరం, గుండె సంబంధిత సమస్యలు, మూత్ర సమస్యలు, కడుపునొప్పి వంటి అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ఉచితంగా మందులు అందిస్తాము,. గూడూరు నేను ఇలాంటి మరెన్నో వైద్య సేవలు, అందిస్తాను అని అన్నారు.



# చింతపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ముదిరిన వివాదం..

**- నల్లగొండ జిల్లా చింతపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఒక ఉపాధ్యాయుడితో వ్యవహరించిన తీరు వివాదాస్పదమైంది. సెలవు కోరిన ఉపాధ్యాయుడిని తోటి సిబ్బంది ఎదుట 'రౌడీలా ప్రవర్తిస్తున్నావు' అంటూ మాట్లాడిన ఘటన చర్చనీయాంశంగా మారింది.**

చింతపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి

శనివారం మధ్యాహ్నం, తన సహోద్యోగి రిటైర్మెంట్ సందర్భంగా ఆఫ్‌డే సెలవు కావాలని ఒక ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయురాలికి దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ గదిలో ఇతర ఉపాధ్యాయుల సమక్షంలో ప్రధానోపాధ్యాయురాలు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. 'నువ్వు రౌడీలా ప్రవర్తిస్తున్నావు కాబట్టి నీకు సెలవు ఇవ్వను' అంటూ చెప్పడంతో ఉపాధ్యాయుడు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది.విద్యార్థులతో పనులు చేయించడంపై ఆరోపణలుచింతపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో గత కొంతకాలంగా విద్యార్థులతో పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శుక్రవారం 8వ తరగతి విద్యార్థులతో పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న బాత్రూం స్లాబ్‌పై ప్రమాదకర పరిస్థితుల్లో నీళ్లు పోయించిన ఘటనకు సంబంధించిన ఫోటోలను ఒక ఉపాధ్యాయుడు తీసినట్లు సమాచారం. ఈ ఘటనను బయటకు వెల్లడించారని భావించిన ప్రధానోపాధ్యాయురాలు, ఆ ఉపాధ్యాయునితో ఘర్షణకు దిగినట్లు తెలుస్తోంది. ఇదే వివాదానికి కారణమై ఉండొచ్చని పాఠశాల వర్గాలు చెబుతున్నాయి.డీఈఓకు లిఖిత పూర్వక ఫిర్యాదుతోటి ఉపాధ్యాయుల ఎదుట అవమానకరంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ, ఉపాధ్యాయుడు జగ్రామ్ శనివారం జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) బొల్లారం బిక్షపతికి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. అలాగే చింతపల్లి ఎంఈఓ అంజయ్యకు కూడా తన వినతి పత్రాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ఉన్న తన పట్ల అనుచితంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయురాలిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తన ఫిర్యాదులో కోరారు.



భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# ముగిసిన తిరుమల కొండ బ్రహ్మోత్సవాలు

**అచ్చంపేట: భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్టు జలగం సురేందర్**

లింగాల మండలంలోని చెన్నోని చెరువు ప్రాంతంలోని తిరుమలయ్య గుట్ట శ్రీ తిరుమలేశుడి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి.తిరుమలేశుడి బ్రహ్మోత్స వాలు చివరి రోజు కావడంతో లింగాల, బల్మూర్, పెనిమెల్ల, అవుసలికుంట గ్రామాలనుండి భక్తులు పెద్ద ఎత్తున ఊరేగి ంపుగా తరలి వచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు సత్యనా రాయణ ఆధ్వర్యంలో భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన,గండ దీపారాధన,అభిషేకాలతో ఘనంగా నిర్వహించారు. భక్తులకు పాత్కుల శివానంద్ ఆధ్వర్యంలో అన్నదానం , తగిలి బాలస్వామి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.అనంతరం తిరుమలయ్య గట్టు బ్రహ్మోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.



# దండోరా అనే వేగుచుక్క మాదిగ వాడల్లో అగ్గి పుట్టించింది : ఎమ్మార్పీఎస్ నేతలు

**బచ్చన్నపేట, మార్చి 01 :** బచ్చన్నపేట మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవరణంలో ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఉపకులాల నాయకుల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించిదన్నారు. జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు, కన్నీటి నివాళులు అర్పించారు.త్యాగాలు లేకుండా ఏ పోరాటం గమ్యాన్ని ముద్దాడలేదని అన్నారు. పోరాటాలు లేకుండా విజయం ఏనాడు దరి చేరలేదని జాతి మీద చీకట్లు కమ్ముకున్నప్పుడు దండోరా అనే ఒక వేగుచుక్క మాదిగ వాడల్లో అగ్గి పుట్టించిందన్నారు. అది తరతరాల జాతిని చీకటి పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చిందన్నారు. ఈ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారని అన్నారు.నాడు వారి అమరత్వం సాక్షిగా వర్గీకరణను సాధిస్తామని అన్నారు. నేడు ఆ ప్రమాణం సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించి అమరుల ఆశయాలను నెరవేర్చామన్నారు. ఎస్సీ వర్గీకరణ ఫలితాలు మాదిగ సమాజం పొందుతున్న వేళ మాదిగ అమరులను మది నిండా తలచుకొని ఘనమైన నివాళులు అర్పిద్దామని అని వారి త్యాగాలను ప్రపంచానికి ఎలుగెత్తి చాటి చెప్పుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు పాకాల కుమార స్వామిమాదిగ, మండల సీనియర్ నాయకుడు బొడ్డు నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అల్వాల విజయ్ కుమార్ మాదిగ, టౌను ప్రధాన కార్యదర్శి, గంధ మల్ల నాగరాజు, కొల్లూరు సంపత్, చెల్లపురం శ్రీకాంత్ మాదిగ, కొమ్ము శ్రీకాంత్ మాదిగ, అల్వాల మహేష్ మాదిగ, కర్రె శ్రీనివాస్ మాదిగ, గంధమల్ల మల్లేష్ మాదిగ, వీహెచ్పీఎస్ మండల నాయకుడు ఆల్వాల స్వామి మాదిగ, బేడ బుడగల జంగాల హక్కుల సమితి మండల అధ్యక్షుడు సిరిపాటి రామదాసు తదితరులు పాల్గొన్నారు.



# ఇటుకల బట్టీ మూసివేయాలని నిరసన

అయిజ, ఫిబ్రవరి 28 : ఇటుకల బట్టీతో గ్రామం కాలుష్య కోరల్లో చిక్కుకుంటుందని మండలంలోని ఉత్తనూర్ గ్రామంలోని ఇటుకల బట్టీ వద్ద శనివారం ఉప సర్పంచ్ రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు నిరసన చేపట్టారు. నెల రోజులుగా ఇటుకల బట్టీని మూసివేయాలని కలెక్టర్, అదనపు కలెక్టర్, తాసీల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రాలు అందజేసినా స్పందించడంలేదని ఆరోపించారు. కాలుష్యం కారణంగా ఎంతోమంది అనారోగ్యాల పాలవుతున్న విషయం అధికారులకు మొర పెట్టుకున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.

సర్పంచ్, ఉప సర్పంచ్‌గా తమ విధులను తాము నిర్వర్తించి, ఇటుకల బట్టీ యజమానులకు నోటీసులు జారీ చేసినా మూసివేయకపోవడంతో నిరసనకు దిగామని ఉపసర్పంచ్ రాంచంద్రారెడ్డి అన్నారు. ఇటుకల మూసివేసే వరకు నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఎస్సై శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకొని నిరసన విరమించాలని నిరసనకారులను కోరారు. . అధికార పార్టీ నాయకుల ఒత్తిడితోనే ఇటుకల బట్టీ నిర్వాహకులకు అధికారులు, పోలీసులు వంతపాడు తున్నారని ఉప సర్పంచ్ ఆరోపించారు.విషయం తెలుసుకున్న పడీవో భాస్కర్ ఘటనా స్థలానికి చేరుకొని నిరసన కారులతో మాట్లాడారు.



## వరంగల్



# ఇంటికే భద్రాద్రి రాములోరి ముత్యాల తలంబ్రాలు - ఇలా బుక్ చేసుకోండి

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ ఘడియలు సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముత్యాలతో కలిపిన తలంబ్రాలను అందుకునేందుకు భక్తులంతా ఎదురుచూస్తున్నారు. శ్రీ సీతారాముల పైన పడిన పవిత్రమైన తలంబ్రాలు మనతో ఉంటే సకల శుభాలూ కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ నెల 27న మిథిలా మండపంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి కల్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఆ రోజున అభిజిత్? లగ్నంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ప్రధాన వేడుక జరగనుంది. వివిధ కారణాలతో ఆ రోజున స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భద్రాచలానికి రాలేకపోవచ్చు. దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి సైతం తలంబ్రాలను పంపే విధానాన్ని గతంలోనే అమలులోనికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో భక్తుల కోరిక మేరకు వారి ఇళ్లకే స్వామివారి కల్యాణ తలంబ్రాలను పంపిణీ చేసేందుకు ఆలయ ఈవో దామోదర్?రావు పర్యవేక్షణలో ఆలయాధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.ముత్యాల తలంబ్రాల ఉచిత పంపిణీపై దృష్టి : గత సంవత్సరం కంటే ఈసారి అధికంగా తలంబ్రాలు అవసరం ఉంటుందని అంచనా వేస్తున్నారు. మార్చి 4న పసుపు కొమ్ములు దంచి వసంత వేడుకలు, డోలనోత్సవం నిర్వహిస్తారు. అదేరోజున కల్యాణ తలంబ్రాలను సంప్రదాయబద్ధంగా కలపటాన్ని ప్రారంభిస్తారు. మొదటి రోజు 20 క్వింటాళ్లకు పైనే కలిపే వీలుంటుంది. ఇలా మొత్తంగా 300 క్వింటాళ్ల బియ్యాన్ని కేటాయించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. కల్యాణం రోజునే 200 క్వింటాళ్ల తలంబ్రాలను 100 కౌంటర్ల ద్వారా భక్తులకు ఉచితంగా అందిస్తారు. అదనంగా 100 క్వింటాళ్లను విడతల వారీగా అవసరం మేరకు ముత్యాలతో కలిపి లక్షల సంఖ్యలో ప్యాకెట్లను సిద్ధం చేస్తారు. వీటిని భక్తులకు విక్రయిస్తారు. ఆలయం కౌంటర్?తో పాటు దేవస్థానం అధికారిక వెబ్?సైట్? ద్వారా వీటిని పొందవచ్చు. ఈసారి 4 లక్షలకు పైగా ప్యాకెట్లను విక్రయించే అవకాశం ఉంది. ఆలయం కౌంటర్? వద్ద రూ.25 చెల్లించి ఒక ముత్యం గల తలంబ్రాల ప్యాకెట్?ను పొందవచ్చు.

ఈ విధంగా బుక్? చేసుకోండి : ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికే పరిమితమైన పోస్టల్? సేవలను ఈసారి దేశమంతటా విస్తరించనున్నట్లు భద్రాచలం పోస్ట్ మాస్టర్? రామ్మోహన్? వెల్లడించారు. శనివారం నుంచి ఈ విధానం అందుబాటులోకి వచ్చిందని, మార్చి 20 వరకు ఇది అమల్లో ఉంటుందని తెలిపారు. రూ.151 చెల్లించి దగ్గరిలోని పోస్టాఫీసులో ఒక ముత్యం గల తలంబ్రాల ప్యాకెట్? కోసం భక్తులు బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. రూ.450 చెల్లించిన భక్తుల పేరిట అంతరాలయంలో అర్చన ఉంటుందని తెలిపారు. పైగా కుంకుమ, ముత్యం, జీడిపప్పు, పటికబెల్లం కలిగిన తలంబ్రాల ప్యాకెట్?ను భక్తుల ఇంటికి చేర్చుతామని చెప్పారు.“ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికే పరిమితమైన పోస్టల్? సేవలను ఈసారి దేశమంతటా విస్తరించనున్నాం. శనివారం నుంచి ఈ విధానం అందుబాటులోకి వచ్చింది. మార్చి 20 వరకు ఇది అమల్లో ఉంటుంది. రూ.151 చెల్లించి దగ్గరిలోని పోస్టాఫీసులో ఒక ముత్యం గల తలంబ్రాల ప్యాకెట్? కోసం భక్తులు బుక్ చేసుకోవాలి. రూ.450 చెల్లించిన భక్తుల పేరిట అంతరాలయంలో అర్చన ఉంటుంది. పైగా కుంకుమ, ముత్యం, జీడిపప్పు, పటికబెల్లం కలిగిన తలంబ్రాల ప్యాకెట్?ను భక్తుల ఇంటికి చేర్చుతాం.” – రామ్మోహన్?, భద్రాచలం పోస్ట్ మాస్టర్ఆర్టీసీ కార్గో : ఫిబ్రవరి 23 నుంచి తలంబ్రాల బుకింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. రూ.151 చెల్లించి ఆర్టీసీ లాజిస్టిక్స్? కేంద్రాల్లో లేదా వెబ్?సైట్?లో వివరాలను భక్తులు నమోదు చేయించుకోవాలి. తెలుగు రాష్ట్రాల భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. సంప్రదించండి.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక




## నాగర్‌కర్నూల్



# వాహనదారుల కష్టాలు డబుల్

**మఠంపల్లి, మార్చి 1(ఆంధ్రజ్యోతి):** హుజూర్‌నగర్ నుంచి మఠంపల్లి మీదుగా మట్టపల్లి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా దాచేపల్లి వరకు రెండులేన్లతో నిర్మించిన అంతర్‌రాష్ట్ర రహదారి ఇరుకుగా ఉండడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ రోడ్డు గుండా నిత్యం వందలాది వాహనాలు ఉభయ తెలుగు రాష్ట్రాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు ఇరుకుగా ఉండడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతు న్నారు. నార్కట్‌పల్లి నుంచి ఏపీలోని మేదరమట్ల నాలుగు లేన్లకు అనుసంధానంగా వేసిన ఈ డబుల్ రోడ్డులో భాగంగా మఠంపల్లి మండలం మట్టపల్లి రెండు తెలుగు రాష్ట్రాలకు వారధిగా కృష్ణానదిపై రూ.50కోట్లతో హైలెవల్ వంతెన నిర్మించారు. దీంతో ఇప్పటికే తెలంగాణ వైపు ఉన్న కృష్ణపట్టె ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలు, మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం ఉండడంతో నిత్యం వందలాదిగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు ఇరుకుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా మారింది.

రోడ్డును విస్తరిస్తే ప్రయాణం సుగమంరెండు తెలుగు రాష్ట్రాల మధ్య పత్తి, మిరప పంటల వాణిజ్య వ్యాపార సంబంధాలతో పాటు గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ప్రయాణికుల రాకపోకలు పెరిగాయి. దీంతో వాహనాల రద్దీ ఏర్పడి తరుచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో దాచేపల్లి, తంగేడ, పెదవీడు, మఠంపల్లి, బక్కమంతులగూడెం తదితర గ్రామాలకు చెందిన వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం హుజూర్‌నగర్ నుంచి మట్టపల్లి మహాక్షేత్రం వరకు గల 25కిలో మీటర్ల రోడ్డును ఫోర్ లేనుగా మార్చితే పరిశ్రమ నుంచి వచ్చే వాహనాల రద్దీని తట్టుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సంప్రదించి మట్టపల్లి కృష్ణానదీపై నిర్మించిన హైలెవల్ వంతెన నుంచి కేవలం 15కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏపీ రాష్ట్రంలోని దాచేపల్లి వరకు నాలుగు లేన్లుగా అనుసంధానంగా విస్తరించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.ప్రభుత్వాలు దృష్టి సారించాలిహుజూరణగర్ నుంచి మఠంపల్లి మీదగా ఆంధ్రా– తెలంగాణ ప్రాంతాలను కలుపుతూ నిత్యం రద్దీగా ఉండే అంతరాష్ట్ర రహదారిపై తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు దృష్టి సారించాలి. మట్టపల్లి కృష్ణానదిపై వంతెన ప్రారంభంతో మఠంపల్లి క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింద. వాహనాలు ఎక్కువ సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి.– భూక్య కొండానాయక్, మఠంపల్లి.



నాలుగు లేన్లుగా మార్చాలి
రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ కృష్ణానదిపై మట్టపల్లి వద్ద నిర్మించిన వంతెనతో రాకపోకలు భారీగా పెరిగి డబుల్ రోడ్డుపై ప్ర మాదాలు జరుగుతున్నాయి. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు స్పం దించి నాలుగు లేన్లుగా రోడ్డును మార్చేందుకు చర్యలు తీసుకోవాలి.

## భవిష్యత్ ప్రజా పాలన ఎఫెక్ట్....

### కలెక్టర్ సార్ జెర తెల్కపల్లి కి తహసీల్దార్ ని పంపండి




భవిష్యత్ ప్రజాపాలన

కలెక్టర్ సార్ జెర తెలకపల్లికి తహసీల్దార్ ని పంపండి.

తెల్కపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :
తెల్కపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లేక 25 రోజులు గడుస్తున్నా గాఢ నిద్రలో అధికారులు, 25 రోజులుగా మండల కేంద్రంలోని అన్ని గ్రామాల ప్రజలు, రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు, గత ఎమ్మార్వో జాఖీర్ ఆలీ డిసెంబర్ 31పదవి విరమణ తరువాత, ఇవాళ, రేపు, ఇగో ఎన్నికలు, ఎన్నికల తరువాత అని కాలం గడుపుతూ 25 రోజులు గడుస్తున్నాయి, ఎమ్మార్వో లేక ఆడిందే ఆట, పాడిందే పాట మిగతా ఉద్యోగుల పరిస్థితి, సమయపాలన లేదు వాళ్ళు వచ్చిన సమయమే సరైంది, ఎదిరించే వాడు లేకపోతే బెదిరించే వాడిదే రాజ్యం అనే రీతిలో ఉన్నారు, ఎన్ని వార్తలు రాసిన ఉద్యోగులలో, అధికారులలో మార్పు లేదు, ఎమ్మార్వో ని కేటాయించకపోతే కలెక్టరేట్ ముట్టడికి సిద్ధంగా ఉన్నామని, ప్రజలు, రైతులు కోరుకుంటున్నారు, కూలీ పనులు మానుకొని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగడమే సరిపోతుందని రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రైతులకు భూములు రిజిస్ట్రేషన్స్ కాక పిల్లల పెళ్లిలను వాయిదాలు వేస్తున్నామన్నారు, మాలాంటి వాళ్ళ ఆవేదన కూడా అధికారులు అర్థం చేసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు,ఇప్పటికైనా అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి అతి త్వరలో తెల్కపల్లి కి తహసీల్దార్ ని పంపియ్యాలని ప్రజలు, రైతులు కోరుకుంటున్నారు

epaper.bhavishyatprajapalana.in | 26 Feb. 2026 | Page: 16 | Clip ID: C-324584
For more details, visit epaper.bhavishyatprajapalana.in



**తెల్కపల్లి :** భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : ఫిబ్రవరి 25 న భవిష్యత్ ప్రజా పాలన పేపర్ లో ప్రచురించిన కలెక్టర్ సార్ జెర తెల్కపల్లి కి తహసీల్దార్ ని పంపండి వార్త అధికారుల ద్రుష్టి కి వెళ్లడంతో ఫిబ్రవరి 28 తేదీన తెల్కపల్లి కి నూతన ఎమ్మార్వో ని పంపించడం జరిగింది, గత నెల రోజులుగా తహసీల్దార్ లేక ప్రజలు, రైతులు, స్టూడెంట్స్ అనేక రకాలుగా ఇబ్బంది పడుతు న్నారని ప్రజా సమస్యల గురించి వివరించడం జరిగింది, అధికారుల ద్రుష్టి కి వెళ్లగ తేదీ 28,02,2026 రోజున కోడెర్ విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ తెల్కపల్లి కి బదిలీ పై వచ్చి బాధ్యతలు స్వీకరించడం జరిగింది,భవిష్యత్ ప్రజా పాలన పేపర్ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు,

## నాడు ప్రగతి .. నేడు అధోగతి



- **మహబూబ్‌నగర్** ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబడిపోగా.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక రూప ్రేఖలే మారి పోయాయి. నాటి సీఎం కేసీఆర్ సారథ్యంలో.. ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అలుపెరగని పోరాటం చేశారు. దీంతో సంక్షేమం, అభివృద్ధిలో ఊహించని స్థాయిలో పరుగులు పెట్టింది. సాగు, తాగునీటితో పాటుగా రవాణా, ఇతర రంగాల్లో ఖ్యాతిని చాటేలా అడుగులు వేసింది. హైరైల్వే బ్రిడ్జి పట్టణానికే ఐకానిక్‌లా నిలవగా.. సాగునీటి సమస్యకు చెక్‌డ్యాంతో చెక్ పెట్టి పునర్జీవం తీసుకొచ్చారు. పెద్దవాగును జీవనదిలా మార్చిన మాజీ ఎమ్మెల్యే కరివెన ప్రాజెక్టుతో నియోజకవర్గం సస్యశ్యామలం చేసే దిశగా అడుగులు వేశారు. దశాబ్దాలుగా జరగని అభివృద్ధి పదేళ్లలోపే జరగడంతో కేసీఆర్‌పై ప్రజలకు అపార నమ్మకం ఏర్పడింది. దీంతో ఓటర్లు 2014, 2018లో ఇక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కే పట్టం కట్టారు.ఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజల జీవితాలు సంతోషంగా సాగాయి. దేశంలోనే నెంబర్‌గా రాష్ట్రాన్ని కేసీఆర్ మార్చగా.. దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధికి అడ్డాగా నాటి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మార్చారు. నాటి సమైక్య రాష్ట్రంలో పాలకుల కుట్రకు గురైన దేవరకద్ర నియోజకవర్గంలో కృష్ణా జలాలు పరవళ్లు తొక్కాయి. వాగులపై చెక్‌డ్యాంలు నిర్మించారు. సాగునీటి రాకతో రెండు సీజన్లలో బంగారు పంటలు పండాయి. కులవృత్తులు జీవం.

# రోజుకో మలుపు

# చర్చనీయాంశంగా ధాన్యం స్కామ్

**నల్లగొండ:** స్కామ్‌లో కేసులు నమోదైన మిల్లర్లు తమపై క్రి మినల్ కేసులు పెట్టడాన్ని సవాల్ చేస్తూ గత నెల 28న హై కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన హైకోర్టు సోమవారం కౌంటర్ దాఖలు చేయాలని పో లీసులకు సూచించిందని, గురువారం ఈ పిటిషన్ విచారించి హైకోర్టు నిర్ణయం వెలువరిస్తుందని చెబుతున్నారు. ఈ కేసు ను నీరుగార్చేచేందుకు మిల్లర్లకు మద్దతుగా రాజకీయ నేతలు ప్రయత్నిస్తున్నారని, కేసువీగిపోయేలా పోలీసులు,పౌరసరఫరా లశాఖ అధికారులపై ఒత్తిడితెస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.చర్యలు తప్పవనే సంకేతాలుసివిల్ సప్లయి కార్పొరేషన్ 2022–23లో సీఎంఆర్ కింద ఇచ్చిన ధాన్యానికి బదులు బియ్యం ఇవ్వకుండా మూడేళ్లపాటు అంటి పెట్టుకోవడమేకాక, ఆ ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ వేలంవేసి విక్రయిస్తే ధాన్యం ఇవ్వకుండా కాజేసిన మిల్లర్లపై చర్యలు తప్పవని ఉన్నత స్థాయి అధికారికవర్గాల నుంచి సంకేతాలు వస్తున్నాయి. నిర్ధారణ జరిగిన ఈ ఏడు మిల్లుల్లో సుమారు రూ.191కోట్ల మేర ప్రభుత్వానికి చెందిన ధాన్యం కాజేశారనే అభియోగాలను తేలిగ్గా తీసుకోవడం కుదరదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ స్కామ్‌లో భాగస్వాములైన మిల్లర్లకి పౌరసరఫరాల కార్పొరేషన్, రెవెన్యూ శాఖల్లో ఉన్న అధికారులు, ఉద్యోగులనుంచి ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యాచరణ జరుగుతుంది..? అనే అంశంపై ఎప్పటికప్పుడు సమాచారం వెళు తుందని, అందువల్లే సంబంధిత మిల్లర్లు అరెస్టును తప్పించుకోవడంతో పాటు కేసులు నీరుకార్చేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత నెల 28న రీచెక్ నిమిత్తం పోలీసులతో కలిసి పౌర సరఫరాల అధికారులు మిల్లులో తనిఖీలు చేపట్టినప్పుడు కూడా సంబంధిత మిల్లులకు ముందస్తుగానే సమాచారం ఇచ్చారని, తద్వారా మిల్లర్లకోసం అధికారులు, ఉద్యోగుల్లో కొందరు బలంగా పనిచేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ మిల్లులనుంచి మాయమైన



ధాన్యం సొమ్ము రికవరీ నిమిత్తం ఆర్‌ఆర్ యాక్ట్ ప్రయోగించడానికి ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేస్తుంటే, మరోవైపు ఉన్నతాధికారుల నిర్ణయాలకు తూట్లు పొడిచేలా కొందరు అధికారుల వైఖరిపై విస్మయం వ్యక్తమవుతోంది. ఈ స్కామ్‌లో ధాన్యం కాజేసిన మిల్లులతోపాటు, అప్పట్లో ఈ దందాకు సహకరించిన అన్ని స్థాయిల అధికారులు, ఉద్యోగులను గుర్తించి వారిపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి. రాజకీయ ఒత్తిళ్లు, అధికారుల లాబీలకు లొంగకుండా ఈ కేసులను పటిష్టంగా అమలు చేయాల్సిన ఆవశ్యకత ఉన్నతాధికారులు గుర్తించాలనే డిమాండ్లు వెలువడుతున్నాయి. రాష్ట్రంలోనే అత్యధిక ధాన్యం సేకరణ, మిల్లింగ్ జరిగే నల్లగొండ జిల్లాలో ఇలాంటి కేసులను నీరు గార్చితే ప్రభుత్వ ప్రతిష్ట మసక బారుతుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగించే సన్న బియ్యం పథకానికి బియ్యం సేకరణపై కూడా ఈ ప్రభావం పడుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో ఈ ఏడు మిల్లులకే కేసులు పరిమితం చేయకుండా, ధాన్యం కాజేసిన ఇతర మిల్లులనుంచి కూడా